అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 7-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక


సంపుటి : 9 | సంచిక : 248 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

బీజేపీది అపరిపక్వత

ఇండియా పేరును ఎందుకు ద్వేషిస్తోంది?

- ఆ పేరంటేనే భయపడుతోంది
- ఇది చాలా విచిత్రం...

రాజ్యాంగానికి అవమానం : ఏచూరి



నవ తెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నం 'అపరిపక్వం'గా ఉన్నదని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. జీ-20 సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపిన విందు ఆహ్వాన పత్రికలో ఆమెను 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని సంబోధించడంపై వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. దీనిపై ఏచూరి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష కూటమికి ఇండియా అని పేరు పెట్టడంతో బీజేపీ కలవరపడుతోందని చెప్పారు. "ఇది చాలా విచిత్రం. మనకు రాజ్యాంగం ఉంది. శతాబ్దాలుగా దేశం ఏ విధంగా పేరు ప్రఖ్యాతలు గడించిందో మనకు తెలుసు. స్వతంత్ర భారతదేశాన్ని మనం వారసత్వంగా పొందాము. రాజ్యాంగంలోని 1వ అధికరణలో ఇండియా... అంటే భారత్...రాష్ట్రాల సమాఖ్య అని స్పష్టంగా ఉంది' అని అన్నారు.

"వైవిధ్యం, బహుళత్వం... ఇలా ప్రతి విషయాన్నీ రాజ్యాంగంలో చేర్చారు. మరి దీనిని బీజేపీ ఎందుకు మారుస్తోంది? ఇండియా పేరిట లౌకిక ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడడం బిజెపి నేతలకు ఇష్టం లేదా? అది వారి సమస్యా? ఇండియా అనే పదాన్ని బీజేపీ ఎందుకు అంతగా ద్వేషిస్తోందో మాకు తెలియడం లేదు" అని ఏచూరి తెలిపారు. ఇస్రో, ఐఐటీ, ఐఐఎం సంస్థల పేర్లలో కూడా ఇండియా అనే పదం ఉన్నదని గుర్తు చేశారు. 'ప్రెసిడెంట్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా' అనే దానిని 'ప్రసిడెంట్ ఆఫ్ భారత్' అని మార్చడం వెనుక ఉద్దేశమేమిటని నిలదీశారు. ప్రతిపక్ష కూటమికి ఇండియా అని పేరు పెట్టడం వల్లనే బీజేపీలో ఈ ఆలోచన వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇండియా అనే పదాన్ని వింటేనే కేంద్ర ప్రభుత్వం రెచ్చిపోతోందని మండిపడ్డారు."ప్రతిపక్షాలు, ...15లో


ఎత్తుకు పైఎత్తు..

జనం దృష్టి ఏమార్చడమే లక్ష్యం.. పీక్‌స్టేజ్‌కి రాజకీయ ఆధిపత్యపోరు

- సెప్టెంబర్ 17పైనే 'పొలిటికల్' ఫోకస్
- అధికారం కోసం నానా అవస్థలు
- 'ఓటర్ దేవుడి' ప్రసన్నతే లక్ష్యం

బి. బసవపున్నయ్య

రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలన్నీ ఇప్పుడు అధికారం కోసం వెంపర్లాడుతున్నాయి. ప్రజలకు తామేం మంచి చేస్తామో చెప్పడం మానేసి, ప్రతిపక్షాల్ని ఎలా తక్కువ చేయాలి అని అధికారపార్టీ, అధికారపార్టీని ఎలా ఇరుకునపెట్టి జనం దృష్టిని తిప్పుకోవాలి అని ప్రతిపక్షాలు వ్యూహ ప్రతివ్యూహాల్లో బిజీగా ఉన్నాయి. ప్రతి ఏడాది మాదిరే ఇప్పుడు కూడా సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం చుట్టూనే 'సెంటిమెంట్' రాజకీయం తిరుగుతున్నది. ఆరోజు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో 'విమోచన దినోత్సవాలు' నిర్వహిస్తామనీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొంటారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఇక దాదాపు 17 ఏండ్ల తర్వాత హైదరాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాల్ని ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించి, 17వ తేదీన పదిలక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఓటర్లు వీరిద్దరి మాయలో పడి తమపై శీతకన్ను వేస్తారేమో అనే భయంతో అధికారపార్టీ ప్రభుత్వ సహకారంతో సెప్టెంబర్ 16న 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రచారాలు జనం చెవికి చేరకూడదనుకున్నారో ఏమో కానీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆ తర్వాతి రెండు రోజులు కృష్ణా జలాలతో గ్రామాల్లోని గుళ్లలో దేవుళ్ల పాదాలు కడగండని తన పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. దీనికోసం ఏకంగా మంత్రులకే బాధ్యతలు అప్పగించారు. సెప్టెంబర్ 17న ఏటా బీజేపీ చేసే రాజకీయ రచ్చ రెండేండ్లుగా పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర హోం మంత్రి సభతో సరిపుచ్చుతున్న విషయం తెలిసిందే. ఎటూ ఆపార్టీతో బీఆర్‌ఎస్‌కు లోపాయికారి ఒప్పందం ఉందనే విషయంపై జనంలో చర్చా జరుగుతున్నది.



సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సెంటిమెంట్‌ను తమకు అనుకూలంగా మార్చుకొనేందుకు రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు నానాతంటాలు పడుతున్నాయి. దానికోసం ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ వ్యూహాలు పన్నుతున్నాయి. అదే సమయంలో జనం తమ గురించి మాత్రమే మాట్లాడుకోవాలనే తాపత్రయాన్నీ కనబరుస్తున్నాయి.ఇందుకు భిన్నంగా సాయుధ పోరాట వారసత్వాన్ని, వాస్తవాలను ప్రజలకు అందించేందుకు వామపక్షాలు కృషి చేస్తున్నాయి.

అటుతిరిగి, ఇటుతిరిగి జనం కాంగ్రెస్ 'ఓటు ఉచ్చు'లో పడతారేమో అనే డౌట్ ఆ రెండు పార్టీల్లోనూ దడ పుట్టిస్తుంది. ఇప్పటికే కర్నాటకలో హస్తం హవా వీచి, అక్కడి బీజేపీ ప్రభుత్వం మట్టికరిచిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ కర్నాటక ఊపు సహజంగానే పొరుగురాష్ట్రం తెలంగాణలో కూడా ఉంటుందనే అంచనా బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల్లో ఉంది. దానితో పోటాపోటీగా సెప్టెంబర్ 17ను కేంద్రీకృతం చేసుకొని కార్యక్రమాల రూపకల్పనకు మూడు పార్టీలు నానా హైరానా పడుతున్నాయి.

అదే టైంలో అసలు తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధమే లేని బీజేపీ చరిత్రను వక్రీకరిస్తోందంటూ వామపక్షాలు వాస్తవాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఎలాంటి రాజకీయ ప్రచారం లేకుండా ఆనాటి పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. సాయుధపోరాటం నాటికి బీఆర్‌ఎస్‌పార్టీనే లేదు కాబట్టి చర్చే లేదు. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఓటరు దృష్టి తమపై నుంచి మరలకుండా చూసుకోవడం కోసం రాష్ట్రంలో మూడుముక్కలాట రాజకీయం రసకందాయంలో పడింది. మొత్తానికి సెప్టెంబర్ 17న మీడియాను 'మాయ' చేసేదాన్ని బట్టి, జనం మూడ్ ఉంటుందని మూడు పార్టీలు భావిస్తున్నాయి. మరి 'ఓటరు దేవుడు' ఎలా కరుణిస్తాడో!?

మీ అజెండా ఏంటి..?

ఆ తొమ్మిది అంశాలను అందులో చేర్చాలి



- వాటిపై పార్లమెంటులో చర్చ జరగాలి
- ప్రత్యేక సమావేశాలపై ప్రధానికి సోనియా లేఖ

న్యూఢిల్లీ: ఈనెల 18 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు కేంద్రం పిలుపునివ్వటం రాజకీయ వర్గాల్లో తీవ్రకు చర్చకు దారి తీసింది. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలకు మోడీ ప్రభుత్వం ఎలాంటి అజెండానూ ప్రకటించలేదు. దీంతో ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ విషయం పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ స్పందించారు. ప్రధాని మోడీకి లేఖను రాశారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల అజెండాను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అజెండాలో తొమ్మిది అంశాలను చేర్చాలని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌పై తాజా ఆరోపణలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎంఎస్‌పీ పెంపు కోసం రైతుల డిమాండ్లు, మణిపూర్ పరిస్థితి, మతపరమైన ఉద్రిక్తతలు పెరగడం, కుల గణన ఆవశ్యకత, భారత భూభాగం మరియు కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, పొరుగు దేశం ఆక్రమణ వంటి తొమ్మిది అంశాలను ఎజెండాలో చేర్చాల్సిందిగా లేఖలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీలను సంప్రదించకుండానే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించారనీ, ఈ సమావేశాల అజెండా ఏమిటో మాకెవరికీ సమాచారం లేదని సోనియా వివరించారు. వచ్చే ఈ ప్రత్యేక సమావేశాల్లో కొన్ని అంశాలను చర్చకు తీసుకురావాలని మేము కోరుతున్నామని పేర్కొన్నారు.

కాగా, పార్లమెంటులో అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలపై చర్చించడానికి ఇండియా కూటమిలోని పలు పార్టీలు మంగళవారం సమావేశమైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఇంట్లో ఆయన అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కాంగ్రెస్, డీఎంకే, సీపీఐ(ఎం), ఎన్సీపీ, సీపీఐ, ఆప్, టీఎంసీ, ఆర్జేడీ, ...15లో

16న పాలమూరు-రంగారెడ్డి

వెట్ రన్

ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం

- నార్లాపూర్‌లో స్విచ్ఛాన్ చేయనున్న సీఎం కేసీఆర్
- 17న దేవుళ్ల పాదాలు కడగాలంటూ పిలుపు
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఈనెల 16న ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఇందులో భాగంగా నార్లాపూర్ ఇన్‌టేక్ నుంచి బటన్ నొక్కి బాహుబలి పంపు ద్వారా ...15లో

మూడోవారంలో మొదటి జాబితా

ముగిసిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం వచ్చిన వెయ్యి దరఖాస్తులను పరిశీలించేందుకు మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ అభిప్రాయ సేకరణ చేపట్టింది.ఇందుకోసం రెండు రోజులు గాంధీభవన్‌లో సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ...బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన ఈ సమావేశమైంది. స్క్రీనింగ్ కమిటీ సభ్యులంతా హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు తుది దశకు చేరుకుంది. నేడు తుది నివేదిక రూపొందించడం జరగనుంది. సాయంత్రం సీల్డ్ కవర్లో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి, స్క్రీనింగ్ కమిటీ నివేదికను అందించనుంది. ఇప్పటికే దాదాపు 30 మంది సభ్యుల పేర్లు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తెలిసింది. మిగిలిన నియోజకవర్గాల అభ్యర్థులపైనా చర్చించింది. త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ వెలువరించనున్నట్టు సమాచారం. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ దరఖాస్తులపై ఇప్పటి వరకు తాము చర్చించిన అంశాలను స్క్రీనింగ్ కమిటీ ముందుంచింది. అయినా స్క్రీనింగ్ కమిటీ ప్రత్యేకంగా పీఈసీ సభ్యులతో మరోసారి అభిప్రాయాలు తీసుకుంది.కమిటీకి వచ్చిన అభిప్రాయాలపై సమగ్రంగా చర్చించింది. తుదకు ప్రతి నియోజకవర్గం నుంచి మూడు పేర్లను ఖరారు చేసేందుకు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకి ...15లో

అలిగిన ఎంపీ

- కీలక పదవుల్లో కోమటిరెడ్డికి మొండి చెయ్యి
- బుజ్జగిస్తున్న జాతీయ నేతలు




వివరాలు 8లో..

ఆచితూచి మాట్లాడండి

భారత్‌పై అతిగా స్పందించొద్దు

- జీ20 అతిథులకు లోటు రానీయొద్దు:

కేంద్రమంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ నిర్దేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారత్, సనాతన ధర్మంపై ఆచితూచి మాట్లాడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని మోడీ సూచించారు. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్రమంత్రివర్గ సమావేశం అయింది. బేటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్‌ఎస్)ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) స్కీముకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా 4,000 ఎండబ్ల్యూహెచ్‌లతో కూడిన బీఈఎస్‌ఎస్ ప్రాజెక్టులను 2030-31నాటికి అభివృద్ధిచేయడం జరుగుతుంది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో పారిశ్రామిక అభివృద్ధి పథకం-2017 కింద అదనపు నిధులకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1,164 కోట్ల అదనపు ఆర్థిక వ్యయానికి ఆమోద ముద్ర వేసింది. ఈ సందర్భంగా ...15లో

ఆస్తుల్లో బీజేపీ... అప్పుల్లో కాంగ్రెస్

కొండలా పెరుగుతున్న కమల దళం ఆస్తులు

- అప్పులు మాత్రం ఐదు కోట్లేనట



న్యూఢిల్లీ : బీజేపీ ఆస్తుల విలువ ప్రతి ఏటా కొండలా పెరిగిపోతోంది. మరే ఇతర జాతీయ పార్టీకీ అందనంత దూరంలో నిలిచింది. 2021-22వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆస్తుల విలువతో పోలిస్తే బీజేపీ ఆస్తుల విలువ ఏకంగా ఏడున్నర రెట్లు ఎక్కువ. గత సంవత్సరం బీజేపీ తన ఆస్తుల విలువను రూ.6,046.81 కోట్లుగా ప్రకటించింది. ఆ ఏడాది కాంగ్రెస్ ఆస్తుల విలువ రూ.805.68 కోట్లు మాత్రమే.

ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం మంగళవారం విడుదల చేసిన నివేదిక ఈ విషయాలను వెల్లడించింది. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, ఎన్సీపీ, బీఎస్పీ, సీపీఐ, సీపీఐ (ఎం), తృణమూల్ కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీలు ప్రకటించిన ఆస్తులు, అప్పుల వివరాలను ఈ సంఘం విశ్లేషించింది. 2020-21లో బీజేపీ ఆస్తుల విలువ రూ.4,990 కోట్లు కాగా గత సంవత్సరం ఆ విలువ ...15లో

తెలంగాణ ఎన్నారైలకు క్షమాభిక్ష ..!

- ఖైదీల విడుదల కోసం మంత్రి కేటీఆర్ కృషి
- దుబాయ్ రాజుతో భేటీకి ప్రయత్నాలు



వివరాలు 15లో..

జమిలిపై ఏం చేద్దాం..!

- కోవింద్‌తో అమిత్ షా, న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్ భేటీ ..మొదటి సమావేశంపై చర్చ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జమిలి ఎన్నికలపై కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా, న్యాయ శాఖ మంత్రి ...15లో

కొత్త భవనంలో పార్లమెంట్ సమావేశాలు..!



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను 18 నుంచి 22 వరకు కొత్త పార్లమెంట్ భవనంలోనే నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. సెప్టెంబర్ 18న పార్లమెంట్ పాత భవనంలో ...15లో

కనీస వేతనాల సవరణ ఎప్పుడు?

2017 తర్వాత అతీగతీ లేదు

- కార్మికుల బతుకులపై ప్రతికూల ప్రభావం
- ఉలుకూ పలుకూ లేని మోడీ ప్రభుత్వం



న్యూఢిల్లీ : జాతీయ స్థాయిలో కార్మికుల కనీస వేతనాలను సవరించే విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోంది. చివరిసారిగా 2017లో కనీస వేతనాలను సవరించారు. ఆ తర్వాత ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదు. 1948వ సంవత్సరపు కనీస వేతనాల చట్టం ప్రకారం వివిధ కేటగిరీల పనులు చేసే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలను నోటిఫై చేయవచ్చు. అయితే కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతీయ స్థాయిలో కార్మికుల కనీస వేతనాలను సవరిస్తుంది. దాని కంటే తక్కువగా రాష్ట్రాలు కనీస వేతనాలను నిర్ణయించకూడదు.

కార్మిక మంత్రిత్వ శాఖ 2017 జూలైలో కార్మికుల కనీస వేతనాన్ని రోజుకు 176 రూపాయలుగా నిర్ణయించింది. ఆ తర్వాత దానిని సవరించే విషయమై ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించిన కనీస వేతనాన్నే ఇప్పుడు కూడా ఇస్తుండడంతో బీడీల తయారీ, మొక్కలు నాటడం, అగరుబత్తీల తయారీ వంటి పనులు చేసే కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. ఈ రంగాలలో మహిళలే ఎక్కువగా పని చేస్తున్నారు. కార్మికుల కనీస వేతనాలను తరచూ సవరించాల్సిన అవసరం ఉన్నదని, రాష్ట్రాలు ఆ పని చేస్తుండగా కేంద్రం మాత్రం అలసత్వం ప్రదర్శిస్తోందని ఆర్థికవేత్త ఒకరు తెలిపారు.

1970లో అప్పటి ప్రణాళికా సంఘం తయారు చేసిన దారిద్ర్యరేఖ అంచనాలకు అనుగుణంగా రూపొందించిన ఫార్ములా ఆధారంగా జాతీయ స్థాయిలో సగటు కనీస వేతనాలను నిర్ణయిస్తున్నారు. ఓ వ్యక్తి ఖర్చు చేసే కేలరీలతో ముడిపెట్టి దారిద్ర్యరేఖ అంచనాలు రూపొందిస్తారు. అయితే ఆరోగ్యం, విద్య, రవాణా, కమ్యూనికేషన్ వంటి వాటిపై పెట్టే ఖర్చుకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు. ప్రభుత్వం కనీస వేతనాలను నిర్ణయిస్తే అది ద్రవ్యోల్బణానికి సూచిక అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికుల అవసరాలు, ...15లో

జంట జలశయాలకు పోటెత్తిన వరద

గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జంట జలశయాలకు భారీగా వరద వచ్చి చేరుతోంది. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 4000 క్యూసెక్కులుగా ఉంది. 6 గేట్లను 2 అడుగుల మేర ఎత్తిన అధికారులు 4120 క్యూ సెక్కుల నీటిని మూసీ నదిలోకి వదులుతున్నారు. హిమా యత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.50 అడుగులకు చేరుకుంది. ఇక ఉస్మాన్‌సాగర్ ఇన్ ఫ్లో 2000 క్యూసెక్కులుగా ఉంది. ఉస్మాన్ సాగర్ 6 గేట్లను 3 అడుగుల మేర ఎత్తి 2080 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. ఉస్మాన్‌సాగర్ ప్రస్తుత నీటిమట్టం 1789.50 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1790 అడుగులకు చేరుకుంది.

హైదరాబాద్ జంట జలాశయాల నుంచి నీరు దిగువకు విడుదల చేయడంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జియాగూడ వద్ద పురానా పూల్‌ను కలిపే రహదారిపై నీరు చేరింది. దాంతో రహదారిపై రాకపోకలను నిలిపేశారు. ఇదిలా ఉండగా మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు అప్రమత్తం చేశారు. కాగా, నాలుగు రోజుల కిందట గాంధీనగర్ నాలాలో గల్లంతైన మహిళ మృతదేహం బుధవారం లభ్యమైంది.

'పీఎం శ్రీ' రెండోదశకు 4,930 దరఖాస్తులు

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజిం గ్ ఇండియా (పీఎం శ్రీ) పథకం రెండో దశకు 4,930 దరఖాస్తులొచ్చాయి. ఆన్ లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గత నెల 26తో ముగిసిన విషయం తెలిసిందే. 2021-22 యూడైస్ గణాంకాల ప్రకారం మొత్తం 4,930 పాఠ శాలు విద్యాశాఖకు దర ఖాస్తు చేసుకున్నాయి. ఆ వివరాలను కేంద్ర ప్రభు త్వానికి విద్యాశాఖ అధికారులు పంపించారు. అందులో 400 నుంచి 500 వరకు పాఠశాలలను పీఎం శ్రీ రెండో దశలో ఎంపిక చేసే అవకాశమున్నది.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ గారి కార్యాలయం, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్

ఆర్‌సి. నెం.ఎం1/ఓజిహెచ్/2023, **టెండర్ ప్రకటన** తేది:04-09-2023

ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ వారు భిన్నమైన వార్డులు/డిపార్టుమెంట్లకు మెడికల్ ఎక్విప్‌మెంట్స్/గృహోపకరణాలు కొనుగోలు కోసం అర్హత గల తయారీదారులు/డీలర్ల వద్ద నుంచి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్ డాక్యుమెంట్ల విక్రయం 12-09-2023 నుంచి 23-09-2023 వరకు నిర్వహించబడును. చివరి తేది:25-09-2023, మధ్యాహ్నం గం.3-00 వరకు. బిడ్ 26-09-2023, మధ్యాహ్నం గం.12-00కు సూపరింటెండెంట్ యొక్క ఛాంబర్‌లో తెరువబడును. పూర్తి వివరాల కోసం దయచేసి సూపరింటెండెంట్ కార్యాలయంలో సంప్రదించగలరు.

DIPR R.O.No.1566-DP/CL/ADVT/1/2023-24, Dt.06-09-2023 సం/- సూపరింటెండెంట్

ఇంటర్ ఉద్యోగులకు బదిలీలు జరపాలి

- మంత్రి సబితకు టిగ్లా వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియట్ విద్యలో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీలు జరిపించాలని "తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్" డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రా రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మైలారం జంగయ్య ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు చంద్రయ్య, గోపాల్ నాయక్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సంప్రదించి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామంటూ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిగ్లా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సైదులు, కృష్ణ, సంగీత పాల్గొన్నారు.

Canara Bank A Government of India Undertaking — Syndicate

జడ్చర్ల బ్రాంచ్ (13421), ఇంటి నెం.11-88 నుంచి 92, నేతాజి రోడ్డు, బడేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం-509001. సెల్: +9440905484

నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు దిగువ పేర్కొన్న సంబంధిత రుణం/క్రెడిట్ సదుపాయాలను తమరు మా ద్వారా పొందడం జరిగింది. ఈ క్రమంలో మీ యొక్క దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులను తనఖాపెట్టి సదరు రుణాలను పొందడం జరిగింది మరియు దీని కోసం సంబంధిత డాక్యుమెంట్లను తమరు మాపేరిట ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. సదరు పత్రాల్లోని షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా తమరు మీ యొక్క అప్పులను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా బ్యాంక్ వారు మీ యొక్క ఖాతాను నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించడం జరిగింది. ఇందుమూలంగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం మీ యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసి కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/హామీదారుడు/తనఖాపెట్టిన వారికి: శ్రీ బదావత్ నామ్యా అలియాస్ శ్రీ బి.నాను (రుణగ్రహీత) శ్రీ స్వర్గీయ శ్రీ లక్ష్మణ్, ఇంటి నెం.3-1, ఉడుగులగడ్డ తండ, వేముల మిడ్జి మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509 357. శ్రీ బదావత్ భాస్కర్ నాయక్- హామీదారుడు, తండ్రి: శ్రీ నామ్యా, ఇంటి నెం.9-62, ఉడుగులగడ్డ తండ, వేముల మిడ్జి మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509 357. శ్రీమతి కేతావత్ నీలమ్మ, హామీదారురాలు& తనఖాపెట్టినవారు, భర్త: శ్రీ రమేష్, ఇంటి నెం.1-76, వేముల మిడ్జి మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509 357.శ్రీ గుంతల కృష్ణ కుమార్ గౌడ్- హామీదారుడు& తనఖాపెట్టినవారు. శ్రీ అంజయ్య గౌడ్, ఇంటి నెం.8-6-8/11/బి, ప్లాట్ నెం.80&81, సర్వే నెం.211/1& 211/ఎ, పద్మావతి నగర్ కాలనీ, ఎస్‌బిహెచ్ దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం-509001.

బకాయి ఉన్న మొత్తం : రూ.1,35,90,306.92 (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల తొంభై వేల మూడు వందల ఆరు మరియు తొంభై రెండు పైసలు మాత్రమే) అక్రూడ్ మరియు అప్-టు-డేట్ వడ్డీ మరియు ఇతర వ్యయాలను కలుపుకొని. ఎన్‌పి తేది:27-08-2018, డిమాండ్ నోటీసు తేది:25-08-2023. లోన్ అకౌంట్ నెంబర్: 3421826000048, రుణ స్వభావం: హార్టికల్చర్ ప్లాంటేషన్ లోన్.

సెక్యూరిటీ ఆస్తుల యొక్క వివరాలు: స్థిర: 1) ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క ఇంటి నెం.8-6-8/11/బి, స్థలం యొక్క విస్తీర్ణం 383.33చ.గ. (171.95చ.మీ. ప్రతిపాదిత రోడ్డు వెడల్పు, కాబట్టి నెట్ స్థలం యొక్క విస్తీర్ణం 211.38చ.గ.) ప్లాట్ నెంబర్లు 80&81, సర్వే నెంబర్లు 211/1, 211/ఎ, జి+1, ప్రతి ఫ్లోర్ యొక్క పర్మిట్ చేయబడిన ప్రాంతం యొక్క విస్తీర్ణం 1248చ.అ, ఎస్‌బిహెచ్ పద్మావతి కాలనీ, యేనుగొండ రెవెన్యూ వార్డు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధి, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, శ్రీ గుంతల కృష్ణ కుమార్ గౌడ్, తండ్రి: శ్రీ అంజయ్య గౌడ్ మరియు హద్దులు: ఉత్తరం: 16' వెడల్పురోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.82, తూర్పు: 30'వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం.211/1.
రిజిస్ట్రేషన్ : ఎస్ఆర్ఓ. మహబూబ్‌నగర్-14413 (డాక్యుమెంట్ నెం.7749/2012) రిజిస్ట్రేషన్: ఎస్ఆర్ఓ. మహబూబ్‌నగర్ 1413 (డాక్యుమెంట్ 798/2017) సిఇఆర్ఎస్ఎఐ: అసెట్ ఐడి:200014610078 (టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ కృష్ణ కుమార్ గౌడ్)

2) ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క ఇంటి నెం.1-76, స్థలం యొక్క విస్తీర్ణం 140చ.గ. సర్వే నెం.16/1, గ్రౌండ్ ఫ్లోర్, దీని యొక్క ప్లింత్ ఏరియా 558 చ.అ. మిడ్జిల్ గ్రామం& మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సదరు ఆస్తి శ్రీమతి కేతావత్ నీలమ్మ, భర్త: శ్రీ రమేష్, హద్దులు: ఉత్తరం: దాసరి నర్సమ్మ యొక్క ప్లాట్, దక్షిణం: రోడ్డు, తూర్పు: గాజుల పాష యొక్క ప్లాట్, పడమర: యజమాని యొక్క ప్లాట్ (పొరుగువారి నివాసం), ఎస్ఆర్ఓ. కల్వకుర్తి-1408 వద్ద రిజిస్టర్ చేయబడింది (డాక్యుమెంట్ 857/2007) ఎస్ఆర్ఓ. మహబూబ్‌నగర్-413 (డాక్యుమెంట్ 798/2017) వద్ద రిజిస్టర్ చేయబడింది. సిఇఆర్ఎస్ఎఐ అసెట్ ఐడి:200065578834 (హక్కుదారు యొక్క పేరు: శ్రీమతి కేతావత్ నీలమ్మ)

ఒకవేళ, పైన పేర్కొన్న పైన పేర్కొన్న వ్యక్తులు బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఇతర వ్యయాలు మరియు కాస్ట్‌ను కలుపుకొని సర్ఫేసి యాక్ట్‌లోని 13(2) ప్రకారం నోటీసు ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే, సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంక్ తనకున్న హక్కులను సద్వినియోగం చేసుకొని బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ, పైన పేర్కొన్న సెక్యూర్డ్ అస్తులతో ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా మా యొక్క ముందస్తు అనుమతి పొందాలి. ఎలాంటి దురభిమానం లేకుండా మా యొక్క హక్కులను సద్వినియోగం చేసుకొని ఈ నోటీసు జారీ చేయడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. మా యొక్క బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపడం జరిగిందని తెలియజేయనైనది.

తేది:25-08-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/861/2020 31-08-2023

Bank of India
Versus
M/s Windson Beverages And Others

To
(CD 1) **M/s Windson Beverages,** H.No.1-6, Samala Laxminagar, Kowkur, Malkajgiri, Secunderabad-500010.
(CD 2) **Mr. Rajeev Kanth Ketneni,** H.No. LIG-107, BHEL, RC Puram, Hyderabad-32.
(CD 3) **Mr. Satyam Babu Kona,** 5-80/A, Phankantha, H.S. Raidurga, Lingapally Mandal, Hyderabad-500008.
(CD 4) **Mr. B.V.Madhusudhan Raju Chaluvangali,** Flat No.102, Master's Nest Apartments, Kompally, Hyderabad-500100.
(CD 5) **Mr. B.Satyanarayana Raju,** H.No.4-4-49/6, Baba Nagar Colony, Divya Nagar Road, Narepally Village, Venkatadri, Ghatkesar Mandal, R.R. Dist-500088.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the **Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/2818/2017** an amount of **Rs.78,76,844/- (Rupees Seventy Eight Lakhs Seventy Six Thousands Eight Hundred Forty Four Only)** along with pendentellite and future interest @ 14.40 % Simple Interest Yearly w.e.f. 11-11-2020 till realization and costs of **Rs.0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 09/10/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **31-08-2023**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

KNR CONSTRUCTIONS LIMITED
CIN: L74210TG1995PLC130199
Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033.
Ph: 040 -40268759 / 61 /62, Fax 040-40268760;
website : knrcl.com; E-mail : investors@knrcl.com

వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క 28వ ఏజిఎం నిర్వహణ నోటీసులో పేర్కొన్న వ్యాపారపు సదరు అంశాల నిర్వహణకు వీడియో కాన్ఫరెన్స్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా **కంపెనీ కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ యొక్క 28వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) గురువారం, 28 సెప్టెంబర్, 2023న మ.03.00గం.లకు** నిర్వహించబడును.

కంపెనీ/ డిపాజిటరీలతో వారి ఇమెయిల్ అడ్రస్‌ను నమోదుచేసిన వారికి ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా ఎలక్ట్రానిక్ విధానంలో ద్వారా కంపెనీ యొక్క సభ్యులకు ఏజిఎం నోటీసు పంపబడినది మరియు సర్క్యులర్ తేది.8 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్, 2020 మరియు 13 జనవరి, 2021, 21/2021 తేది.14 డిసెంబర్, 2021 మరియు 02/2022 తేది.5 మే, 2022 మరియు 10/2022 తేది.28 డిసెంబర్, 2023 (ఉమ్మడిగా ఎంసిఏ సర్క్యులర్లుగా పేర్కొనబడును) మరియు సెబీ సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62 తేది.13 మే, 2022 …

… లేదా helpdesk.evoting@cdslindia.com మెయిల్ చేయండి లేదా కాల్ చేయండి 1800225533. బి) సభ్యులు investors@knrcl.com కు మెయిల్ వ్రాయుటచే ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని విషయంలో శ్రీమతి హరిత వారనాసి, కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్ వారిని సంప్రదించవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
సం/-
హరిత వారనాసి
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2023

SRI KPR INDUSTRIES LIMITED
CIN: L20200TG1988PLC009157
5th Floor, V K Towers, Sardar Patel Road,
Secunderabad-500 003; Tel: +91 40 27847121, E-mail: bwpl9@yahoo.com

వీడియో కాన్ఫెరెన్స్/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించనున్న 35వ వార్షిక సర్వసభ్య సమావేశం సమాచారం ప్రకటన

ప్రియమైన సభ్యులకు,

… ఏజిఎం నోటీసులో పొందుపర్చబడిన నిబంధనల ప్రకారం సభ్యులంతా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా వారి యొక్క ఓటును నమోదు చేసుకోవాలి. దీనితో పాటుగా రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా ఏజిఎంలో పేర్కొనబడింది. రిమోట్ ఇ-ఓటింగ్/ఇ-ఓటింగ్ కోసం అనుసరించాల్సిన పద్ధతులను ఏజిఎంలో పేర్కొనడం జరిగింది మరియు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ వద్ద రిజిస్టర్ చేసుకోలేదో వారు అనుసరించాల్సిన పద్ధతులు ఏజిఎం నోటీసులో పేర్కొనబడినవి.

For Sri KPR Industries Limited
సం/-
నందు సిద్ధారెడ్డి
సిఎఫ్ఓ

స్థలం సికింద్రాబాద్
తేది: 06-09-2023

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/655/2019 31-08-2023

BANK OF INDIA
Versus
Ms Buddys Kitchen Pvt Ltd and Others

To
(CD 1) **M/s. Buddys Kitchen Pvt Ltd.,**H.No. 1-4-211/119B, Pradampuri Colony, Near Nethaji Nagar Cross Road, Kapara, Hyderabad-500 062. Represented by Kota Likhit.
(CD 2) **Mr Kota Likhit, S/o Kota Venu Gopal Naidu,** H.No. 1-4-211/119B, Pradampuri Colony, Near Nethaji Nagar Cross Road, Kapara, Hyderabad-500 062.
(CD 3) **Mrs Moturi Ramadevi W/o Kota Venu Gopal Naidu,** H.No.1-4-211/119B, Pradampuri Colony, Near Nethaji Nagar Cross Road, Kapara, Hyderabad-500 062.
(CD 4) **Mr Kota Venu Gopal Naidu S/o Kota Ramesh ,** H.No.1-4-211/119B, Pradampuri Colony, Near Nethaji Nagar Cross Road, Kapara, Hyderabad-500 062.

This is to notify that as per the Recovery Certificate Issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2) in OA/478/2019** an amount of **Rs.3,00,64,594.00(Rupees Three Crore Sixty Four Thousands Five Hundred Ninety Four Only)** along with pendentellite and future interest @ 12% Simple Interest Yearly w.e.f.17-10-2019 till realization and costs of Rs. **0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09-10-2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **31-08-2023**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

ఫారం ఐఎన్‌సి-26

(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ను అనుసరించి)

కేంద్ర ప్రభుత్వం, రీజియన్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 రూల్(6) (ఎ) విషయంలో

మరియు

ట్రాన్స్‌ఫైండర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దీని రిజిష్టర్డు ఆఫీసు: 3-5-141/ఇ/1, ఫ్లాట్ నెం.302, రుక్మిణి అపార్ట్‌మెంట్, ఈడెన్‌బాగ్, రాంకోటి, హైదరాబాద్-500001 వద్ద కలిగియున్న విషయంలో

....పిటిషనర్

ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర రాష్ట్రానికి" కంపెనీ దీని రిజిష్టర్డు ఆఫీసును మార్పు ఉద్దేశ్యంతో 15 మే, 2023న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో క్లాజు 2 మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదిస్తున్నది.

మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్నఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకుగల కారణాలు చూపుతూ ఒరిజినల్‌లో అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద పిటిషనర్ కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామా వద్ద అభ్యంతరం ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా **రీజినల్ డైరెక్టర్** వారి కార్యాలయం, **సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు,** కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, **తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068,** తెలంగాణ వారికి రిజిష్టర్డు పోస్టు పంపవచ్చును.

రిజిష్టర్డు ఆఫీసు: ఇ.నెం.7-1-414-35/ఏ, & ఏ/1, 3వ అంతస్తు, శ్రీనివాస కాలనీ ఈస్ట్, ఎస్.ఆర్.నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, తెలంగాణ.

ట్రాన్స్‌ఫైండర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

సం/- శ్రీ. **అంటోనియో సివిటెల్లా**
డిఐఎన్: 08711890
చిరునామా: 3818 ఇ.లిడియస్ సెయింట్ స్కెనెక్టెటరీ, న్యూ యార్క్-12303
రిజిష్టర్డు ఆఫీసు చిరునామా: 3-5-141/ఇ/1, ఫ్లాట్ నెం.302, రుక్మిణి అపార్ట్‌మెంట్, ఈడెన్‌బాగ్, రాంకోటి, హైదరాబాద్-500001

తేది: 07-09-2023
ప్రదేశం: హైదరాబాద్

MEENAKSHI

GSS Infotech Limited
(CIN:L72200TG2003PLC041860)
Regd. Office: Grd Floor, Wing-B, N Heights, Plot No. 12, TSIIC Software Units Layout, Madhapur, Serilingampally, Hyderabad, Rangareddi, TG-500081. Ph: 040- 44556600
E-mail:company.secreatry@gssinfotech.com, Website:www.gssinfotech.com

20వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ.-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు సంబంధించి వాటాదారులకు ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, **జిఎస్ఎస్ ఇన్ఫోటెక్ లిమిటెడ్** ("ది కంపెనీ") యొక్క సభ్యుల **20వ** వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) **శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న ఉ|| 11:00గం.లు** (భా.కా.ప్ర) వ ఏజియం ప్రకటనలో ఇవ్వబడినట్లుగా వ్యాపార నిర్వహణ పై సెబీ తేది: మే 12, 2020 (సేకరణలో "సంబంధిత సర్క్యులర్స్"గా పేర్కొనబడును) మరియు కార్పొరేట్ వ్యవహారాలు ("ఎంసిఎ")చే జారీచేయబడిన జెనరల్ సర్క్యులర్ నం.14/2020 తేది: ఏప్రిల్ 08, 2020, జెనరల్ సర్క్యులర్ నం.17/2020 తేది: ఏప్రిల్ 13, 2020 మరియు జెనరల్ సర్క్యులర్ నం.20/2020 తేది: మే 5, 2020, జెనరల్ సర్క్యులర్ నం.2/2021 తేది: జనవరి 13, 2021 మరియు ఇతర వర్తించు సర్క్యులర్స్‌తో చదువబడే సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& …

For GSS Infotech Ltd.
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06 సెప్టెంబర్, 2023
కంపెనీ సెక్రటరీ

POWER MECH PROJECTS LIMITED
(CIN: L74140TG1999PLC032156)
Registered Office: Plot No: 77, Jubilee Enclave, Opp: Hitex, Madhapur, Hyderabad-500081, Telangana, Phone: 040- 30444418
Website: www.powermechprojects.com email: cs@powermech.net

24వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ.-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఎంసిఏ సర్క్యులర్ తేది.8 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్, 2020, 5 మే, 2020, 13 జనవరి, 2021, 8 డిసెంబర్, 2021 మరియు 14 డిసెంబర్, 2021 మరియు సెబీ సర్క్యులర్స్ తేది.12మే, 2020, 15 జనవరి, 2021, 26 ఫిబ్రవరి, 2021 మరియు 3 జూన్, 2022తో చదువగల కంపెనీల చట్టం, 2013 (ది చట్టం) మరియు అందులోని రూల్స్ మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్ మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (లిస్టింగ్ రెగ్యులేషన్స్) నియమాలను అనుసరించి ఏజిఎం నిర్వహణలో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా …

For Power Mech Projects Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2023
మోహిత్ కుమార్ ఖండేల్వాల్
కంపెనీ సెక్రటరీ

TCI FINANCE LIMITED
Regd. Office: Plot no-20, Survey no-12, 4th Floor, Kothaguda, Kondapur, Hyderabad-500084, Telangana.
CIN : L65910TG1973PLC031293, Phone no: 040-71204284,
FAX No: 040- 23112318, **Website:** www.tcifl.in, **Email:** investors@tcifl.in

49వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు తేది& ఇ-ఓటింగ్ సమాచారపు వాటాదారులకు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా వ్యాపారంను సమీక్షించుటకు ఎంసిఏ మరియు సెబీ ద్వారా జారీచేయబడిన సర్క్యులర్స్ మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలన్నింటితో అనుసరించి, వీడియో కాన్ఫరెన్స్ ("వీసి")/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు ("ఓఏవిఎం")సదుపాయం ద్వారా మాత్రమే టీసీఐ ఫైనాన్స్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యుల **49వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజియం")** నిర్వహించబడుతుంది.

వీసి/ఓఏవిఎం ద్వారా ఏజియంకు సభ్యులు హాజరవవచ్చును. వీసి/ఓఏవిఎం ద్వారా ఏజియంకు హాజరగు …

For TCI Finance Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06.09.2023
కంపెనీ సెక్రటరీ

గెలుపు గుర్రాలకే టికెట్

కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ పరిశీలన

- మొదటి లిస్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుగురి పేర్లు
- క్షేత్రస్థాయిలో పని చేసుకోవాలని అధిష్టానం నుంచి ఆదేశాలు
- ప్రచారానికి సమాయత్తం అవుతున్న ఆశావహులు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఇప్పటికే ఎలక్షన్ కమిటీ పరిశీలించింది. మొదటి జాబితాలో 40 మంది పేర్లను ఏఐసీసీకి పంపింది. ఈ లిస్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి నలుగురికి చోటు దక్కినట్టు సమాచారం. వీరిని క్షేత్రస్థాయిలో పని చేసుకోవాలని అధిష్టానం నుంచి సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఆశావహులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తమ పనిలో నిమగ్నమయ్యారు.

గతంలో ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, బీఆర్ఎస్ దూకుడుతో జిల్లాలో కాంగ్రెస్ చతికిల పడింది. ముఖ్య నేతలు గులాబీ గూటికి చేరడంతో ఆ పార్టీకి నాయకత్వం వహించేవారే లేకుండా పోయారు. అయితే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను నమ్ముకున్న కార్యకర్తలు మాత్రం పార్టీ జెండా వీడలేదు. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జిల్లాలో మళ్లీ కాంగ్రెస్ పుంజుకుంది. పార్టీ అగ్రనేత రాహుల్ చేపట్టిన జోడో యాత్రతో క్యాడర్‌లో జోష్ పెరిగింది. దీనికితోడు బీజేపీ నేత, మాజీ మంత్రి చంద్రశేఖర్‌తోపాటు పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ గూటికి చేరడంతో పార్టీ పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తోందన్న అభిప్రాయం ఆపార్టీలో వ్యక్తమవుతోంది. అలాగే చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ విజయవంతం కావడం కూడా పార్టీకి కలిసొచ్చే అంశం. ఇదే క్రమంలో ఆశావహులు సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఒక్కో నియోజకవర్గం నుంచి పదుల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే బలమైన లీడర్‌కు టికెట్ ఇచ్చి ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అడుగులు వేస్తోంది.

ప్రజాదరణ కలిగిన నాయకులకు టికెట్

క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులనే బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ అధిష్టానం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఒక్కో నియోజకవర్గంలో పదుల సంఖ్యలో సర్వేలు చేయించింది. అభ్యర్థిత్వానికి దరఖాస్తులు చేసుకున్న నాయకులపై ఇటీవల మరోసారి సర్వేలు చేయించింది. అయితే సర్వే రిపోర్టుతో పాటు అధికార బీఆర్ఎస్ అభ్యర్థిని ఢీకొట్టేందుకు అంగబలం, అర్థబలం ఉన్న నాయకుడినే బరిలో నిలిపేందుకు అధిష్టానం మొగ్గు చూపుతోంది.

మొదటి లిస్టులో నలుగురి పేర్లు ఖరారు ?

రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా మొదటి లిస్టులో 40 మంది జాబితాను కాంగ్రెస్ రాష్ట్ర ఎలక్షన్ కమిటీ ఏఐసీసీకి పంపింది. ఈ 40 మంది జాబితాలో ఎలాంటి మార్పులు ఉండే అవకాశం లేదని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. అయితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ నియోజవకర్గం నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్లు అధిష్టానం ఆమోదం కోసం పంపింది. వీరిని క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ఎన్నికలకు సిద్ధం కావాలని గాంధీ భవన్ నుంచి సంకేతాలు పంపినట్టు సమాచారం.

హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ ?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



విదేశాల్లో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌కు చేరుకున్నట్టు సమాచారం. గత నెల 19న ఆయన అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు రోజులకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. అయితే టికెట్ దక్కని వారు, ఆశావహులు కేటీఆర్ రాక కోసం ఎంతగానో ఎదురు చూశారు. ఆయన వచ్చాక సంప్రదింపులు, చర్చలు జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని వారు నిర్ణయించుకున్నారు. కాగా కేటీఆర్ ఈ నెల ఒకటినే హైదరాబాద్‌కు తిరిగి రావాల్సింది. కానీ ఆ ప్రయాణం వాయిదా పడింది. గురువారం (7న) ఆయన ఇక్కడికి చేరుకుంటారని వార్తలొచ్చాయి. కానీ మంత్రి బుధవారం మధ్యాహ్నమే హైదరాబాద్‌కు చేరుకున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. విమానాశ్రయంలో ఫ్లయిట్ దిగిన ఆయన నేరుగా ఒక ఏకాంత ప్రదేశానికి వెళ్లినట్టు తెలిసింది. మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ కె.సంగ్మా హైదరాబాద్‌కు బుధవారం విచ్చేశారు. ఆ సమయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయంలో సాగునీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహిస్తున్నారు. అందువల్ల సంగ్మా కేసీఆర్‌ను కలవడానికి వీలు పడలేదు. దీంతో కేటీఆరే ఆయనకు స్వాగతం పలికి టీ- హబ్, వీ-హబ్ కార్యాలయాలకు తోడ్కొని వెళ్లినట్టు సమాచారం. కానీ, ఈ విషయాలను ఇటు తెలంగాణ భవన్ గానీ, అటు మంత్రి కార్యాలయం గానీ బుధవారం అర్ధరాత్రి వరకు ధృవీకరించకపోవడం గమనార్హం.

దుబాయ్‌లో తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం ప్రయత్నాలు

- మంత్రి కేటీఆర్ కార్యాలయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దుబాయ్‌లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం మంత్రి కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వారి క్షమాభిక్ష కోసం మంత్రి దుబాయ్ భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయ అధికారులు, దుబాయ్ ప్రభుత్వ అధికారులు, కేసు వాదిస్తున్న అరబ్బు లాయర్ తదితరులతో సమావేశమయ్యారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్న మంత్రి కేసు పురోగతి విషయాన్ని పలువురితో సమావేశమై తెలుసుకున్నారు. అంతకు ముందు వ్యాపారవేత్తలతో జరిగిన సమావేశంలోనూ మంత్రి వారి క్షమాభిక్ష కోసం ప్రయత్నిం చారు.

డ్యూటీలు బంద్ చేస్తున్నాం

హెూంగార్డ్స్ జేఏసీ ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జీతాల ఆలస్యంతో హైదరాబాద్ గోషామహల్ వద్ద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న హెూంగార్డు రవీందర్ ఆరోగ్యం విషమంగా ఉందనీ, ఆయనకు మద్దతుగా గురువారంనుంచి రాష్ట్ర వ్యాప్తంగా విధులు బహిష్కరిస్తున్నట్టు హెూంగార్డ్స్ జేఏసీ ప్రకటించింది. బుధవారం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హెూంగార్డు రవీందర్‌ను జేఏసీ నేతలు పరామర్శించారు. తమ సర్వీసుల్ని క్రమబద్ధీ కరించాలనీ, ప్రభుత్వం తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని వారు కోరారు.

కిషన్‌రెడ్డి పరామర్శ

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రవీందర్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి గురువారం కిషన్‌బాగ్‌లోని అపోలో ఆస్పత్రిలో పరామర్శించనున్నట్టు ఆపార్టీ రాష్ట్ర కార్యాలయం తెలిపింది. ఈ ఘటన జరగడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమనీ, హెూంగార్డుల సర్వీసుల్ని క్రమబద్ధీకరించడంలో సీఎం విఫలమయ్యారని ఆయన విమర్శించారు.



విడదీసి పాలిస్తున్న.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ వైఖరి మారాలి


- మండిపడ్డ మంత్రి అనుచరులు

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బీఆర్ఎస్ పార్టీని విడదీసి పాలిస్తున్నారని, ఇప్పటికైనా వారి వైఖరిలో మార్పు రావాలని మంత్రి సత్యవతి రాథోడ్ అనుచరులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మరిపెడ మేజర్ గ్రామ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, మెంచు అశోక్, అబ్జల్ పాషాలతో కలిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించిన ప్రాంతంలో ఎక్కడ గొడవ జరిగినా మంత్రి సత్యవతి అనుచరులే గొడవలు చేస్తున్నారని ఆమెపై బహిరంగ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి 2018 ఎమ్మెల్యే ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని ఎమ్మెల్యే ఆరోపించడం సరైంది కాదన్నారు. ఆమె లేకపోతే మీరు గెలిచే వారా.. అని ప్రశ్నించారు. వాళ్ల పాత తెలుగుదేశం పార్టీ వాళ్ళు, తాము పాత కాంగ్రెస్ పార్టీవాళ్లమంటూ రెండు గ్రూపుల మధ్య గెట్టుపెట్టి బీఆర్ఎస్ పార్టీని విభజించి పాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆయన కింద కమిటీ వేసుకొని ఆ కమిటీ చెప్పిన వాళ్ళకే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, మంత్రి అనుచర గ్రామాలకు ఇవ్వడం లేదని విమర్శించారు. మా గ్రామాల ప్రజలు అర్హులు కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఏమొచ్చినా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గ్రంథాలయ చైర్మెన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న గ్రామాలకే పెడతారన్నారు. వారు చేసే తప్పిదాలపై ప్రభుత్వం దగ్గర నివేదిక ఉందని, ఇప్పటికైనా పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తనూ కలుపుకొని పని చేయాలని కోరారు.

కవి, గాయకుడు జయరాజ్‌కు 'కాళోజీ' అవార్డు

- ఎంపిక చేసిన సీఎం కేసీఆర్
- 9న కాళోజీ జయంతి కార్యక్రమంలో ప్రదానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా ప్రకటించే "కాళోజీ నారాయణ రావు అవార్డు"-2023 ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్‌కు దక్కింది. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ కాళోజీ అవార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసుల మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు కవి జయరాజ్‌ను ఎంపిక చేశారు. ఈనెల 9న శనివారం కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అధికారిక కార్యక్రమంలో జయరాజ్‌కు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. దీని ద్వారా రూ.1,01,116 నగదు రివార్డు, జ్ఞాపికను అందించి దుశ్శాలువాతో సత్కరిస్తారు. ఉమ్మడి వరంగల్, నేటి మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ (60) చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి కవిగా పేరు తెచ్చుకున్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన ఆయన వివక్షత లేని సమసమాజం కోసం సాహిత్యాన్ని సృజించారు. బుద్ధుని బోధనలకు ప్రభావితమై అంబేద్కర్ రచనలతో ఆయన స్ఫూర్తి పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ ఆయన ఆట, పాట, గానం ద్వారా ప్రజల్లో సాంస్కృతిక ఉద్యమ భావజాలాన్ని రగిలించారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికీ ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని ఆయన తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. ఆయన ముద్రించిన పలు పుస్తకాలు ప్రజాదరణ పొందాయి.

ఆ లేఖలో మహిళా బిల్లు ప్రస్తావన ఎందుకు లేదు?

- సోనియాగాంధీకి ఎమ్మెల్సీ కవిత ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో చర్చించేందుకు 9 అంశాలను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి సోనియాగాంధీ లేఖ రాశారనీ, అందులో మహిళా బిల్లు ప్రస్తావన ఎందుకు చేయలేదని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత సోనియాగాంధీని ప్రశ్నించారు. ఇదే అంశంపై బుధవారం ట్వీట్ చేశారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశం కాదా? అని అడిగారు. మహిళా బిల్లును కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా విస్మరిస్తున్నదని పేర్కొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఇద్దరు విద్యార్థినులు మృతి

- శోకసంద్రంలో ఇరు కుటుంబాలు
- ఘటనపై పలు అనుమానాలు
- ఆకతాయిలు ఫొటోలను మార్ఫింగ్ చేయడం వల్లే..?

నవ తెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఇద్దరు డిగ్రీ విద్యార్థినులు పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. రెండు కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన ఎనగతుల మనిషా(20), నక్కలపల్లి గ్రామానికి చెందిన దంతరబోయిన శివాని(20) నలగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో బిజెడ్‌సి సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరూ నార్కట్‌పల్లిలోని ఒకే కాలేజీలో కలిసి ఇంటర్ చదివారు. అప్పటి నుంచి స్నేహితులు. కాగా ఇద్దరికీ నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలోనే సీటు లభించడంతో అదే స్నేహాన్ని కొనసాగిస్తూ ఓ హాస్టల్‌లో కలిసి ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. అయితే, 20 రోజుల కిందట ఇరువురూ ఇంటికి వెళ్లారు. కళాశాలలో పరీక్షలు ఉండటంతో మంగళవారం ఇద్దరూ తిరిగి నల్లగొండకు వచ్చారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల వెనకాల ఉన్న రాజీవ్ పార్క్‌లో గడ్డి మందు తాగారు. పార్కు బయటకు వచ్చి ఇద్దరూ స్పృహ తప్పి పడిపోవడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరూ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. అయితే, వాట్సప్ అకౌంట్‌కు వారు డీపీగా పెట్టుకున్న ఫొటోలను గుర్తుతెలియని వ్యక్తులు అశ్లీలంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతోపాటు బెదిరించడం వల్లే విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



(ఫైల్)

మిన్నంటిన రోదనలు

ఉన్నత విద్యాభ్యాసం చదువుతున్న తమ పిల్లలు ఉన్నతంగా ఎదుగుతారని ఆశించిన తరుణంలో ఆత్మహత్య చేసుకోవడం ఆ కుటుంబాలను కలిచి వేసింది. కుటుంబ సభ్యుల రోదనలతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

విద్యార్థినుల మృతిపై అనుమానాలు

డిగ్రీ విద్యార్థినుల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మనిషా, శివాని నాలుగేండ్లుగా కలిసి చదువుకుంటున్నారు. అయితే, ఇద్దరూ ప్రణాళిక ప్రకారమే ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరి చాటింగ్‌ను గమనిస్తే.. ముందుగానే ఆత్మహత్యకు ప్లాన్ వేసుకున్నట్టు గుర్తించారు. శివాని ఓ ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్లి గడ్డి మందు అడగ్గా.. వారు అమ్మనని చెప్పడంతో మా అమ్మ ఇమ్మంటుందని మనిషాకు ఫోన్ చేసి తల్లి, బిడ్డల్లాగా ఫోన్ మాట్లాడుకోవడంతో ఆ షాపు యజమాని నమ్మి మందు విక్రయించినట్టు తెలిసింది. చాటింగ్‌లో కూడా తెల్లవారుజామున ఇద్దరు మెసేజ్ చేసుకుని.. ఇంత పొద్దుగాల షాపులు తీయరు కదా అని మాట్లాడుకుని షాపులు తీసిన తర్వాత మందు కొనుగోలు చేసి ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలుస్తోంది. వారి మృతికి కారణాలపై పోలీసులు పలు కోణాల్లో విచారిస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

విద్యార్థినుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న మాట్లాడారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు శివాని, మనిషా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇన్‌స్టాగ్రాంలో ఫొటోలను అశ్లీలకరంగా మార్ఫింగ్ చేసి రూ.15 లక్షలు ఇవ్వాలంటూ విద్యార్థినులను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.

రేపటినుంచి సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు



తొలిరోజు విద్యార్థుల ప్రదర్శన, బహిరంగసభ

- ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను
- బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం సంక్షోభం
- సమస్యల పరిష్కారానికి భవిష్యత్ పోరాటాల రూపకల్పన : రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, నాగరాజు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు సంగారెడ్డిలో జరగనున్నాయి. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ ప్లీనరీ సమావేశాల తొలి రోజు విద్యార్థుల ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామనీ, దీనికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను హాజరవుతారని చెప్పారు. రెండోరోజు శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతినిధులతో సభ జరుగుతుందన్నారు. మూడోరోజు ఆదివారం విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్ పోరాటాలను రూపకల్పన చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం సంక్షోభంలోకి కూరుకుపోయిందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగం సమస్యల వలయంలో చిక్కుకుందని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు అభివృద్ధి లేదన్నారు. పాఠశాలల్లో 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 5,089 పోస్టులనే భర్తీ చేయడం సరైంది కాదని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో 5,552 అధ్యాపక పోస్టులు, బోధనేతర సిబ్బంది ఖాళీలు న్నాయని వివరించారు. ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందలేదని విమర్శించారు. విద్యారంగంలో క్షేత్రస్థాయిలో అనేక సమస్యలున్నాయనీ, మెరుగైన సౌకర్యాలు కల్పించడం లేదని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సైకిల్ జాతాలు, పాదయాత్రలు, జీపు జాతాల ద్వారా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. పూర్తిస్థాయిలో సర్వేలు చేశామనీ, ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, ప్రహరీగోడలు, కరెంటు, రన్నింగ్ వాటర్, సైకిల్ స్టాండ్లు, రవాణా సౌకర్యం, హాస్టళ్ల లేక అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కంప్యూటర్లు లేవనీ, స్కావెంజర్లను నియమించలేదని అన్నారు. మన ఊరు-మనబడి ద్వారా పాఠశాలలు బాగుపడకుండా కాంట్రాక్టర్లు నిధులను దండుకుంటున్నారని విమర్శించారు. మెస్‌చార్జీలను పెంచామంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికీ వాటిని అమలు చేయడం లేదన్నారు. పరోక్షంగా నూతన విద్యావిధానానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలియజేస్తున్నదని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమం కరువైందనీ, అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాలున్నాయని అన్నారు. గురుకులాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె అశోక్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫేస్ రికగ్నిషన్ హాజరు

- వారంరోజుల్లో అమలు చేసే అవకాశం
- ప్రత్యేక యాప్ రూపకల్పనలో విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్న ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులందరికీ ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఏఎస్) అమలు కానుంది. ఈ కొత్త విధానాన్ని వారం రోజుల్లో అమల్లోకి తేవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపకల్పన చేసే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. అయితే ప్రభుత్వ, పంచాయతీరాజ్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులందరికీ ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయనున్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వారి మొబైల్ ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. దాని ఆధారంగా హాజరును విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. అయితే ప్రతి పీరియెడ్‌కు కాకుండా మొదటి పీరియెడ్‌కే ప్రస్తుతానికి ఈ హాజరును వర్తింపచేయనున్నారు. భవిష్యత్తులో అన్ని పీరియెడ్లకు వర్తించే అవకాశమున్నది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నుంచి ప్రాణహాని

- 20 ఎకరాల భూమిపై కన్నేసిన ఎమ్మెల్యే
- న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం
- నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్యా తిరుపతి నాయక్ ఆరోపణ
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ న్యాయం చేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జనగామ జిల్లా, తరిగొప్పుల మండలం బొత్తలపర్రె గ్రామానికి చెందిన బాధితుడు, నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్యా తిరుపతి నాయక్, అతని భార్య మౌనిక అన్నారు. తమకు న్యాయం చేయాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. బొత్తలపర్రె గ్రామంలో సర్వే నెం.49లోని తమ 20 ఎకరాల వ్యవసాయ భూమిపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 30 ఏండ్ల కిందట భూమి అమ్ముకుని వెళ్లిన సమీప బంధువులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తనపై, తన కుటుంబంపై ఉసిగొల్పి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ 20 ఎకరాల భూమిని ఎమ్మెల్యే తన పలుకుబడితో అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రికార్డుల్లో తన భూమి కనిపించకుండా పోయిందన్నారు. ఈ విషయమై జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డిని కలువగా "దున్నే వాడిదే భూమి" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బెదిరింపులకు గురిచేశారని చెప్పారు. గతంలో తనపై మూడుసార్లు హత్యాయత్నం జరిగినట్టు చెప్పారు. వారం కిందట ఎమ్మెల్యే అనుచరులు తన వ్యవసాయ బావి దగ్గర మోటారు వైర్లు కట్ చేసి విద్యుత్ సరఫరా నిలిపేసి దాడికి పాల్పడ్డారన్నారు. తనపై, వృద్ధులైన తన తల్లిదండ్రులపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన తల్లిదండ్రులకు ఏం జరిగినా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బాధ్యత వహించాలని హెచ్చరించారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానన్నారు. ఈ విషయంపై త్వరలో మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసి.. అనంతరం గవర్నర్‌కు వినతిపత్రం సమర్పిస్తానని తిరుపతి నాయక్ తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని, లేకపోతే కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటామని కన్నీటి పర్యంతమయ్యారు.

ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు

- భయంతో ప్రయాణికుల పరుగులు
- మరమ్మతులు చేపట్టి, యథాతథంగా ప్రయాణం

నవతెలంగాణ-కురవి

సికింద్రాబాద్-విజయవాడ మీదుగా హౌరా వెళ్లే ఈస్ట్‌కోస్ట్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఉన్నట్టుండి పొగలు రావడంతో మరమ్మత్తులు చేయడంతో ప్రమాదం తప్పింది. ఈ రైతు మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం 12:45 నిమిషాల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలులో బ్రేక్ లైనర్స్ పట్టివేయడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును వెంటనే నిలిపివేశారు. ప్రయాణికులు భయంతో రైల్లోంచి దిగి పరుగులు తీశారు. కాగా, రైలులో సాంకేతిక లోపాలను సరి చేయడంతో యథాతథంగా రైలు వెళ్ళిపోయినట్టు స్టేషన్ గార్డు తెలిపారు.

సంపాదకీయం

వైఖరేంటి మహాశయా..?

జమిలీ ఎన్నికలు, ఇండియా పేరును, భారత్‌గా మార్చటం తదితర అంశాలతో కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజా సమస్యలను పూర్తిగా పక్కదోవ పట్టిస్తోంది. వాటికి సంబంధించి దూకుడుగా వ్యవహరిస్తూ దేశాన్ని, ప్రజలను ప్రతీరోజూ అయోమయానికి, గందరగోళానికి

> 'ఊరందరిదీ ఒక దారి... ఉలిపి కట్టెది మరో దారన్నట్టు' ఇప్పుడు జమిలి ఎన్నికలు, దేశ పేరు మార్పుపై సర్వత్రా చర్చ కొనసాగుతున్న తరుణంలోనూ బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నోరు మెదపక పోవటం గమనార్హం. పైగా వారి తర్వాత అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ కీలక పాత్ర పోషించే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడి స్థాయి వ్యక్తులు జమిలి మంచిదే... కానీ దానిపై లోతుగా చర్చ జరగాలంటూ ప్రకటించటం మరో వింత. ఇదే బీఆర్ఎస్ వైఖరిలోని డొల్లతనాన్ని తెలియజేస్తోంది.

గురిచేస్తోంది. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతం ద్వారా తయారు చేసిన కొంగొత్త ఇంజక్షన్లను, విషపుచుక్కలను ప్రజల మెదళ్లలోకి ఎక్కించటం ద్వారా వాటిని మరోసారి మొద్దుబార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. తద్వారా 2024 పార్లమెంటు ఎన్నికల్లో తేలిగ్గా గట్టేక్కేందుకు దారుణమైన దారులను కాషాయదళం సిద్ధం చేసుకుంటోంది. ఈ విషయాలన్నింటిపై యావత్ దేశం గళమెత్తుతోంది. బీజేపీని ఓడిచేందుకు 'ఇండియా' తన సర్వశక్తులనూ ఒడ్డుతోంది. కానీ దేశంలో సమూల మార్పులు రావాలంటూ పదే పదే చెప్పే బీఆర్ఎస్ వైఖరి మాత్రం ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం.

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల వరకూ... డీఎంకే నుంచి ఎన్సీపీ దాకా ముక్తకంఠంతో కమలనాథుల దుర్నీతిని ఎండగడుతున్నాయి. కానీ ఘనత వహించిన మన బీఆర్ఎస్ బాస్ మాత్రం 'గప్‌చుప్ సాంబారు బుడ్డీ...' అనుకుంటూ గమ్మున కూకుండి పోయారు. ఆ మధ్య మహారాష్ట్ర పర్యటనలో నేను అధికార ఎన్డీయే కూటమికి, ప్రతిపక్ష ఇండియా కూటమికి సమదూరం పాటిస్తానంటూ ఆయన నొక్కి వక్కాణించిన విషయం సర్వ జనులందరికీ ఎరుకే. ఈ రెంటికీ సమదూరం పాటిస్తానంటూ బీరాలు పలికిన గులాబీ అధినేత... క్రమక్రమంగా కమల దళానికి దగ్గరవుతున్నారనేది సుస్పష్టం. అయితే ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలు, ఓట్లు, సీట్లు, కేసులు, కమీషన్ల కక్కుర్తిలో బూర్జువా పార్టీలు తమ తమ సిద్ధాంతాలను, విధానాలను గాలికొదిలేసిన దృష్టాంతాలు కోకొల్లలు. అలా విధానాలు, వైఖరులకు తిలోదకాలివ్వటంలో గులాబీ పార్టీది అందెవేసిన చెయ్యి. కానీ



గతంలో ఫెడరల్ ఫ్రంట్ అనీ, ఇప్పుడు భారత రాష్ట్ర సమితి అంటూ బీరాలు పలుకుతూ... యావత్ దేశాన్నే మార్చేస్తానంటూ సవాళ్లు విసురుతున్న కారు పార్టీ, దాని సారు అత్యంత కీలకమైన సందర్భాల్లో తోక ముడుస్తుండటం విస్తుగొలిపే అంశం.

గతంలో పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ మొదలుకుని అనేక విషయాల్లో కేంద్రానికి మొట్టమొదటగా బీజేపీకి మద్దతిచ్చింది బీఆర్ఎస్సే. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిరం తదితర సందర్భాల్లో సైతం ఆ పార్టీ గోడమీది పిల్లి వాటాన్ని ప్రదర్శించిందే తప్ప తన వైఖరిని ఎక్కడా వెల్లడించలేదు. రైతు చట్టాల విషయంలో ఇదే తంతు నడిచింది. వాటిని వెనక్కు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యాన రాస్తారోకోలు, రహదారుల దిగ్బంధనాలను చేపట్టారు. ఆ తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అన్నదాతలతో ఆందోళన సాగిస్తానంటూ ప్రకటించిన అధినేత... ఆ తర్వాత ఆ సంగతే మరిచారు. ఆందోళన స్థానంలో బాధిత రైతు కుటుంబాలకు చెక్కులనివ్వటం ద్వారా తాను 'రైతు బాంధవుడి'ననే పేరు తెచ్చుకోవటం కోసం తెగ తాపత్రయపడ్డారు. దేశ శ్రేయస్సు, ప్రజలకు మంచి జరగాలన్న ఉద్దేశంతోనే 'పెద్ద నోట్ల రద్దు... జీఎస్టీకి జై కొట్టామంటూ చిన్న సారు కేటీఆర్ పలుమార్లు మీడియాకు సర్ది చెప్పుకొచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం అంటూ యావత్ భారతాన్నే కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ సర్కార్ తీరు తెన్నులు తెలిసి కూడా మొదట జై కొట్టటం... ఆ తర్వాత నాలుక్కరుచుకోవటం, అలా నటించడాన్ని గులాబీ పార్టీ బాగా ఒంటపట్టించుకున్నది.

'ఊరందరిదీ ఒక దారి... ఉలిపి కట్టెది మరో దారన్నట్టు' ఇప్పుడు జమిలి ఎన్నికలు, దేశ పేరు మార్పుపై సర్వత్రా చర్చ కొనసాగుతున్న తరుణంలోనూ బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నోరు మెదపక పోవటం గమనార్హం. పైగా వారి తర్వాత అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ కీలక పాత్ర పోషించే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడి స్థాయి వ్యక్తులు జమిలి మంచిదే... కానీ దానిపై లోతుగా చర్చ జరగాలంటూ ప్రకటించటం మరో వింత. ఇదే బీఆర్ఎస్ వైఖరిలోని డొల్లతనాన్ని తెలియజేస్తోంది. భారత రాష్ట్ర సమితి అని చెప్పుకుంటూ... ఆ పేరుతో దేశాన్ని ఉద్ధరిస్తానని తిరుగుతూ జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే అంశాలపట్ల, ప్రజలకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతున్న సమయాల్లో స్పందించకపోవటమంటే అది పరోక్షంగా ఢిల్లీలోని పాలకపక్షానికి సహకరించటమే. అంతిమంగా అది కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు, ఇక్కడి కోట్లాది మంది ప్రజలకు శాపమే... శరాఘాతమే. 'అందుకే ఓ మహాశయా...' మీ వైఖరేంటో తెలంగాణ ప్రజలకు ఇకనైనా జర చెప్పండి.

స్టాండ్ విత్ స్టాలిన్

> కుల దురహంకారులు నాడు నేడు కూడా తమ క్రూరత్వం కనపడకుండా ఉండటానికి ఈ సనాతన ధర్మం అనే పదాన్ని చాకచక్యంగా వాడుకుంటూనే ఉన్నారు. అందువలన ఈ చర్చ కొత్తది కాదు, తేడా ఏమంటే గతంతో పోల్చినప్పుడు ఈ మనువాద శక్తులు అనేక రెట్లు బలం పుంజుకున్నాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చాయి. అనేక ప్రభుత్వ సంస్థలని, పరిపాలన వ్యవస్థలని ఆక్రమించుకుంటున్నాయి. ఈ స్థితి నుంచి వారు చేసే దాడి బలంగా, విస్తారంగా ఉంటుంది. అందువలన ఈ శక్తులకు వ్యతిరేకంగా సామాజిక, లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ ఒక తాటి మీదకు రావాలి.

> హిందుత్వ శక్తుల దాడి తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు ప్రతి దాడి కూడా అన్ని పార్శ్వాలలో తీవ్రంగా ఉండాలి. అందుకు కావలసినంత సాహిత్యం, సమాచారం, సాంకేతిక పరిజ్ఞానం మన కున్నాయి. బీజేపీ ముందుకు తెస్తున్న అనేక వాదనలను, చరిత్ర వక్రీకరణను అనేక మంది మేధావులు పూర్వపక్షం చేస్తున్నారు. అన్నింటినీ మించి కుల దురభిమానాన్ని భరించలేని జనం వున్నారు. అందువలన హిందూత్వ శక్తుల విషప్రచారాన్ని స్టాలిన్ వంటి వారే కాదు, ప్రతి భారతీయుడు నిలబడేటట్లు చేయాల్సిన బాధ్యత వామపక్ష ప్రజాతంత్రశక్తుల మీద వుంటుంది.

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు, ఆ రాష్ట్ర మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే లేపాయి. సాంఘిక మాధ్యమాన్ని ఊపేస్తున్నాయి. హిందుత్వశక్తులు, వీరందరి రాజకీయ ముఖమైన బీజేపీ దాని నాయకులు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. అనేక లౌకిక పార్టీలు, లౌకిక మేధావులు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు ఆయన వాదనలను బలపరుస్తుంటే, మరికొందరు స్టాలిన్ వ్యాఖ్యలు ఇప్పుడిప్పుడే బీజేపీకి వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో కూడుతున్న ఇండియా కూటమిపైకి దాడి చేసే అవకాశం బీజేపీకి ఇచ్చినట్లు అయిందని బాధ వ్యక్తం చేస్తున్నారు. నిజానికి స్టాలిన్ అన్న మాటలు కొత్తవేమీ కాదు. గతంలో అనేక మంది తత్వవేత్తలు, సామాజిక ఉద్యమ కారులు పదేపదే చెప్పిన విషయాల్నే ఆయన చెప్పారు. తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దోమలు, డెంగ్యూ, మలేరియా లేక కరోనా వైరస్ వంటి వాటిని తుడిచిపెట్టినట్లుగానే సనాతన ధర్మాన్ని కూడా తుడిచి పెట్టాలని, కేవలం వ్యతిరేకిస్తే సరిపోదని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ సోషల్ మీడియా దాడి ప్రారంభించింది. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా, జెపీ నడ్డా స్థాయి నాయకులు స్టాలిన్ మీద, ఆయన పార్టీ అయిన డీఎంకే మీద, దాని భాగస్వామ్యపక్షమైన కాంగ్రెస్ మీద, వీరందరూ కలిసి నిర్మిస్తున్న ఇండియా కూటమి మీద తీవ్రమైన ఆక్రోషం వెలిబుచ్చారు. ఇండియా కూటమిని ఎలా ఎదుర్కోవాలి అని మల్లగుల్లాలు పడుతున్న బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ హిందుత్వశక్తులు ఈ అంశాన్ని వినియోగించుకోవాలని ఆరాటపడుతున్నాయి.



ఆర్. రఘు
9490098422

ఇది అనాదిగా ఉన్న చర్చ

హిందూమతానికి తొలి రూపమైన బ్రాహ్మణ, వైదిక మతాలపైన గౌతమ బుద్ధుడు మూడువేల సంవత్సరాల క్రితమే ఈ పోరాటం ప్రారంభించాడు. బ్రాహ్మణ మత సిద్ధాంతాన్ని చార్వాకులు, లోకాయతులు, సాంఖ్యులు ఇటువంటి అనేకమంది తాత్వికులు తీవ్రంగా వ్యతిరేకించారు. వీరందరినీ భౌతికంగా అణిచివేస్తూ వారి అమూల్యమైన సాహిత్యాన్ని ధ్వంసం చేస్తున్న క్రమంలో హిందూ మతం అనేది రూపం తీసుకుంది. హిందూమతానికి కుల వ్యవస్థకు విడదీయరాని సంబంధం ఉంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధంపై బ్రాహ్మణాధిక్యతను ప్రేరేపించే హిందూ మతం సాగించిన ప్రతీఘాత విప్లవం నుండే పురాతన సమాజాన్ని అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నాడు. ఈ వాదనతో ప్రముఖ మార్క్సిస్టు చరిత్రకారులు రొమిల్లా థాపర్, డిఎన్ ఝా, జైస్వాల్ వంటి వారు ఏకీభవిస్తున్నారు. క్రీస్తు శకం 14వ శతాబ్దం నుండి ఈ బ్రాహ్మణాధిక్య సమాజం సృష్టిస్తున్న మతాధిక్యవాదంపై మరోసారి కెరటంలా వ్యతిరేకత పెల్లుబుకింది. యోగివేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వారు మన రాష్ట్రంలో, బసవన్న వంటి వారు కర్నాటకలో, రవిదాసు, గురునానక్ వంటి వారు పంజాబ్ ప్రాంతంలో, ఆ తరువాత కేరళలో నారాయణ గురు వంటి వారు కులవ్యవస్థ మీద, దానికి అండగా నిలిచే హిందూ మత భావజాలం పైన పోరాడారు. గురునానక్ కొత్తగా సిక్కు మతాన్ని ప్రారంభించాడు. వీరందరి పోరాటంలో మనకి కనపడేది సనాతన ధర్మాన్ని తెగనాడటమే. ఆ తరువాత 19, 20 శతాబ్దాలలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో మరల మరో కెరటంలా సాంఘిక ఉద్యమాలు వెలువత్తాయి. మహారాష్ట్రలో జ్యోతిబాపూలే, తమిళనాడులో పెరియార్ రామస్వామి, ఆంధ్ర రాష్ట్రంలో త్రిపురనేని రామస్వామి చౌదరి వంటి వారు అనేకమంది కుల వ్యవస్థ పైన, అందుకు ప్రతిరూపంగా ఉన్న బ్రాహ్మణాధిక్యతపైన బలమైన ఉద్యమాలు నడిపారు. కేరళలో అయ్యంకాళి, దేశవ్యాప్తంగా చూసినప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లాంటి వాళ్ళు కుల వ్యవస్థను నిర్మూలించడానికి చేసిన కృషి మన గమనంలో ఉండాలి. క్రీస్తుపూర్వమైనా, మధ్య యుగాలలోనైనా, ఆధునిక కాలంలోనైనా భారత తాత్విక చింతనలో ప్రధాన ఘర్షణ ఈ బ్రాహ్మణాధిక్య మనువాదానికి, నిమ్నజాతుల (శూద్రులు, అతిశూద్రులు) అభ్యున్నతి కోసం నిలబడ్డ తత్వవేత్తలు, సామాజిక ఉద్యమకారుల మధ్యే. కుల దురహంకారులు నాడు నేడు కూడా తమ క్రూరత్వం కనపడకుండా ఉండటానికి ఈ సనాతన ధర్మమనే పదాన్ని చాకచక్యంగా వాడుకుంటూనే ఉన్నారు. అందువలన ఈ చర్చ కొత్తది కాదు, తేడా ఏమంటే గతంతో పోల్చినప్పుడు ఈ మనువాద శక్తులు అనేక రెట్లు బలం పుంజుకున్నాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చాయి. అనేక ప్రభుత్వ సంస్థలని, పరిపాలన వ్యవస్థలని ఆక్రమించుకుంటున్నాయి. ఈ స్థితి నుంచి వారు చేసే దాడి బలంగా, విస్తారంగా ఉంటుంది. అందువలన ఈ శక్తులకు వ్యతిరేకంగా సామాజిక, లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ ఒక తాటి మీదకు రావాలి.

హిందుత్వ సిద్ధాంతానికి ఆయువుపట్టు కులమే

అనాదిగా భారతదేశంలో ఉన్నవి హిందూ పురాణాలు, హిందు ఉపనిషత్తులు, హిందూ ధర్మ శాస్త్రాలు తప్ప కుల సాహిత్యం కనపడదు. ఈ హిందూ శాస్త్రాలన్నింటా కుల వ్యవస్థ ప్రస్తావన స్పష్టంగా ఉంటుంది. మనుస్మృతిలో అయితే అచ్చంగా కుల వ్యవస్థ గురించి ప్రస్తావన ఉంటుంది. హిందూత్వ సిద్ధాంతకారులు ఎవరూ మనుస్మృతిని వ్యతిరేకించరు, అడపాదడపా కుల వివక్ష గురించి, అంటరానితనం గురించి మాట్లాడినా మొత్తంగా చూసినప్పుడు. వారికి మనుస్మృతితో విభేదాలు ఉండవు. మనుస్మృతిలో శూద్రుల గురించి, స్త్రీల గురించి ఎంత అమానుషంగా వివరణ ఉంటుందో చూస్తే మన పోరాటం ఎక్కడ మొదలెట్టాలి. దాని దాడి ఎటు ఉండాలి అనేది అర్థమవుతుంది. "న: శూద్రమతి దద్యత్" అంటే శూద్రులకు (శ్రామికులు) విద్య అందించకూడదు. "స్త్రీ హి మూల దూషణం" అంటే అన్ని పాపాలకి స్త్రీయే కారణం. "న: స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అంటే స్త్రీలకు స్వేచ్ఛ ఉండకూడదు. ఇటువంటివి కోకోల్లలుగా కనపడతాయి. ఇవి క్రీస్తు పూర్వం నాటి వాదనలు. నేటి ఆర్ఎస్ఎస్ హిందుత్వ శక్తులు ఈ మనువాద సిద్ధాంతాన్నే నెత్తికెత్తుకున్నాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దాడి తీవ్రంగా పెంచారు. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పాఠ్యాంశాలని మార్చేస్తున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో బిఎస్సీ నర్సింగ్ కోర్సులో బి.కే. ఇంద్రాణి అనే ఆమె రాసిన పుస్తకాన్ని పాఠ్యాంశంగా పెట్టారు. అందులో వరకట్నం ఇవ్వటం వలన తల్లిదండ్రుల ఆస్తిలో కూతురికి వాటా దొరుకుతుందని, అంద వికారంగా ఉన్న అమ్మాయిలకి ఈ వరకట్నం లేకపోతే పెళ్లిళ్లు అయ్యేవి కావని ఉంది. ఇక అశాస్త్రీయ భావజాలాన్ని... ఆవు మూత్రంలో ఔషధాలు ఉన్నాయని, ఆవు పాలలో బంగారం ఉందని, ఇప్పుడు సైన్సు సాధిస్తున్న విజయాలన్నీ వేల సంవత్సరాల క్రితమే మన రుషులు సాధించేశారని... ఇలాంటి కల్పితాలను బహిరంగంగానే చాటుతున్నారు. ఇంత పచ్చిగా కుల వ్యవస్థని, కులాధిపత్యాన్ని, కుల దురహంకారాన్ని, అశాస్త్రీయతను మతతత్వ శక్తులు పెంచిపోషిస్తుంటే, వాటికి బీజేపీ సర్కార్లు అండదండలిస్తుంటే, ఈ దాడిని తిప్పి కొట్టకపోతే భారతదేశ మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుంది.

తాడోపేడో తేల్చుకోవాలి

ఓ పక్క బీజేపీ ప్రమాదాన్ని చెబుతూనే మరోపక్క దానికి ప్రాణవాయువు అయిన హిందుత్వ సిద్ధాంత ప్రచార ప్రమాదాన్ని విస్మరిస్తే తీవ్ర నష్టం జరుగుతుంది. బీజేపీని ఎన్నికల్లో ఓడించడమే కాదు, విషపూరితమైన, అభివృద్ధి నిరోధకమైన, అసమానతలకు పుట్టినిల్లు అయిన హిందుత్వ సిద్ధాంతాన్ని తిప్పికొట్టాలి. వేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఈ ఘర్షణ నేడు తారాస్థాయికి చేరుకుంది. ఒకనాడు బ్రాహ్మణాధిక్యతను, కుల వివక్షను ఎదుర్కోవడానికి బలం సరిపోని కబీర్ "ఓ దేవా మనుషుల్లో కొందరిని ఉన్నతులుగా, కొందరిని హీనులుగా పుట్టించిన వాడివి నువ్వు దేవుడెట్లా అవుతావు" అని దేవుడి పేరు మీదుగా భయంకరమైన ఈ సాంఘిక సమస్యని సమాజం ముందుంచారు. మన వేమన కూడా "పెయ్య తినెడి కాకి పితురుడెట్లాయెరా" అని తీవ్రంగా ప్రశ్నించాడు. కేరళలో నారాయణ గురు కూడా శివాలయం కట్టినప్పుడు అగ్రకులాలు దాడికి వస్తే "ఈ గుడిలో ఉన్నది శూద్ర శివుడు లెండి" అని వాళ్ళని వెనక్కి కొట్టాడు. మన దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి. మనం ఈరోజు 21వ శతాబ్దంలో ఉన్నాము. హిందుత్వ శక్తులు ఎంత బలపడ్డా, ప్రతిగా లౌకికశక్తులు, ప్రగతిశీలశక్తులు, ప్రజాతంత్రవాదులు, దేశభక్తుల సంఖ్య కూడా వాటితో పోల్చినప్పుడు అనేక రెట్లు పెరిగింది. చంద్రయాన్‌కి ముందు పూజలు చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు ఉన్నా, మరో పక్క చంద్రుని మీద మన వాడుకాలు పెట్టాడు. అక్కడ చంద్రుని భార్య తార కనబడలేదు. చంద్రుని మింగేసే రాహుకేతువులు కనబడలేదని, మతతత్వ వాదుల్ని ఎద్దేవా చేసే సామాన్య జనం కూడా ఉన్నారు. ఇప్పటికే మన దేశంలోని సాధారణ జనంలో అత్యధిక భాగం, అందులో ముఖ్యంగా హిందువులుగా చెప్పబడే వారిలో 80శాతం పైగా లౌకికవాదులు. మతసామరస్యాన్ని కోరుకునేవారు. కుల వివక్షతను ద్వేషించేవారు. సరిగ్గా ఈ పరిస్థితే బీజేపీ ఎదుగుదలకి ఒక అవరోధం, దీన్ని అధిగమించడానికి కుల వివక్షని, కుల అంతరాలని, కుల దురహంకారాన్ని ప్రస్తావించకుండా మనమందరం హిందువులం కాబట్టి మన ప్రధాన శత్రువు అయిన ముస్లింలు, క్రైస్తవులు తదితర మతస్తులను ఎదుర్కొందాం రండి అంటున్నది. "హిందువుగా జీవించు - హిందువుగా గర్వించు" అన్న నినాదాన్ని అందుకే ముందుకు తెచ్చారు. కానీ దేశంలో ప్రతిరోజు ఎక్కడో అక్కడ మైనారిటీల మీదే కాదు, దళితులు, గిరిజనులు, మహిళల మీద కూడా పైశాచిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ దాడులు చేస్తున్న వారిని బీజేపీ వారు వెనకేసుకు వస్తూనే ఉన్నారు. అందువలన హిందుత్వ సిద్ధాంతాన్ని హిందూ ముస్లింల మధ్య ఘర్షణ సిద్ధాంతంగా, ముస్లింలను, క్రైస్తవులను అణిచివేసి హిందూ రాజ్యస్థాపన చేయడమే వారి ఏకైక లక్ష్యంగా చూడరాదు. హిందూ రాజ్యమంటే పురాతన కాలంలో వాళ్ళ గొప్పగా చెప్పే చాతుర్వర్ణ వ్యవస్థ, దాన్ని బలపర్చే మనువాదం, దాన్ని నిలబెట్టే రాచరిక తరహా పాలన దాని లక్ష్యం. అందుకు వారి దాడి నేడు. ప్రత్యక్షంగా భారత లౌకిక రాజ్యాంగం పైన ఎక్కుపెట్టారు.

ఈ నేపథ్యంలో హిందుత్వ శక్తులపై పోరాటం బలంగా సాగాలి. వాటితో పోలిస్తే నేడు దళిత ఉద్యమం, గిరిజనుల ఐక్యత, మహిళా ఉద్యమాలు, వీరందరికీ ఏదో ఒక మేరకు అండదండలిచ్చే లౌకికశక్తులు విడివిడిగా అయినప్పటికీ బలపడ్డాయి. అలాగే వీరందరినీ కూడదీసే కార్మిక, కర్షక, ఉద్యోగుల ఉద్యమాలు, పోరాటాలు పెరుగుతున్నాయి. వీటికి తోడు బీజేపీని ఓడించాలి అన్న శక్తులు ఒక దగ్గరకు వస్తున్నాయి. ఇవన్నీ అణగారిన ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులను ఉపయోగించుకోవాలి. ఏ మాట అన్నా అది బీజేపీకి, హిందుత్వ శక్తులకి ఉపయోగపడుతుందే మోనన్న భయం అర్థరహితం. హిందూత్వ శక్తుల దాడి తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు ప్రతిదాడి కూడా అన్ని పార్శ్వాలలో తీవ్రంగా ఉండాలి. అందుకు కావలసినంత సాహిత్యం, సమాచారం, సాంకేతిక పరిజ్ఞానం మనకున్నాయి. బీజేపీ ముందుకు తెస్తున్న అనేక వాదనలను, చరిత్ర వక్రీకరణలను అనేకమంది మేధావులు పూర్వపక్షం చేస్తున్నారు. అన్నింటినీ మించి కుల దురభిమానాన్ని భరించలేని జనం వున్నారు. అందువలన హిందూత్వ శక్తుల విషప్రచారాన్ని స్టాలిన్ వంటి వారే కాదు, ప్రతి భారతీయుడు నిలబడేటట్లు చేయాల్సిన బాధ్యత వామపక్ష ప్రజాతంత్రశక్తుల మీద వుంటుంది.



'జమిలి' సాధ్యమేనా?

దేశంలో జమిలి ఎన్నికల సంకేతం మరోసారి బలంగా తెరపైకి వచ్చింది. అకస్మాత్తుగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రకటన, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై కమిటీ వేశారన్న సమాచారంతో. ఎక్కడ చూసినా ఇదే విషయంపై చర్చ సాగుతోంది. దేశంలో సాధారణంగా ఒక్కో రాష్ట్రానికి, ఒక్కోసారి ఎన్నికలు జరుగుతుంటాయి. వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు, పార్లమెంటుకు వేర్వేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ పద్ధతి మార్చాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు జరగాలని కోరుకుంటోంది. కేంద్రం తీసుకొస్తున్న ఈ విధానం, ఈ ప్రకటన వెనుకేదో? రాజకీయ కోణం ఉందనేది విశ్లేషకుల మాట.

రోజురోజుకూ విపక్షాల మధ్య ఐక్యత పెరుగుతుంటే బీజేపీ ఆందోళన పడుతున్నది మాత్రం వాస్తవం. ఇప్పుడు జమిలి ఎన్నికలు మీద కేంద్రం ఈ అనూహ్య పరిణామాల వెనక ఆంతర్యమేంటి? కేంద్ర హఠాత్తుగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపాలని నిర్ణయించటం వెనుక ఉద్దేశం? ఏమై ఉండొచ్చనేది సర్వత్రా చర్చ జరుగుతున్నది. జమిలి లేదా మినీ జమిలి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఎంత వరకు ఉంది? ఆ ప్రభావం రాష్ట్రాలపై ఎలా ఉండొచ్చు? అధికార బీజేపీకి ఇది లాభమా... నష్టమా? విపక్షాలు దీనికి ఎంత వరకు సన్నద్ధంగా ఉన్నాయి? అనేది భవిష్యత్తులో జరిగే ఎన్నికల ప్రభావం ఎంతమేరకు ఉంటుందో చూడాల్సి ఉంది. అయితే ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేయాలంటే కేంద్రానికి ఆరు అంశాలు సవాలుగా ఉన్నాయి. దీనికోసం రాజ్యాంగంలోని అధికరణల్ని మార్చాల్సి ఉంటుంది. అవి 1.పార్లమెంట్ పదవీ కాలాన్ని నిర్వచించే ఆర్టికల్ 83, 2.పార్లమెంటును రద్దు చేసే ఆర్టికల్ 85, 3.అసెంబ్లీ పదవీ కాలాన్ని నిర్వచించే ఆర్టికల్ 172, 4.రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు చేసే ఆర్టికల్ 174, 5.రాష్ట్రపతి పాలన విధించే ఆర్టికల్ 356, 6.పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరాలి. ఇలాంటి కీలక అధికరణాల్ని సవరిస్తేనే జమిలి ఎన్నికలు సాధ్యమవుతాయి.

ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, పార్టీల అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ అధికరణల్ని మార్చే విషయంలో రాజ్యాంగం ఏ మేరకు అనుమతిస్తుంది అనే విషయంలోనూ నిపుణుల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశానికి పార్లమెంటు ఎన్నికలు 2019లో జరిగాయి. ఆ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచలప్రదేశ్, ఒడిషా, సిక్కిం రాష్ట్రాలకూ, ఆ తర్వాత మళ్లీ హరియాణా, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలు, 2021లో పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లలో జరిగాయి. ఇదేవిధంగా దేశంలో ప్రతియేటా ఎక్కడో ఓచోట ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. అలాకాకుండా దేశమంతా ఒకేసారి పార్లమెంటు, అసెంబ్లీలకు ఎన్నికలు జరిగిపోతే మళ్లీ అయిదేండ్ల పాటు అన్ని రకాలుగా దేశపాలన నిధానంగా నిబ్బరంగా సాగిపోవచ్చనేది కేంద్రం వాదన. ఉదాహరణకి 2024 నాటికి దేశమంతా జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే 2021, 2022, 2023లలో అప్పుడప్పుడే జరిగిన ఎన్నికలతో అధికారాన్ని చేపట్టి పాలన సాగిస్తున్న రాష్ట్రాల ప్రభుత్వాలను రద్దుచేసి అందరితో కలిపి ఎన్నికలు పెడతామంటే ఎవరు ఒప్పుకుంటారు? ఇది సాధ్యమేనా? అందరినీ ఒప్పించి అవసరమయిన రాజ్యాంగ సవరణ చేయడం చాలా క్లిష్టమయిన వ్యవహారం. ఆచరణలో ఎన్నో అడ్డంకులుంటాయి. జమిలి ఎన్నికలు అన్నది ఒక నినాదంగా చెప్పుకోవడానికి ఉపయోగపడుతుందే తప్ప ఆచరణలో అసాధ్యమని నిపుణులు ఎంతగా చెప్పినా మోడీ పట్టించుకోవడం లేదు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. అంటూ ఆకర్షణీయమైన స్లోగన్ ఇస్తూ... వచ్చారు. జమిలి సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి కమిటీలు వేశారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ విషయంలో రాజకీయ పార్టీలతో ఒకటికి రెండుసార్లు సమావేశమైంది. దీంతో దేశంలో జమిలి ఎన్నికల దిశగా పెద్ద ఎత్తున కసరత్తు కూడా జరుగుతోందన్న కేంద్రం గొప్పలకు పోతోంది. ఇంత హడావుడి చేసిన తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యమని కేంద్రం గతంలోనే గ్రహించింది. మళ్లీ ఇప్పుడు ఈ అంశాన్ని తెరపైకి తెస్తోంది. అయితే ఇది బీజేపీ ఒక అస్త్రంగా ఉపయోగిస్తోంది తప్ప ఇది సాధ్యమయ్యే పనికాదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఈ నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల వరకు ఆగాల్సిందే.

- తీగల అశోక్ కుమార్, 7989114086

ప్రజాకళలకు ప్రాణం ప్రజాస్వామ్యం

కళ స్వేచ్ఛను కోరుకుంటుంది. దుర్మార్గాన్ని, దౌర్జన్యాన్ని ధిక్కరిస్తుంది. కళ స్వభావమే అంత. అందుకే చీకటిలో పాటలు ఉంటాయా..? అంటే చీకటిని చీల్చేందుకే పాట పుట్టిందని జర్మన్ కవి బ్రెక్ట్ జవాబిస్తాడు. జానపద కళలు అనాదిగా ఈ స్వభావం నుండే జనపదాల నుండి జనం మధ్యన అసంఖ్యాకంగా పుట్టుకొచ్చాయి. పుట్టు కొస్తాయి కూడా ఇక ముందు. మార్క్సిజం - లెనినిజం సైద్ధాంతిక భూమికపై చారిత్రక భౌతికవాదం ఆవిష్కృతమైనాక, కళ పుట్టుక - పరిణామం కూడా ఓ శాస్త్రీయ సిద్ధాంతంగా అవగతమైంది. ఇప్పుడు ఈ అవగాహన జగద్విదితం. అనుసరణీయం. కళ పూర్వజన్మ సుకృతం, కళ దైవదత్తం అనే అశాస్త్రీయ భావాలకు కాలం చెల్లింది. వర్గ దోపిడీ సమాజంలో కళ కూడా అనివార్యంగా రెండుగా చీలిపోతుంది. దోపిడీ వ్యవస్థను బలపరిచేది ఒకటైతే, ప్రజా విముక్తికై పాటుపడేది మరొకటి.ఒకనాటి ఫ్యూడల్ వ్యవస్థలో ప్రభువుల ఆస్థాన అంతఃపురాలకు, ఉన్నత వర్గాల రాచకేళీ విలాసాలకు ఓ కళ పరిమితమైతే, జనావాసాలకు, జానపథాలకు జానపద కళ రంగభూమైంది.



కె. శాంతారావు
9959745723

20వ శతాబ్దం సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థల దశలో ప్రపంచం రెండు ప్రపంచ యుద్ధాలను చవి చూసింది. 1914-19 మొదటి ప్రపంచ యుద్ధం.1939-44 రెండవ ప్రపంచ యుద్ధం.ఈ రెండవ ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది ప్రజానీకం బలైపోయారు. నాజీ నరహంతక హిట్లర్ ఫాసిస్ట్ యుద్ధోన్మాదికి ఒక సోవియట్ దేశంలోనే రెండుకోట్ల మందికి పైగా ప్రజలు పాతులయ్యారు. 1945 ఆగస్టు 6, 9 తేదీలలో అమెరికన్ సామ్రాజ్యవాదం అమానుషంగా వేసిన అణుబాంబులను జపాన్ నగరాలు హీరోషిమా, నాగసాకే ప్రజలు లక్షలాది మంది నేలకొరిగారు. ఆ విష పదార్థాల ప్రభావంతో అక్కడి ప్రజలు బాధలనుభవిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో విశ్వశాంతి కాంక్ష ఎల్లెడలా పరుచుకున్నది. తిండి, బట్ట, వసతి వంటి కనీస అవసరాలతో పాటు శాంతి - సామరస్యం కూడా ఓ ప్రాథమిక అవసరంగా తీసుకు వచ్చింది. దేశాధినేతలు ఎవరైనా సరే శాంతికోసం చిత్తశుద్ధితో కృషిచేయాలనే డిమాండ్ ప్రజా హృదయాల్లో పెల్లుబికింది. ఈ క్రమంలోనే మానవుడే నా సందేశం అని, శాంతి-సమభావం - సమిష్టి క్షేమం ఆధునిక యుగధర్మాలని మహాకవి శ్రీశ్రీ వంటివారు ఉద్ఘాటించారు.

భౌతికంగా మనిషి సుఖ దుఃఖాలకు, కష్టనష్టాలకు మనిషే కారకుడు తప్ప దేవుడు కాదని మార్క్సిజం తేల్చి చెప్పింది. దేవుని పేరిట (ఇన్ ది నేమ్ ఆఫ్ గాడ్) చరిత్రలో జరిగిన, జరుగుతున్న ఘోరకృత్యాలకు, ఊచకోతలకు ఉన్మాదపూరితుడైన మృగంలాంటి మనిషేనని విశదపరిచింది. ఈ సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల దోపిడీ మార్కెట్‌ల కోసమే యుద్ధాలు జరుగుతాయని వివరించింది. అయితే ఈ దుర్మార్గాలను ఎప్పటికైనా ప్రజలు సంఘటితంగా సమరశీల పోరాటాలతో తిప్పికొడతారని తెలిపింది. అదో చారిత్రక విశ్వాసంగా దార్శనికతతో ప్రకటిస్తూ 'ప్రజలే చరిత్ర నిర్మాతలు' అన్న సత్యాన్ని చాటి చెబుతుంది.ఈ సిద్ధాంతిక భూమికను అందిపుచ్చుకున్న ఎందరో ప్రజా కళాకారులు అద్భుతమైన సాహితీ కళాకృతులను సృష్టించారు. ఆ విప్లవ భావ చైతన్యాన్ని రంగరించి తమ కృతుల్లో నింపడమేగాక, ప్రజల్ని అలా వర్గభావ చైతన్యులను గావించేందుకు అహరహం శ్రమించారు. ప్రాణాలను జీవితాలను ధారపోసారు. ఈ మార్గంలో ఎన్నో జానపద కళలు ప్రజా కళాకారులుగా రూపాంతరం చెందాయి. ఎందరో ప్రజా కళాకారులు తమ జీవితాలను కళలకే అంకితం చేసారు. అలాంటి వారిలో డాక్టర్ గరికపాటి రాజారావు తెలుగునాట ముందు పీటన నిలుస్తారు.



ప్రజా కళాతపస్విగా, ప్రజా రంగస్థల ప్రయోక్తగా డాక్టర్ రాజారావు గణతికెక్కడం, ఈ మార్గాన పయనించడం వల్లనే సాధ్యమైందని రాజారావు సహచరులు కాకరాలు వక్కాణిస్తారు. కళారూపం ఏదైనా, రచయిత ఎవరైనా ప్రదర్శనకు ప్రాణం ప్రయోక్త. ప్రాణం ఎక్కడ ఉంటుంది? అణువణువున ఉంటుంది. దాని ఉనికి గుర్తు ఊపిరి. అది స్పర్శతో అనుభూతమవుతుంది. కానీ కంటికి కనిపించదు. ప్రదర్శనకు ప్రాణమైన ప్రయోక్త కూడా అంతే. ఆ చారిత్రక నేపథ్యంలో జన్మించిన రాజారావు ఆ విధంగా ప్రజా కళారంగంలో ఎనలేని కృషి చేసారు. ఎన్నెన్నో ప్రయోగాలకు ఒరవడి దిద్దారు. హిట్లర్ బాగోతంలో ఎర్ర సైనికునిగా, మా భూమి, సీతారామరాజు వంటి సాంఘిక చారిత్రక నాటకాల దిగ్దర్శకునిగా, 'పుట్టిల్లు' సినిమాకు చిత్ర దర్శకునిగా డాక్టర్ రాజారావు కృషి అనుపమానం.

ప్రతి ప్రజా కళాకారునికి నాలుగు లక్షణాలు మెండుగా ఉండాలి. 1. వేదన, వర్గ సమాజంలో బాధితుల వేదనతో కళాకారుడు మమేకం కావాలి. సహానుభూతి (ఎంపథీ) చెందాలి. 2. శోధన - బాధితుల సమస్య పరిష్కారానికి ఓ కళాకారునిగా తాను ఏం చేయగలనో శోధించుకుని ఆ దిశగా అడుగేయాలి. రాసేవారు రాయాలి. పాడేవారు పాడాలి, ఆడేవారు ఆడాలి, ఆ రాత, ఆట, పాట, మాట నవ్యంగా, నాణ్యంగా ఉండాలి. అందుకు సాధన అవసరం. 3. సాధన - ఆ నిత్య సాధనలోనే కళా నైపుణ్యం పెరుగుతుంది. ఆ రూపానికి ఆకర్షణా శక్తి అబ్బుతుంది. ప్రజల కోసం కఠోర దీక్షతో ఈ సాధన చేయాల్సిందే, మినహాయింపు లేదు. 4. ప్రదర్శన - సాధన తర్వాత మాత్రమే ప్రజల్లో ప్రదర్శనకు వెళ్ళాలి. అలా చిత్తశుద్ధితో ప్రదర్శనలకు వెళ్ళినప్పుడు ప్రజలు ఆ కళారూపాలకు బ్రహ్మరథం పడతారు. ఆ కళారూపం ప్రజలను కదిలించే ఓ చైతన్య స్వరూపంగా మారుతుంది. ప్రజా కళాకారులకు ఇది అనుభవ సత్యమే.

డాక్టర్ రాజారావు ఈ నాలుగు లక్షణాలను పుణికిపుచ్చుకుని ఆదర్శప్రాయంగా నిలిచాడు. ప్రదర్శన నిర్మాణ బాధ్యతంతా ప్రయోక్తది. తెరముందుకంటే తెరవెనుక కృషి అధికం. కార్యక్రమ లేదా కర్తవ్య పథనిర్దేశకుడు అతనే. ఆఖరికి నిరాకార నిరంజనుడుగా మిగిలిపోకతప్పదు. ఆ విధంగా కనిపించని కళా ప్రవక్త ఈ ప్రయోక్త. డాక్టర్ రాజారావు ఈ కారణాన కేవలం ఓ కళాకారుడిగా మాత్రమేగాక ఓ సాంస్కృతిక కార్యకర్తగా (కల్చరల్ ఆర్గనైజర్‌గా) ప్రజాకళకు బాటలు వేసాడు. 1943లో బొంబాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలు జరుగుతున్న తరుణంలోనే ఆలిండియా పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ - ఇప్టా ప్రథమ మహాసభలు జరిగాయి. ఆ మహాసభలు ద్విముఖ లక్ష్యాన్ని ప్రకటించాయి. 1. ఫాసిస్టు ప్రమాదాన్ని ప్రతిఘటించడం 2. అంతర్జాతీయ శ్రామిక వర్గ దృక్పథాన్ని కలిగి ఉండటం. ఇప్టా కేంద్ర కమిటికి ఆంధ్రప్రాంతం నుండి కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాజారావు ఆ లక్ష్య సాధనకు అహర్నిశలూ శ్రమించాడు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. 1963 సెప్టెంబర్8న అస్వస్థతతో అస్తమించాడు.

'రాజారావు ఓ ఉద్యమం నుండి పుట్టాడు. అందులో నాటకరంగం ఒకటి. రాజారావు ప్రజానటుడు. ప్రజా నాటకాలు నాటకరంగంలో తెచ్చిన పరిణామం విప్లవ పరిణామం అనడానికి ఎలాంటి సందేహం లేదు. ప్రసిద్ధి నాటకాలు అన్ని ప్రజా నాటకాలు కావు. గొప్ప నటులని చెప్పుకునే మహానటులందరూ ప్రజానటులు కారు. ప్రజా నాటకాలు ఎలా ప్రదర్శించినా జనం చూసి ఉండేవారే కానీ, వాటిలో నాటక శిల్పం, నటనా శిల్పం ఉన్నతంగా ఉంచ డానికి రాజారావు చేసిన కృషి, పడిన శ్రమ మరువరానిది. అతను నాటక కళకి ఉద్యమానికి సమన్వయం సాధించ డానికి తన బుద్ధి నిర్దాక్షిణ్యంగా ధారపోసాడు' అని కొడవటిగంటి కుటుంబరావు కొనియాడుతూ నివాళులర్పించారు.

ప్రస్తుతం మనదేశంలో అటు ఫాసిస్టు శక్తులు ఇటు కార్పొరేట్ శక్తులు జమిలిగా దాడిచేస్తూ కష్టజీవులు ఇటు కార్పొరేట్ శక్తులు జమిలిగా దాడిచేస్తూ కష్టజీవుల హక్కులను, జీవితాలను కాలరాస్తుంటే, రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేస్తూ నియంతృత్వం వైపు అడుగిడుతుంటే ప్రజా కళాకారులు డాక్టర్ రాజారావు మార్గంలో పనిచేయడమే ఏకైక శిరోధార్యం.

(సెప్టెంబరు 8 గరికపాటి రాజారావు 60వ వర్ధంతి)

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- అధికారుల బెదిరింపు చర్యలు మానుకోవాలి :

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ-ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఉద్యోగులపై బెదిరింపు చర్యలను అధికారులు మానుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె సునీత, ఎం సాయీశ్వరి, పి జయలక్ష్మి, ఎన్ కరుణకుమారి, కోశాధికారి పి మంగ, ఉప ప్రధాన కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతనెల 18న అంగన్‌వాడీ సంఘాలతో మంత్రి చర్చలు జరిపారనీ, అనేక అంశాలపై నిర్దిష్టంగా హామీలిచ్చారని గుర్తు చేశారు. దాని ప్రకారం సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు.

గతనెల 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్లను సగం తగ్గించి టీచర్లకు రూ.లక్ష, హెల్పర్లకు రూ.50 వేలు ప్రకటించారని వివరించారు. మిగిలిన వేతనాల పెంపు, ఇతర అంశాలను పరిష్కరించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వమే చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. దీంతో గత్యంతరం లేక అంగన్‌వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారని వివరించారు. ప్రభుత్వం అనుసరించిన విధానమే సమ్మెలోకి వెళ్లడానికి దారితీసిందని తెలిపారు. ఆ మోసాన్ని పక్కనపెట్టి చట్టబద్ధంగా, న్యాయంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపైన ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ ఉద్యోగులపైన బెదిరింపు చర్యలు ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. వారి సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చర్చలు జరిపి సామరస్యంగా సమ్మెను పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ బెదిరింపు చర్యలను రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 11 నుంచి జరిగే అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

జమిలి ఎన్నికల డ్రామాలను ఆపాలి

- పీఎం మోడీకి గోనె ప్రకాశ్ రావు లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జమిలి ఎన్నికల డ్రామాలను ఆపాలనీ, ప్రజాస్వామ్యానికి ఉపయోగపడే ఫిరాయింపు నిరోధక చట్టాన్ని సవరించాలని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే జమిలి డ్రామాలాడుతున్నారని ఆయన విమర్శించారు. జమిలి కోసం రాజ్యాంగ సవరణ తీసుకురావడం అంత సులభం కాదనీ, ముందుగా 15 బీజేపీ పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలను రద్దు చేసి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పార్టీ ఫిరాయింపులపై లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు, రాజ్యసభ, శాసనమండలి చైర్మెన్లు తగిన కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా చట్ట సవరణ తేవాలని కోరారు. బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిన భారతదేశంలో తరచూ ఎన్నికల నిర్వహణ ఏ మాత్రం భారం కాదని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో పలు విధాలుగా నగదు పంపిణీలోకి వచ్చి అనేక మందికి ఉపాధి కలుగుతుందనీ, గోప్యంగా దాచిన నల్ల డబ్బు కూడా పంపిణీలోకి వస్తుందని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్ సాధారణ పరిపాలనకు, ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కాదన్నారు.

ఎడిటర్స్ గిల్డ్ జర్నలిస్టులకు సుప్రీం రక్షణ

న్యూఢిల్లీ : ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా (ఇజిఐ)కి చెందిన సీనియర్ జర్నలిస్టులను మణిపూర్ పోలీసులు అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. ఈ మేరకు బుధవారం తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఇజిఐ తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ చీఫ్ జస్టిస్ బెంచ్ ముందు అత్యవసరంగా ఈ అంశాన్ని మౌఖిక ప్రస్తావన తెచ్చారు. ఈ నెల 2న నివేదిక విడుదలైన తరువాత మణిపూర్ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తమకు తెలిసిందని పేర్కొన్నారు. ఆగస్టు 7 నుంచి 10వ తేదీ మధ్య ఇజిఐ ప్రెసిడెంట్ సీమా ముస్తఫా, సంజయ్‌కపూర్, సీమ గుహ, భరత్‌భూషణ్‌లతో కూడిన నిజ నిర్ధారణ బృందం మణిపూర్‌లో విస్తృతంగా పర్యటించిందని తెలిపారు.

బాధితులు, ప్రత్యక్ష సాక్షులతో ఇంటర్వ్యూలు చేసి నివేదిక తయారు చేసిందని దివాన్ తెలిపారు. ఈజీఐ ఉద్రేకాలు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తోందంటూ మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో నివేదికను ఇచ్చినందుకు వారిపై కేసులు నమోదు చేసిన మణిపూర్ పోలీసులు అరెస్టు చేయాలని భావించారని న్యాయవాది దివాన్ తెలిపారు. సవివరమైన విచారణ కోసం ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా వారిపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని మణిపూర్ పోలీసులను ఆదేశించింది. మణిపూర్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలన్నీ అవాస్తవమని, తప్పుడు ప్రకటనలని ఎడిటర్స్ గిల్డ్ ఇండియా విమర్శించింది.

NOTICE

AMAR RAJA BATTERIES LTD
RENIGUNTA-CUDDAPAH ROAD,
Karakambadi, Tirupati, Andhrapradesh- 517520

Notice is here by given that the certificate (s) for the under mentioned Equity Shares of the Amar Raja Batteries Ltd company have been Misplaced/Lost and the holder(s)/purchaser(s) of the said equity shares have applied to the company to issue duplicate shares certificate(s)

Any person who has claim in respect of the said shares should lodged the same with the company at its Registered office with in 21 days from the date else the company will proceed to issued duplicate certificate(s) to the afore said applicants with out any further intimation.

Folio No:00039103, Name of the Share holder : **KASI ANNAPURNAMMA YALAMANCHILI**, No of Shares **100**, Distinctive numbers from: **6729201-6729200**, Certificate no:**40637**, Shares **100.**

Place : Hyderabad — **KASI ANNAPURNAMMA YALAMANCHILI**
Date : 07-09-2023 — Name (s) of Shareholder (s)

SAMPRE NUTRITIONS LIMITED
(CIN: L15499TG1991PLC013515)
Reg Office: Plot No. 133, Industrial Estate, Medchal - 501 401
Email id: gurbani@gurbanigroup.in, website: www.sampreltd.com
Tel: 08418 - 222427/28

ప్రకటన

[illegible]

బోర్డు ఆదేశాల మేరకు
For SAMPRE NUTRITIONS LIMITED
సం/-
ప్రదేశం: మేడ్చల్
తేది: 06-09-2023

SPACENET ENTERPRISES INDIA LIMITED
[CIN: L72200TG2010PLC068624]
Regd. Office: Plot No.114, Survey No.66/2, Street No.03, Raidurgam, Prasanth Hills, Gachibowli, Nav Khalsa, Serilingampally, Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.
Tel: 040 29345781, **E-mail:** cs@spacenetent.com, **Website:** http://spacenetent.com/

13వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) & కటాఫ్ తేదీ& పుస్తక ముగింపు & ఇ-ఓటింగ్ ప్రకటన

[illegible]

8) పై విషయానికి సంబంధించి ఏదేని ఇతర సహాయం లేదా ఏదేని విషయం కొరకు, cs@spacenetent.comకు ఇమెయిల్‌చే వ్రాతపూర్వకంగా సభ్యులు సంప్రదించవచ్చును.

For **Spacenet Enterprises India Limited**
సం/-
చాద రెడ్డి
కంపెనీ సెక్రటరీ
తేది: 06-09-2023
ప్రదేశం: హైదరాబాద్

STARLITE GLOBAL ENTERPRISES (INDIA) LIMITED
CIN: L17110TG1962PLC000915
Reg Off: Office No.603, Shangrila Plaza, Plot No-14, Road No.2, Banjara Hills, Hyderabad 500 034, Telangana
Tel: +91-40-40909988, Fax: +91-40-40909900
Email: info@starliteglobal.in website: http://www.starliteglobal.in/investors/

60వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా స్టార్‌లైట్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క 60వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) 29,సెప్టెంబర్, 2023, శుక్రవారం మధ్యాహ్నం 12-00 గంటలకు కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయం చిరునామా: 603, శాంగ్రిల్లా ప్లాజా, ప్లాట్ నెం.14, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్- 500 034 వద్ద ఏజిఎం నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును. కంపెనీ వారు ఏజిఎం నోటీసును ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యులందరికీ అనగా కంపెనీ/డిపాజిటరీల వద్ద ఎవరైతే ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకున్నారో వారందరికీ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా 06-09-2023 తేదీన తమ సభ్యులకు [illegible]

For Starlite Global Enterprises (India) Limited
సం/-
సంజయ్ పట్వారి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00253330
ప్రదేశం: హైదరాబాద్
తేది:06-09-2023

CES LIMITED
Regd. Office: 7th Floor, Tower A, Ramky Selenium, Nanakramguda, Financial District, Gachibowli, Hyderabad - 500 032, Telangana, Phone No.: 040 - 42421122, Fax No.: 040-40102456

వీడియో కాన్ఫరెన్సింగ్ ('వీసి')/ ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాలు ('ఓఎవిఎం') ద్వారా సిఇఎస్ లిమిటెడ్ యొక్క 38వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు, కటాఫ్ తేదీ& ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్, సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 మరియు సెబీ సర్క్యులర్స్ తేది మే 12, 2020, మే 13, 2022 మరియు జనవరి 5, 2023 (ది "సర్క్యులర్స్")తో చదువబడే కార్పొరేట్ వ్యవహారాలు మంత్రిత్వశాఖచే జారీచేయబడిన, జెనరల్ సర్క్యులర్ నం.లు 14/2020, 17/2020, 20/2020, 02/2022 మరియు 10/2022 తేది: ఏప్రిల్ 08, 2020, ఏప్రిల్ 13, 2020, మే 05, 2020, మే 05, 2022 మరియు డిసెంబర్ 28, 2022లతో వరుసగా అనుసరించి 38వ ఏజియం [illegible]

evoting@nsdl.co.inవద్ద ఎన్ఎస్‌డిఎల్‌కు ఇమెయిల్ వ్రాయవచ్చును.

For CES Limited
సం/-
సూరజ్ కుమార్ గర్గ్
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 6 సెప్టెంబర్, 2023

Premier Explosives ltd
Regd. Office: PREMIER HOUSE, 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad, Telangana – 500015. **Phone:** +91-40-66146801 to 05
Fax: +91-40-27843431 **Email:** investors@pelgel.com
Website: www.pelgel.com **CIN:** L24110TG1980PLC002633

43వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రటకన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) మరియు సెబీ సర్క్యులర్స్ తేది.12 మే, 2020, జనవరి, 15, 2021 మరియు మే 13, 2022 (ఉమ్మడిగా "సంబంధిత సర్క్యులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్ తేది.8 ఏప్రిల్, 2022, ఏప్రిల్ 13, 2020, మే 5, 2020, జనవరి 13, 2021, డిసెంబర్ 14, 2021 మరియు 5 మే, 2022 మరియు ఇతర వర్తించు సర్క్యులర్లతో చదవగల కంపెనీల చట్టం, 2013 (ది అక్ట్) యొక్క వర్తించు నియయాలు మరియు అందులో పేర్కొన్న రూల్స్ మరియు [illegible]

for Premier Explosives Limited
సం/-
టి.వి. చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 06 సెప్టెంబర్, 2023

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్ వద్ద
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230 నుంచి సెక్షన్ 232 విషయంలో మరియు కంపెనీల చట్టం,2013లో ఇతర వర్తింపదగిన నిబంధన విషయంలో
మరియు
కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
"ట్రాన్స్‌సెల్ బయోలాజికల్ ప్రయివేట్ లిమిటెడ్" (అమాల్గమేటెడ్ కంపెనీ)
మరియు
"ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్" (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ") మరియు
"ట్రాన్స్‌సెల్ అన్‌కోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్" (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ)
మరియు
"ట్రాన్స్‌సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్" (ట్రాన్స్‌ఫరీ కంపెనీ")
సిపి(సిఎఏ) నెం.35/230/హెచ్‌డిబి/2023

1) "ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్", 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500084. ....పిటీషనర్ నెం.1/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ
2) "ట్రాన్స్‌సెల్ అన్‌కోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్", 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500084. ....పిటీషనర్ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ
3)"ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్"8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500084. ....పిటీషనర్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ
4) "ట్రాన్స్‌సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్" 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500084. ....పిటీషనర్ నెం.4/ట్రాన్స్‌ఫరీ కంపెనీ

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం ట్రాన్స్‌సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ)& ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ [illegible]

పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతడు/ఆమె వ్యతిరేకిస్తున్నట్లయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ కాపీని పొందాలనుకునే వారు దిగువ పేర్కొన్న న్యాయవాది కార్యాలయంలో సంప్రదించి ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా పొందవచ్చును.

సం/-
పి.అనిల్ ముఖర్జీ
పిటిషనర్ కంపెనీ తరఫు న్యాయవాది
301, గ్రీన్ ఛానల్ అపార్ట్‌మెంట్స్, ఎస్ఎపిఎస్ఆర్ స్కూల్, రోడ్డు, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
తేది: 04-09-2023
ప్రదేశం: హైదరాబాద్

AHLADA ENGINEERS LIMITED
CIN: L24239TG2005PLC047102
Registered and Corporate Office: Door No.4-56, Sy.No.62/1/A &67, Tech Mahindra Road, Bahadurpally, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist, Hyderabad, Telangana- 500 043,
E-mail: kodanda.cs@ahlada.com; website: www.ahlada.com

వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి") సదుపాయం/ ఇతర దృశ్యశ్రవణ మాధ్యమాల ("ఓఏవిఎం") ద్వారా శనివారం, 30, సెప్టెంబర్,2023న ఉ.11.00గం.లకు నిర్వహించబడు 18వ వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరులేకుండా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖచే జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020, 17/2020, 20/2020 మరియు 21/2021, తేది.8 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్,2020, 5 మే, 2020 మరియు 14,డిసెంబర్,2021 మరియు 10/2022, తేది:28,డిసెంబర్,2022 మరియు సెక్యూరిటీస్ ఎక్సేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (ఉమ్మడిగా "సర్క్యులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి/సిఐఆర్/పి/2020/79, తేది.12 మే, 2020తో చదవగల సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 దానిని రూల్స్ మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాలను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి") ఫెసిలిటీ/ ఇతరఆడియోవిజువల్ మీన్స్ ("ఓఏవిఎం")ద్వారా శనివారం, 30, సెప్టెంబర్,2023న ఉ.11.00గం.లకు నిర్వహించబడు అహ్లాద ఇంజనీర్స్ లిమిటెడ్ (కంపెనీ) యొక్క 18వ [illegible]

/ivote.bigshareonline.com వద్ద సందర్శించి పొందాలి ivote@bigshareonline.com వద్ద ఇ-మెయిల్ చేయాలి లేదా 1800 22 54 22 వద్ద కాల్ చేయాలి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Ahlada Engineers Limited
సం/-
పి.కోదండ రామిరెడ్డి
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2023

SHALIMAR AGENCIES LIMITED
CIN: L72100TG1981PLC114084
Registered Office : Plot.No 19, Sanali Spazio, Software Unit Layout, Cyber Tower Area, Madhapur, Rangareddy, Hyderabad, Telangana, 500081

వార్షిక సర్వసభ్య సమావేశపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ షాలిమార్ ఏజెన్సీస్ లిమిటెడ్ యొక్క 42వ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం 30 సెప్టెంబర్, 2023న మ.12.30గం.లకు ప్లాట్ నెం.38, 5వ అంతస్తు, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, హైటెక్ సిటీ, మదాపూర్, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500081, ఇండియా వద్ద నిర్వహించబడును.

ఎంసిఏ & సెబీచే జారీచేసిన వివిధ సర్క్యులర్స్‌ను అనుసరించి, 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతోసహా వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసులను సభ్యులకు మరియు ఇతర ఎన్‌టైటిల్ వ్యక్తులకు ఇమెయిల్ ద్వారా మాత్రమే పంపించుటకు కంపెనీ ఆదేశిస్తూ కంపెనీ/ఆర్టీఏ లేదా డిపాజిటరీపార్టిసిపెంట్స్ (డిపి)లతో వారి మెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన వారికి పంపబడినవి. ఇమెయిల్ ఐడిలను నమోదుచేయిన/ అందుబాటులోలేని సభ్యులకు భౌతిక విధానం ద్వారా పంపబడును. వార్షిక రిపోర్ట్స్ కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.shalimaragencieslimited.com లో కూడా లభించును.

ఇ-ఓటింగ్ 27.09.2023న ఉ.10.00గం.లకు ప్రారంభై మరియు 29.09.2023న సా.5.00గం.లకు ముగియును. తదుపరిగా కంపెనీ యొక్క 42వ వార్షిక సర్వసభ్య సమావేశంతో కలుపుతూ ఇఓటింగ్ కొరకు కటాఫ్ తేదిగా 25 సెప్టెంబర్, 2023ని నిర్ణయించారు.

వార్షిక సర్వసభ్య సమావేశంకు స్క్రూటినైజర్‌గా మిస్ శారద పుచ్చ, కంపెనీ సెక్రటరీ వారి నియమించబడ్డారు.

ఏదేని విచారణల విషయంలో, పై ఇవ్వబడిన రిజిష్టర్డు ఆఫీసు వద్ద కంపెనీ వారిని సభ్యులు సంప్రదించవచ్చును.

For **M/s. Shalimar Agencies Limited**
సం/-
మనోజ్ సందిల్యా బేలకపల్లి
డైరెక్టర్
DIN: 09630299
తేది: 06-09-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫామ్-ఎ
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (వాలంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2017లోని రెగ్యులేషన్ 14 ప్రకారం)
నివేజ వెల్త్ మేనేజ్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హెూల్డర్లు శ్రద్ధ వహించడం కోసం

1.	కార్పొరేట్ వ్యక్తి పేరు	నివేజ వెల్త్ మేనేజ్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ వ్యక్తి ఇన్‌కార్పొరేషన్ జరిగిన తేది	22-07-2019
3.	కార్పొరేట్ వ్యక్తి వ్యవస్థాపన జరిగిన/ రిజిస్టర్ అయిన అధికారి	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ ఐడెంటి నెం./ కార్పొరేట్ వ్యక్తి యొక్క లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటి నెం.	U67100TG2019PTC134270
5.	కార్పొరేట్ వ్యక్తి యొక్క ప్రధాన మరియు రిజిస్టర్ (ఒకవేళ ఉన్నట్లయితే) కార్యాలయాల చిరునామా	ప్లాట్ నెం.1016, స్వామి అయ్యప్ప సొసైటీ, ఖానాపేట్, మాదాపూర్, హైదరాబాద్-500081.
6.	కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	02-09-2023.
7.	లిక్విడేటర్ యొక్క పేరు, చిరునామా, ఇ-మెయిల్ అడ్రస్, టెలిఫోన్ నెంబర్ మరియు రిజిస్ట్రేషన్ నెంబర్	రాచమల్లు రామచంద్రారెడ్డి, ఫ్లాట్ నెం.403,బ్లాక్ బి-2, టీవీఎస్ లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.10, పంచవటి కాలనీ, మణికొండ, హైదరాబాద్-500089, తెలంగాణ. రిజిస్టర్డ్ నెం.IBBI/IPA-001/IP/P-01472/2018-2019/12270. ఎఫ్ఏ చెల్లుబాటు తేది: 09-08-2024 ఇ-మెయిల్: umarachamallu12081961@gmail.com
8.	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	02-10-2023.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నివేజ వెల్త్ మేనేజ్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వాలంటరీ లిక్విడేషన్ 02-09-2023 నుంచి ప్రారంభమైనది. నివేజ వెల్త్ మేనేజ్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్లెయిమ్స్ కోసం ఆధారాలను 02-10-2023 రోజున లేదా అంతకంటేముందుగా క్రమ సంఖ్య 7లో చూపబడిన లిక్విడేటర్ యొక్క చిరునామాలో సమర్పించాలి. [illegible]

మత్స్య రంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత

- ఫిషరీస్ చైర్మెన్ పిట్టల రవీందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అమలుపరుస్తున్న పథకాలను విజయవంతం చేయడంలో జిల్లా స్థాయి మత్స్య సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ అన్నారు. 2016లో ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం మరింత మెరుగైన పద్ధతిలో ఫలితాలను సాధించడంలో జిల్లా మత్స్య సహకార సంఘాలు చొరవ తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు. బుధవారం సాయంత్రం మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్య భవన్ కార్యాలయం నుంచి ఆయన 33 జిల్లాలకు చెందిన మత్స్య సహకార సంఘాల బాధ్యులతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ చైర్మెన్ దీటి మల్లయ్య గంగపుత్ర, అన్ని జిల్లాల మత్స్య సహకార సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం అమలు చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను లాభాపేక్షతో చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్లు చేస్తున్న అక్రమ పద్ధతులను అరికట్టాలని జిల్లా మత్స్య సహకార సంఘాల బాధ్యులు ఈ సందర్భంగా చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఫలితంగా రాష్ట్రంలోని సుమారు ఐదు లక్షల మంది మత్స్యకార కుటుంబాలు హితోధికంగా ప్రయోజనం పొందుతున్నాయని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్నదని రవీందర్ తెలిపారు.. భవిష్యత్తులో మత్స్యకారుల సంక్షేమం కోసం, మత్స్యరంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక వినూత్నమైన పథకాలను రూపొందించి అమలు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

తల్లికి అంత్యక్రియలు చేసిన కుమార్తె



నవతెలంగాణ-మధిర

ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు గ్రామంలో పత్తేపరుపు కన్నమ్మ (90) వయో భారంతో బుధవారం మరణించారు. మృతురాలికి నలుగురు కుమార్తెలున్నారు. చిన్న కుమార్తె అయిన అవునూరి వెంకట రమణ తల్లికి తల కొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించి కన్నతల్లి రుణం తీర్చుకున్నది.

మార్పు మీ నుంచే మొదలు కావాలి

- కేసీఆర్‌ను నిలదీస్తే నా సంపూర్ణ మద్దతు
- మహిళా బిల్లుపై కలిసి పోరాడేందుకు సిద్ధం :

ఎమ్మెల్సీ కవితకు షర్మిల లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్పు కోరుకునే వారు ముందుగా ఆ మార్పు తమ నుంచే మొదలు పెట్టాలని మహాత్మగాంధీ తెలిపారని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల గుర్తుచేశారు. ఈ మేరకు బుధవారం ఆమె బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహిళా బిల్లుకు మద్దతు కోరుతూ రాసిన లేఖకు తిరిగి లేఖ రాశారు. కల్వకుంట్ల ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి మహిళలకు ఐదు శాతం కూడా సీట్లు ఇవ్వలేదని తెలిపారు. తాజాగా బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా చూస్తే 33 శాతం ఇచ్చారా? లేదా? లెక్కించాలంటూ ఆమె కవితను కోరారు. దేశవ్యాప్త మద్దతు కూడగట్టే ముందు కవిత తన తండ్రి కేసీఆర్‌తో చర్చించాలని షర్మిల సలహా ఇచ్చారు. తెలంగాణలో మహిళలకు న్యాయం చేయకుండా పోరాటాన్ని జాతీయ వేదికపై ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు. సీఎం కూతురిగా కవిత ఏనాడు తన తండ్రిని ప్రశ్నించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వకుండా ఢిల్లీ వేదికగా ఉద్యమం చేయడం హాస్యాస్పదమన్నారు. మహిళా రిజర్వేషన్లపై ముందు మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ మంది మహిళలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2014లో ఆరు, 2018లో నాలుగు మాత్రమే మహిళలకు కేటాయిస్తే అదే పార్టీలో ఉన్నా... కవిత ఎందుకు నోరు విప్పలేదని షర్మిల ప్రశ్నించారు.

మహిళలకు ప్రాధాన్యతనివ్వని వారికి ఇతర పార్టీల చిత్తశుద్ధిని ప్రశ్నించే నైతిక హక్కు ఉండదని స్పష్టం చేశారు.

కార్స్24 వేగంగా విస్తరణ

హైదరాబాద్ : సెకండ్ హ్యాండ్ (యూజ్డ్) కార్లను విక్రయించే కార్స్ 24 శరవేగంగా కార్యకలాపాలు విస్తరిస్తోందని ఆ సంస్థ ఫౌండర్ గజేంద్ర జంగిద్ తెలిపారు. వాడిన కార్ల విక్రయాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. గతేడాది ప్రథమార్థం అమ్మకాలతో పోల్చితే ఈ ఏడాది ప్రథమార్థంలో విక్రయాలు 156 శాతం పెరిగాయన్నారు. 2016లో కార్స్24 తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించిందన్నారు. అప్పటి నుంచి వేగంగా విస్తరిస్తోందన్నారు.

నగరంలో క్లౌడ్ నైన్ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్ : మాతా శిశు సంరక్షణలో భారత్‌లో అత్యంత ప్రీమియం ఆస్పత్రి అయిన క్లౌడ్ నైన్ నగరంలోని హైటెక్ సిటీ వద్ద తన బర్తింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. దీంతో బంజారాహిల్స్‌లో బర్త్ ప్లేస్‌ను స్వాధీనం చేసుకున్న తరువాత తమ సంస్థ హైదరాబాద్ ప్రాంతంలో రెండో ప్రత్యేక బొటిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లయ్యిందని పేర్కొంది. ఈ యూనిట్‌లో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఫెర్టిలిటీ రంగంలో ప్రత్యేకత కలిగిన సీనియర్ వైద్య బృందాలు ఉంటాయని ఆ సంస్థ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కిశోర్ కుమార్ తెలిపారు.

SAMSRITA LABS LIMITED
(Formerly Known as DR Habeebullah Life Sciences Limited)
CIN: L85110TG1996PLC099198
6-3-354/13/B2, Flat.No.B2, Suryateja Apartments,Hindi Nagar, Punjagutta, Hyderabad-500082. Telangana.

27వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా వ్యాపార నిర్వహణకు ఏజియం కొరకు సభ్యుల భౌతిక హాజరు లేకుండానే, సంస్రిత ల్యాబ్స్ లిమిటెడ్ (గతంలో డా॥ హబీబుల్లాహ్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్) యొక్క సభ్యుల 27వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) ("విసి'8)/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు ("ఓఎవిఎం") ద్వారా గురువారం, 28 సెప్టెంబర్, 2023న ఉ॥ 11.00గం.లకు నిర్వహించబడుతుంది.

సెబీ సర్క్యులర్ నం. సెబీ/హెచ్‌ఒ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79 తేది: మే 12, 2020 మరియు సెబీ/హెచ్‌ఒ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 తేది: జనవరి 15, 2021 నాటి వరుసగా సర్క్యులర్ నం.14/2020 తేది: ఏప్రిల్ 08, 2020 మరియు సర్క్యులర్ నం.17/2020 తేది: ఏప్రిల్ 13, 2020, 22/2020 తేది: జూన్ 15, 2020, 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది: డిసెంబర్ 31, 2020, 10/2021 తేది: జూన్ 23, 2021, 20/2021 తేది: డిసెంబర్ 08, 2021 మరియు ...

... డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద అందుబాటులో ఉంటాయి లేదా సంప్రదించండి: శ్రీ బి.ఎస్.వి.నరేంద్ర కుమార్, పూర్తి కాలపు డైరెక్టర్& సిఎఫ్ఓ, 6-3-354/13/బి2, ఫ్లాట్ నం.బి2, సూర్యతేజ అపార్టుమెంట్స్, హిందీ నగర్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా, ఇమెయిల్ ఐడి: investorrelations@drhlsl.com ఫోన్: 9490424639.

సంస్రిత ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/-
కె. కృష్ణం రాజు
ఎగ్జిక్యూటివ్ చైర్మన్ & పూర్తి కాలపు డైరెక్టర్
(DIN: 00874650)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06.09.2023

---

kaveri seed company limited
Regd. Office: 513-B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003, Telangana. Tel: +91-40-27842398, 27842405
Fax: +91 40-27811237 Email: cs@kaveriseeds.in
Web: www.kaveriseeds.in CIN: L01120TG1986PLC006728

36వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్, పుస్తక ముగింపు మరియు ఇతర సమాచార ప్రకటన

... వీసి/ఓఎవిఎం ప్లాట్‌ఫారం ద్వారా ఇ-ఏజియంకు హాజరగుటకు సిడిఎస్ఎల్ చేత సభ్యులకు సదుపాయం కల్పించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్స్ వినియోగించుట ద్వారా సభ్యుల లాగిన్ క్రింద www.evotingindia.comవద్ద సభ్యులు దానిని అక్సెస్‌చేయవచ్చును. విసి/ఓఎవిఎం ద్వారా ఇ-ఏజియం జాయినింగ్ కొరకు సభ్యులకు సూచనల వివరాలు ఇ-ఏజియం నోటీసులో ఇవ్వబడినవి.

For kaveri seed company limited
సం/-
వి. శ్రీలత
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: సెప్టెంబర్ 06, 2023

ALPHA GEO (INDIA) LIMITED
(CIN: L74210TG1987PLC007580)
Regd. office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad – 500001, India
Corp office: Plot No.77&78, 2nd Floor, Phase III, Kamalapuri colony, Banjara Hills, Hyderabad – 500073, Telangana, Tel: +91-40 2355 0502/503
Website: www.alphageoindia.com, Email: cs@alphageoindia.com

వాటాదారులకు 36వ ఏజిఎం, ఇ-ఓటింగ్ & ఇతర సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా ఏజిఎం నిర్వహణ నిమిత్తం ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియో కాన్ఫరెన్స్ ('వీసి')/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ('ఓఎవిఎం') ద్వారా శుక్రవారం 29 సెప్టెంబర్, 2023న ఉ.11.00గం.లకు (ఐఎస్‌టి) ఆల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యుల 36వ వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజిఎం') నిర్వహించబడును. కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు దీని యొక్క రూల్స్ ప్రకారం సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ") చే జారీచేసిన సర్క్యులర్ నెంబర్ల తేదీలు 8,ఏప్రిల్, 2020, 13, ఏప్రిల్, 2020, మే,5, 2020, 13, జనవరి,2021, డిసెంబర్14, 2021, 5,మే, 2022 మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ") సర్క్యులర్స్ యొక్క తేదీలు 12, మే,2020, 15,జనవరి, 2021, 13, మే, 2022 మరియు 5 జనవరి 2023, ప్రకారం వాటియొక్క నిర్వహణలో భాగంగా ఏజిఎం నిర్వహించబడును.

...

కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లంతా మెసర్స్ డి.హనుమంత రాజు & కంపెనీ, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్, హైదరాబాద్ వారిని రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇన్‌స్టా పోల్ ద్వారా ఇ-ఓటింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా మరియు స్క్రూటినీ చేసేందుకు నియమించారు.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఒకవేళ సభ్యుల్లో ఉత్పన్నమయ్యే సందేహాలు/ఫిర్యాదుల పరిష్కారం కోసం తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఎక్యూ) మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పొందేందుకు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్‌ను http://evoting.kfintech.com వద్ద సందర్శించి పొందవచ్చును. సభ్యులంతా దయచేసి కెఫిన్‌టెక్ యొక్క టోల్‌ఫ్రీ నెంబర్ 1-800-309-4001లో సంప్రదించవచ్చును లేదా einword.rise@kfintech.com వద్ద సంప్రదించవచ్చును. సభ్యులంతా దిగువ పేర్కొన్నవారిని కూడా సంప్రదించవచ్చును.

కంపెనీ కోసం	రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ కొరకు
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్ ఆల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్ ప్లాట్ నెం.77&78, 2వ అంతస్తు, ఫేజ్-3, కమలాపురి కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ. E-Mail: cs@alphageoindia.com	శ్రీ వీదా రఘునాథ్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యూనిట్: ఆల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్ సెలీనియం టవర్ బి, ప్లాట్ నెం.31 &32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం,హైదరాబాద్-500032, తెలంగాణ. E-mail : raghu.veedha@kfintech.com

For Alphageo (India) Limited
సం/-
సాక్షి మాథుర్
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 6 సెప్టెంబర్, 2023

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.,
బ్రాంచ్ : 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, 59ఎ-1-5/1, విజయవాడ-520008, ఫోన్ నెం.0866-2429130,
CIN L65920MH1994PLC080618 Website: www.hdfcbank.com

స్వాధీనత ప్రకటన

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ (17 మార్చి 2023 ఆర్డర్ ప్రకారం గౌరవనీయమైన ఎన్‌సిఎల్‌టి-ముంబై ద్వారా ఆమోదించబడిన విలీన పథకం ద్వారా గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది) (హెచ్‌డిఎఫ్‌సి) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన సెక్షన్ 13(12) ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 3 తో చదవబడే సదరు చట్టం సందలి సెక్షన్ 13(2) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరముగా చెప్పబడిన ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)ను ఈ సంబంధిత నోటీసు/లు నందు చెప్పబడిన విధముగా బకాయి మొత్తములను మరియు దానిపై తదుపరి వడ్డీ, సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి ఈ నోటీసు అందిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు/లు జారీ చేయడమైనది.

క్ర. నెం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	స్వాధీనత నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1)	శ్రీమతి కనకదుర్గ, భర్త. లేటు ఉమా మహేశ్వర రావు జూలూరి (మరణించినారు), శ్రీ తేజశ్వి, తండ్రి. లేటు ఉమా మహేశ్వర రావు జూలూరి (మరణించినారు), మిస్ బిందు మాధవి, తండ్రి. లేటు ఉమామహేశ్వర రావు జూలూరి (మరణించినారు), మిస్ మానస, తండ్రి. లేటు ఉమా మహేశ్వర రావు జూలూరి (మరణించినారు) మరియు ఇతర తెలిసిన, తెలియని లేటు ఉమామహేశ్వర రావు జూలూరి (మరణించినారు) వారి యొక్క చట్టరీత్యా వారసు(లు), చట్టరీత్యా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు, కేటాయించినవారు మరియు వారసులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతగా వ్యవహరిస్తారు)	తేది.31-01-2023* నాటికి రూ.26,09,870/-	13-03-2023	05-09-2023 (లాంఛనాత్మక స్వాధీనత)	కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట, కానూరు గ్రామం, మురళీ నగర్ వద్ద ఆర్.ఎస్.నెం.22/2 లోని 158.88 చ॥గ॥లు లేదా 132.843 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి నందు 800 చ॥అ॥లు విస్తీర్ణంతో గల డోర్ నెం.4-61/1 (ఉత్తరం భాగం) లోని ఆర్.సి.సి. రూఫ్ భవనమునకు హద్దులు : తూర్పు : బజార్, దక్షిణం : శ్రీ జూలూరి కృష్ణారావు గారికి చెందిన ఆస్తి, పడమర : శ్రీ మారుతీ రామ్ మోహన్ రావు గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : బి ఏ ఎస్ ప్రసాద్ గారికి చెందిన ఆస్తి.

* తదుపరి వడ్డీలు మరియు వర్తించు అన్ని సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి కూడా బకాయిలు పూర్తిగా / వసూలు అగునంత వరకు / చెల్లింపు అగు తేదీ వరకు జరుపుబడు ఖర్చులతో కలిపి చెల్లించవలెను.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) చెల్లించుటలో విఫలమైనందున పైన వివరించిన స్థిరాస్తి / సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని పైన తెలిపిన తేదీన హెచ్‌డిఎఫ్‌సి వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపబడమైనది.

సదరు స్థిరాస్తులు / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు స్థిరాస్తులతో / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఏ లావాదేవి అయినా జరిపినచో హెచ్‌డిఎఫ్‌సి వారి తనఖాకి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు గమనించగలరు.

ప్రదేశము : విజయవాడ, తేది : 05.09.2023
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
రిజిస్టర్డ్ ఆఫీస్ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి - 400013

Apollo Micro Systems Limited
(CIN: L72200TG1997PLC026556)
Registered office: Plot No. 128/A, Road No. 12, BEL Road, IDA Mallapur, Hyderabad - 500076, Telangana. Telephone: +91 40 27167000 - 99; Fax: +91 40 2715 0820;
E-mail: cs@apollo-micro.com; Website: www.apollo-micro.com

26వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు రికార్డు తేది గురించిన వాటాదారులకు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 26వ ఏజియం ప్రకటనలో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి")/ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఎవిఎం") ద్వారా శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న మ.3.00గం.లకు (ఐఎస్‌టి) అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క సభ్యుల ఇరవై ఆరవ (26వ) వార్షికసర్వసభ్య సమావేశం ("ఏజియం") నిర్వహించబడుతుంది.

ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఎవిఎం) ద్వారా కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం/ మీటింగ్") నిర్వహణకు సెబీచే జారీచేసిన సర్క్యులర్ సెబీ/హెచ్‌ఒ/సిఎఫ్‌డి/సిఎండి2/ ...

... వద్ద దిగువ ఇచ్చిన లింక్‌ను చూడవచ్చును లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్ అనగా వరుసగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.bseindia.com & www.nseindia.com పై, CDSL అనగా www.evotingindia.com పై మరియు కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్("బిగ్‌షేర్") www.bigshareonline.com పై కూడా లభించును.

26వ ఏజిఎం నోటీసు మరియు ఆ.సం.2022-2023 కొరకు వార్షిక రిపోర్టును దిగువ ఇచ్చిన లింక్ వద్ద చూడవచ్చును లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

క్ర.సం.	డాక్యుమెంట్	లింక్‌కు క్లిక్ చేయండి
1.	26వ ఏజిఎం నోటీసు	https://apollo-micro.com/wp-content/uploads/2023/09/Notice-of-AGM-2023.pdf
2.	వార్షిక రిపోర్టు 2022-23	https://apollo-micro.com/wp-content/uploads/2023/09/Annual-Report-%E2%80%93-FY-2022-23.pdf

ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు ఏజిఎం నోటీసులో ఇవ్వబడినవి. వీసి/ ఓఎవిఎంచే ఏజిఎంకు హాజరు అవుతున్న సభ్యులను చట్టం యొక్క సెక్షన్ 103 క్రింద కోరం నిమిత్తం లెక్కలోకి తీసుకోబడును.

ఎలక్ట్రానిక్లీ కంపెనీ నుండి అన్ని కమ్యూనికేషన్స్ స్వీకరించుటకు (వార్షిక రిపోర్టుతోసహా) గ్రీన్ ఇన్షియేటివ్ మద్దతుగా:

ఎ) భౌతిక రూపంలో వాటాలను కలిగిన మరియు కంపెనీతో వారి మెయిల్ అడ్రస్‌లను నమోదు చేయని/ అప్‌డేట్ చేయని సభ్యులు, bsshyd@bigshareonline.com కు వద్ద ఫోలియో నెంబరు మరియు పాన్‌కార్డు సెల్ఫ్ అటెస్టెడ్ కాపీ జతచేసిన వివరాలతో కంపెనీకి వ్రాయుటచే వాటిని రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవాలి.

బి) డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు, సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవాలి.

చట్టంలోని సెక్షన్ 108 నియమాలు, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20, జనరల్ మీటింగ్స్‌పై సెక్రటరియేట్ స్టాండర్డ్ మరియు సెబీ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఏజిఎం వద్ద వ్యాపార నిర్వహణకు సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు వసతి సిడిఎస్ఎల్ ద్వారా కంపెనీచే కల్పించబడును. అవసరమైన ఏర్పాట్లు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని సిడిఎస్ఎల్‌తో కంపెనీచే సమకూర్చబడును.

రిమోట్ ఇ-ఓటింగ్ దిగువ కాలవ్యవధి సమయంలో అందుబాటులో ఉంటాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభం	సోమవారం, 25 సెప్టెంబర్, 2023 (ఉ.09.00 గం.లు ఐఎస్టీ) నుండి
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	గురువారం, 28 సెప్టెంబర్, 2023 (సా.05.00 గం.లు ఐఎస్టీ) వరకు

రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యూల్ 28 సెప్టెంబర్, 2023న సా.5.00గం.లు (ఐఎస్టీ) తరువాత ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్ ద్వారా డిసబుల్ చేయబడును.

ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు వీసి/ ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరుకావచ్చు/ పాల్గొనవచ్చు కానీ మళ్లీ ఓటును వినియోగించుటకు అనుమతి ఉండదు.

ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్:

సభ్యులు, వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు అవుతున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటును వినియోగించని మరియు అలా చేయుట నుండి నిషేధించబడిన ...

... రా.11.59(ఐఎస్‌టి) వరకు వాటిని దాఖలుచేయాలి పాన్ రిజిస్టర్డుచేసుకోని వాటాదారుల విషయంలో, 20% అత్యధిక రేటులో పన్ను డిడక్ట్ చేయబడును. నాన్-రెసిడెంట్ వాటాదారులు అవసరమైన పత్రాలు అనగా నెం.శాశ్వత ఎస్టాబ్లిష్‌మెంట్ & బెనిఫిషియల్ ఓనర్‌షిప్ డిక్లరేషన్, ట్యాక్స్ రెసిడెన్సీ సర్టిఫికేట్, ఫారం 10ఎఫ్ కు కల్పించుటకు ఇండియా & వారి నివాసిత దేశం మధ్య ట్యాక్స్ ట్రీటీ క్రింద బెనిఫిషియల్ రేట్లను పొందవచ్చును, cs@apollo-micro.com కు ఇమెయిల్ పంపించుటచే ట్యాక్స్ ట్రీటీ బెనిఫిట్ పొందుటకు అవసరమైన ఏదేని ఇతర పత్రం పొందాలి. పై పేర్కొన్న డిక్లరేషన్స్ &పత్రాలను శుక్రవారం, 22 సెప్టెంబర్, 2023న రా.11.59 (ఐఎస్టీ) వరకు వాటాదారులు దాఖలుచేయాలి.

మీ మరియు మీ కుటుంబానికి భద్రతను కోరుకుంటున్నాను; సురక్షితంగా ఉండండి మరియు ఆరోగ్యంగా ఉండండి.

For Apollo Micro Systems Limited
సం/-
కరుణాకర్ రెడ్డి బద్దం
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2023

త్రిపురలో ప్రజాస్వామ్యం హత్య

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో విమర్శ

న్యూఢిల్లీ : త్రిపురలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికలను రద్దు చేసి, కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో తాజాగా పోలింగ్ నిర్వహించాల్సిందిగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎన్నికల కమిషన్‌ను కోరింది. బాక్సానగర్, ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు బుధవారం జరిగిన ఎన్నికల్లో పూర్తి స్థాయిలో రిగ్గింగ్ జరిగిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో పేర్కొంది. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలోనే ఈ రిగ్గింగ్ జరిగిందని విమర్శించింది. ఎన్నికల సందర్భంగా ఒక అసాధారణ భయోత్పాత పరిస్థితిని నెలకొల్పారు. సీపీఐ(ఎం) పోలింగ్ ఏజెంట్లపై భౌతిక దాడులకు దిగి, వారిని వారి విధులు నిర్వర్తించనీయకుండా అడ్డుకున్నారని పొలిట్‌బ్యూరో విమర్శించింది. బాక్సానగర్‌లో 16మంది, ధన్‌పూర్‌లో 19మంది సీపీఐ(ఎం) పోలింగ్ ఏజెంట్లు మాత్రమే బూత్‌ల్లోకి ప్రవేశించగలిగారు. కానీ వారిని కూడా భయభ్రాంతులకు గురి చేసి, విధులు నిర్వర్తించనీయకుండా అడ్డుకుని బయటకు పంపివేశారు. ఈ ఉప ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియకు ఒక ప్రహసనంగా మారాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను దారుణంగా ఉల్లంఘించిన వారితో కుమ్మక్కైన అధికారులందరినీ తాజా ఎన్నికల సమయంలో ఎన్నికల విధుల్లో నియమించరాదని పొలిట్‌బ్యూరో పేర్కొంది. భయోత్పాతాన్ని సృష్టించడానికి బాధ్యులైన వారిని గుర్తించి, శిక్షించాలని కోరింది.

బీజేపీకి నేతాజీ మనవడు రాజీనామా

పార్టీ తప్పుడు మార్గంలో వెళుతుందంటూ విమర్శ

కోల్‌కతా : బీజేపీ తప్పుడు మార్గంలో వెళుతుందంటూ ఆ పార్టీకి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రబోస్ బుధవారం రాజీనామా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీతో కలిసి పనిచేయలేనని తేల్చిచెప్పారు. పక్షపాతం, ఓటు బ్యాంక్, విద్వేష రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఈ మేరకు బీజేపీ అధ్యక్షులు జెపి నడ్డాకు ఆయన లేఖ రాశారు. 'పార్టీ ఎలా పని చేయాలో అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చాను. కానీ అవి అంగీకరించబడలేదు. బెంగాల్‌లో పార్టీ తప్పుడు మార్గంలో వెళుతుంది. రాష్ట్రంలో పార్టీకి ఉన్న అవకాశాలు నాశనమయ్యాయి' అని పేర్కొన్నారు. 'నేను బీజేపీలో చేరినప్పుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, శరత్ చంద్రబోస్‌ల భావజాలాన్ని ప్రచారం చేయడానికి నన్ను అనుమతిస్తామని నాకు హామీ ఇచ్చారు. కానీ అలాంటిదేమీ జరగలేదు' అని లేఖలో బోస్ విమర్శించారు. 2016లో బీజేపీలో చంద్రబోస్ చేరారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో

బుచ్చిబాబుని విచారించిన ఈడీ విచారణ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు మళ్లీ మొదటికి వచ్చింది. ఈ కేసును వీలైనంత త్వరలో కొలిక్కి తీసుకురావాలని భావిస్తున్న దర్యాప్తు సంస్థలు విచారణలో వేగం పెంచాయి. ఈ కేసులో తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబును మరోసారి ఈడీ విచారించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి 6.15 గంటల వరకూ ఆడిటర్ బుచ్చిబాబును ఈడీ అధికారులు ప్రశ్నించారు. కాగా.. ఈ కేసు విచారణలో బుచ్చిబాబు వాంగ్మూలం అత్యంత కీలకంగా మారబోతోందని నిపుణులు చెబుతున్నారు. గత వారంలో ఈ కేసుతో సంబంధం ఉన్న పలువురు తెలుగువారిని పిలిపించి ఈడీ ప్రశ్నించింది. బుచ్చిబాబు తరువాత ఈడీ ఎవరిని విచారణకు పిలుస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

రైల్వే ప్రాజెక్టులు త్వరగా పూర్తిచేయండి

- ద.మ.రైల్వే జీఎమ్‌తో ఆర్థికమంత్రి హరీశ్‌రావు భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల్ని త్వరగా పూర్తిచేయాలని ఆర్థికమంత్రి టీ హరీశ్‌రావు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను కోరారు. బుధవారంనాడాయన పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకరరెడ్డితో కలిసి సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జీఎమ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి కేటాయించిన రైలు ప్రాజెక్టులపై చర్చించారు. రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనుల్ని కూడా వేగవంతం చేసి, ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మంత్రి సూచనలపై జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు.

సనాతన ధర్మం మీ నుంచి నేర్చుకొనే ఖర్మ పట్టలేదు-బీజేపీ నేతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సనాతన ధర్మం గురించి కరుణానిధి మనవడు, సోనియా కొడుకు చెబితే వినాల్సిన ఖర్మ భారతీయులకు పట్టలేదనీ, ఉదయనిధి స్టాలిన్ తక్షణం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి ప్రకాశ్‌జవదేకర్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు

ఉదయనిధి, ప్రియాంక్ ఖర్గేపై ఎఫ్ఐఆర్ నమోదు



కర్నాటక : తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు వ్యతిరేకంగా పోలీసు కేసు నమోదైంది. సనాతన ధర్మంపై ఉదయనిధి పరుష వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు, కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే సమర్థించారు. దీంతో ఉదయనిధి స్టాలిన్, ప్రియాంక్ ఖర్గేలకు వ్యతిరేకంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ సివిల్ పోలీసు లైన్స్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 295ఏ (మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం), సెక్షన్ 153ఏ (వివిధ మత గ్రూపుల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం) కింద ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. న్యాయవాదులు హర్ష గుప్తా, రామ్ సింగ్ లోధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. ఉదయనిధి స్టాలిన్ తొలిసారిగా గత శనివారం తమిళనాడులో ఓ కార్యక్రమం సందర్భంగా సనాతన ధర్మంపై వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియా వ్యాధులతో పోల్చారు. ఆయన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తుండడం తెలిసిందే. మరోసారి ఈ రోజు కూడా ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని తప్పుబడుతూ విమర్శలు కురిపించారు. తనపై చట్టపరమైన చర్యలు తీసుకున్నా, తన తల తెగనరికినా భయపడేది లేదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.

ప్రేమోన్మాది ఘాతుకం..

బ్లేడుతో ప్రేయసి గొంతు కోసి....

విశాఖపట్టణం: పెళ్లికి నిరాకరించిందనే కోపంతో ప్రియురాలిపై బ్లేడ్ తో దాడి చేశాడు ప్రియుడు. ఈ ఘటన విశాఖపట్టణం చోటు చేసుకుంది. 59వ వార్డు నెహ్రూనగర్ ప్రాంతంలో లలిత శ్రీ తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. ఆమె ఇంటికి సమీపాన నిందితుడు రామారావుఉంటున్నాడు. ఇరురువు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. రామారావు పనీపాటా లేకుండా జులాయిగా తిరగడం లలితకి నచ్చలేదు. అతని పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించింది. పెళ్లి చేసుకోవాలని గత కొద్ది రోజులుగా ఒత్తిడి తీసుకువస్తున్నా.. ఆమె ససేమిరా అంది. సోమవారం రాత్రి భోజనం చేసి ఆమె మేడపై వాకింగ్ చేస్తున్న ఆమె వద్దకు వెళ్లి పెండ్లి ప్రతిపాదన తీసుకొచ్చాడు. ఆమె నిరాకరించడంతో వెంట తీసుకొచ్చిన బ్లేడ్ తో దాడి చేస్తానని భయపెట్టాడు. అయినప్పటికీ ఆమె అంగీకరించకపోవడంతో బ్లేడ్ తో గొంతు భాగంలో దాడి చేశాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు బంధువులు అక్కడికి చేరుకొని గాయపడిన లలిత శ్రీని ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పనిలో భారం.. వేతనాల్లో కోతలు

సుప్రీం కోర్టు తీర్పు అమలేది..!

- 2 'జీ' నెట్‌వర్క్‌తో యాప్‌లు పనిచేసేదెట్లా..!
- సమస్యల పరిష్కారంకై పోరుకు సిద్ధమంటున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పని బారెడు.. వేతనం మూరెడు అన్న చందంగా అంగన్‌వాడీల పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ బాధ్యతలతో పాటు ప్రభుత్వానికి అవసరమైన సర్వే రిపోర్టులు మొత్తం వారే చేయాలి. ప్రత్యేక యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ రిపోర్టులు సిద్ధం చేయాలంటే అంగన్‌వాడీల అవస్థలు వర్ణనాతీతం. 2జీ నెట్‌వర్క్‌తో నానాతంటాలు పడుతున్నారు. ఇబ్బందులు ఏవైనా పొట్టకూటి కోసం తపనపడుతున్న అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చే వేతనాలతో పూటగడవని పరిస్థితి. ఎన్నో ఏండ్లుగా ఇదే పనిని నమ్ముకున్న అంగన్‌వాడీలు ఉద్యోగాన్ని వదులుకోలేక.. చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్నారు. 'చావో రేవో' ప్రభుత్వంతో తేల్చుకుంటామని ఈ నెల 11న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు అంగన్‌వాడీలు సిద్ధమవుతున్నారు.

రాష్ట్రంలో 149 ప్రాజెక్టుల్లో 70 వేల మంది అంగన్‌వాడీలు పనిచేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో 7 ప్రాజెక్టుల పరిధిలో 1600 సెంటర్లు ఉన్నాయి. ఇందులో సుమారు 3200 మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఉన్నారు. వీరంతా ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వం ఇచ్చే అత్తెసరు వేతనంతో జీవనం గడపుతున్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేశారు. ఇటీవల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు అంగన్‌వాడీ యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్లను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇచ్చిన హామీల్లో కంటితుడుపుగా ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ టీచర్‌కు రూ.లక్ష, హెల్పర్‌కు రూ. 50 వేలు నిర్ణయించింది. అసలు సమస్యలు పక్కన పెట్టి ఉద్యోగ విరమణ వయసు 65 ఏండ్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దాంతో అంగన్‌వాడీలు మరో మారు పోరుకు సిద్ధమవుతున్నారు. కనీస వేతనం అమలు, సుప్రీం కోర్టు తీర్పు, ఉద్యోగ భద్రత ఇలా పలు సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేస్తున్నారు.

పనికి తగ్గ వేతనం ఏదీ..?

అసలు పని కంటే.. అదనపు పనులు ఎక్కువగా చేయాల్సి వస్తోందని అంగన్‌వాడీలు ఆవేదన చెందుతున్నారు. అంగన్‌వాడీ విధుల్లో భాగంగా 18 రికార్డులు రాయాల్సి ఉంది. కానీ అదనంగా ఆన్‌లైన్ ఎంట్రీల పేరు యాప్‌లో అప్లోడ్ చేయాల్సి వస్తోంది.

బతుకమ్మ, దసర పండగలు వచ్చాయంటే ప్రభుత్వ స్కీమ్‌లు, చీరలు పంపిణీ చేయడంతో సరిపోతుందని అంగన్‌వాడీలు వాపోతున్నారు. ఇంత చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



5జీ కాలంలో.. 2 జీతో వర్క్

అన్‌లైన్‌లో న్యూట్రిషన్ హెల్త్ ట్రాకర్ సిస్టమ్, పోషణ్ ట్రాకర్ యాప్‌ల ద్వారా మాతా, శిశుఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్‌లను తీసుకొచ్చింది. 2018లో డాటాను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసేందుకు 2జీ మొబైల్స్‌ను ఇచ్చింది. ప్రస్తుతం ఆ మొబైల్స్ పనిచేయకపోవడంతో అంగన్‌వాడీలు నానా అవస్థలు పడుతున్నారు. యాప్‌లో డేటా ఎంట్రీ చేయకపోతే జీతంలో కోత పెట్టడంతో అప్పులు చేసి మరి సొంతంగా మొబైల్స్ కొనుగోలు చేశామని అంగన్‌వాడీలు చెబుతున్నారు.

40 ఏండ్లుగా పనిచేస్తున్నా..



రూ.175 వేతనం ఉన్నప్పటి నుంచి పనిచేస్తున్నా. నా సర్వీస్ 40 ఏండ్లు పూర్తయింది. నేటికి నా జీతం రూ.13,650 మాత్రమే. ఇన్నాండ్లు కష్టపడినా ఫలితం లేదు. ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేదు. అత్తెసరు వేతనంతో కుటుంబం పస్తులుండాల్సిన పరిస్థితి. ప్రభుత్వ అవసరాలు తీర్చుతున్నా. మా బతుకుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

- రాజ్యలక్ష్మి, యాచారం మండలం, మేడిపల్లి సెంటర్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాల్సిందే



ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారిస్తామని చర్చలకు పిలిచి, అసలు సమస్యలు పక్కన పెట్టి ఒకట్రెండు హామీలను అసంపూర్తిగా అమలు చేస్తామంటే ఊరుకునేది లేదు. కనీస వేతనం అమలు, సుప్రీం కోర్టు తీర్పుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తాం. సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమం ఆపేది లేదు.

జయలక్ష్మి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బీసీలకు పెద్ద పీట వేయండి

- ఏఐసీసీకి పొన్నం వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీసీ సామాజికతరగతి అత్యధికంగా ఉన్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వారికి పెద్ద పీట వేయాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అధిష్టానాన్ని కోరారు. దీంతోపాటు వారి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బీసీ డిక్లరేషన్‌లో పొందుపరచాల్సిన అంశాలపై కాంగ్రెస్‌లోని బీసీ నేతలు చర్చించారు. అనంతరం కత్తి వెంకటస్వామి, నూతి శ్రీకాంత్, గాలి అనిల్‌కుమార్, గౌరీ సతీష్, ఈర్లపల్లి శంకర్, వెంకటేష్, మెట్టు సాయి కుమార్‌తో కలిసి పొన్నం విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే పీఏసీలో నిర్ణయం మేరకు అత్యధిక సీట్లు కేటాయించాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ అండగా ఉంటుందనే నమ్మకాన్ని బీసీ డిక్లరేషన్ ద్వారా కల్పిస్తామన్నారు.

నామినీల పేర్లను నమోదు చేయాలి

- బ్యాంక్‌లకు మంత్రి సీతారామన్ ఆదేశాలు

ముంబయి : ఆర్థిక సంస్థలు తప్పకుండా ఖాతాదారులకు సంబంధించిన నామినీల (వారసుల) పేర్లను తప్పకుండా నమోదు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. భవిష్యత్‌లో క్లెయిము చేసుకోని నగదు సమస్య రాకుండా బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థలు, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లతో సహా అన్ని ఆర్థిక సంస్థలు నామినీల పేర్లను తీసుకోవాలని ఆదేశించారు. తమ ఖాతాదారుల నామినీల పేర్లు, చిరునామాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలన్నారు.

అత్యవసర చర్యలు తీసుకోకుంటే అంతే

- సహాయక శిబిరాల్లో అంటువ్యాధుల విజృంభిస్తాయి
- వైద్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ : మణిపూర్‌లోని శిబిరాల్లో నివసిస్తున్న ప్రజలకు అంటువ్యాధుల విజృంభణపై వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటు వ్యాధులపై వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే డెంగ్యూ, ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. ప్రజలు నివసించే ఇరుకైన ప్రదేశాలు, మంచి నీరు, పారిశుధ్య సౌకర్యాల లేమి ఈ వ్యాప్తికి సహాయపడతాయని వారు చెప్పారు. రాష్ట్ర మాజీ ఆరోగ్య మంత్రి కూడా అయిన డాక్టర్ ఎం. నారా సింగ్ మాట్లాడుతూ.. "నేను ఆందోళన చెందుతున్నాను.

అంటువ్యాధులు విజృంభించవచ్చు. ముఖ్యంగా, డెంగ్యూ, జపనీస్ ఎన్సెఫాలిటిస్ వంటివి ఉన్నాయి. ఎటువంటి నివారణ చర్యలూ చేపట్టడం లేదు" అని ఆయన అన్నారు. డాక్టర్ నారా సింగ్ కూడా ఇండియన్ డాక్టర్స్ ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ (ఐడీపీడీ) అనే అసోసియేషన్‌లో సభ్యుడు. మణిపూర్ వెలుపలి నుంచి ఐడీపీడీ సభ్యులు కూడా సెప్టెంబర్ 1 మరియు 2 తేదీలలో రాష్ట్రాన్ని సందర్శించారు."శిబిరాల్లో సరైన ఏర్పాట్లు లేకుండా 60,000 మందికి పైగా ఉన్నారు. అందువల్ల వారు ఈ ఇన్ఫెక్షన్లన్నింటికీ గురవుతారు. ఇప్పటికే కొన్ని మలేరియా కేసుల నివేదికలు వస్తున్నాయి" అని డాక్టర్ నారా సింగ్ చెప్పారు.

రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు ప్రారంభమై సెప్టెంబర్‌లో ఐదో నెలలోకి చేరుకున్నాయి.ఇంఫాల్‌లో ఉన్న మరో ఐడీపీడీ సభ్యుడు డాక్టర్ మంగ్లేమ్ సింగ్ మాట్లాడుతూ.. "కొన్ని శిబిరాలకు మాత్రమే పైపుల ద్వారా నీటి సరఫరా ఉన్నది. మిగిలిన వారు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే తాగునీటిపైనే ఆధారపడాల్సి వస్తున్నది. అడ్డుకట్టల కారణంగా సరఫరా అస్తవ్యస్తంగా ఉండటమే కాకుండా.. ఇలా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిర్ధారించడం కష్టం" అని అన్నారు.

సెక్రటేరియట్‌లో యూనియన్ బ్యాంక్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ సముదాయ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ప్రారంభించారు. బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్‌రావు, రీజినల్ హెడ్ కె శ్రీధర్‌బాబు, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులకు ఉత్తమ సేవలు అందించేందుకు బ్యాంక్ అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బ్యాంక్‌లోని స్ట్రాంగ్ రూమ్, కంప్యూటర్ సెంటర్‌ను ఆమె పరిశీలించారు.

అదానీ కంపెనీల్లోని విదేశీ ఇన్వెస్టర్ల అదృశ్యం

మారిషస్ నుంచి ఆరు మాయం

సెబీకి సవాల్



న్యూఢిల్లీ : అదానీ కంపెనీల్లో డొల్ల సంస్థల పెట్టుబడులు మరోమారు నిరూపేతమయ్యాయి. అదానీ లిస్టెడ్ కంపెనీల్లో షేర్లను కొనుగోలు చేస్తూ.. కృత్రిమ ధరల పెంపునకు పాల్పడుతోన్న విదేశాల్లోని అజ్ఞాత ఇన్వెస్టర్లు అదృశ్యమయ్యారు. అదానీ సంస్థలలో షేర్లను కొనుగోలు చేస్తోన్న ఎనిమిది విదేశీ ఫండ్‌లలో ఆరు సంస్థలు మాయమయ్యాయని మింట్ ఓ కథనంలో వెల్లడించింది. ఇందులో బెర్ముడా, మారిషస్ ఫండ్ సంస్థలున్నాయి. గతేడాది మారిషస్ ఆధారిత రెండు సంస్థలు మూత పడ్డాయి. మూడోది మూసివేసే ప్రక్రియలో ఉందని మిట్ రిపోర్ట్ చేసింది. 2020లో అదానీ గ్రూప్ కంపెనీలలో విదేశీ సంస్థల హోల్డింగ్‌లపై మార్కెట్స్ రెగ్యులేటర్ దర్యాప్తు ప్రారంభించిన తర్వాత అవి మూతపడటంతో అదానీ కంపెనీల్లో అజ్ఞాత పెట్టుబడులకు మరింత బలం చేకూరినట్లయ్యింది. ఈ పరిణామం ఈ పెట్టుబడి సంస్థల అంతిమ లబ్ధిదారులను గుర్తించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి సవాలుగా మారింది. మింట్ కథనం ప్రకారం.. మారిషస్ నుంచి అదానీ కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టిన అసెంట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ జూన్ 2019 నుంచి అదృశ్యమయ్యింది. లింగో ట్రేడింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ మార్చి 2015లో మూసివేయబడింది.

మిడ్ ఈస్ట్ ఓషన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ గతేడాది ఆగస్టులో చిరునామా లేకుండా పోయింది. ఇఎం రిసర్జెంట్ ఫండ్ గతేడాది ఫిబ్రవరిలో మూసివేయబడింది. ఆసియా విజన్ ఫండ్ మూసివేసే ప్రక్రియలో ఉంది. అదానీ గ్రూపులో డొల్ల, దొంగ పెట్టుబడులపై ఇటీవల ఆర్గనైజ్డ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌లో రహస్యంగా పెట్టుబడి పెట్టిన ఇద్దరు వ్యక్తులు.. అదానీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని వెల్లడించింది. గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ సంస్థల్లో పెట్టుబడులు కలిగి ఉన్నారని పేర్కొంది. సెబీ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిపింది. అదానీ అక్రమాలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌పైనా సుప్రీంకోర్టు విచారిస్తున్న విషయం తెలిసిందే.

కాగా.. సుప్రీం ఆదేశాల మేరకు అదానీ కంపెనీల్లో విదేశీ పెట్టుబడులపైనా సెబీ దర్యాప్తు జరుపుతోంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించి మరింత సమాచారం దొరకాల్సి ఉందని సెబీ ఇటీవల అత్యున్నత న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లోనూ పేర్కొంది. కాగా.. అదానీ కంపెనీ షేర్లలో అజ్ఞాత పెట్టుబడులపై విచారిస్తోన్న సెబీకి అదృశ్య ఇన్వెస్టర్లను కనుగొనడం పెద్ద సవాల్‌గా మారనుంది. ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన గౌతం అదానీ ఆర్థిక అక్రమాలు, షేర్ల ధరల కృత్రిమ పెంపునపై అనేక రిపోర్టులుగా రాగా.. ఇప్పటికీ ఎక్కడా కూడా పారదర్శకంగా విచారణ జరగడం లేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే.

బిజినెస్

చిన్న పట్టణాల్లోనూ స్టాక్ మార్కెట్లపై ఆసక్తి

స్థానిక భాషల్లోనూ సేవలు

టెక్నాలజీపై ఏటా రూ.1,000 కోట్ల పెట్టుబడులు

ఎన్ఎస్ఇ సిఇఒ ఆశిష్ కుమార్ వెల్లడి



ముంబయి : స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు చిన్న పట్టణాల్లోని ఇన్వెస్టర్లు కూడా ఆసక్తి చూపుతున్నారని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఇ) మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఆశిష్ కుమార్ చౌహాన్ అన్నారు. ఒకప్పుడు మెట్రో సిటీలు, పెద్ద నగరాల్లోని వారు మాత్రమే స్టాక్ మార్కెట్లపై అవగాహన, ఆసక్తి కలిగి ఉండేవారన్నారు. ఇటీవలి కాలంలో చిన్న పట్టణ ప్రాంతాల్లోని మదుపర్లు ఎక్కువగా నమోదయ్యారని వెల్లడించారు. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఇ ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఆశిష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ట్రేడింగ్ కోసం రిజిస్టర్ చేసుకున్న మదుపర్లలో 60 శాతం మంది 50 పెద్ద నగరాలకు బయటి ప్రాంతాలు, పట్టణాల్లోని వారే ఉన్నారన్నారు. మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తాము స్థానిక భాషల్లోనూ ఎన్ఎస్ఇ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇప్పటికే హిందీ, మరాఠీ భాషలను ప్రారంభించామని.. భవిష్యత్తులో ఎక్కువగా మాట్లాడే తెలుగు, తమిళం, కన్నడ ఇతర భాషల్లోనూ ఎన్ఎస్ఇని అందుబాటులోకి తేనున్నామన్నారు. ప్రతి రోజూ సగటున 2-3 కోట్ల మంది ఎన్ఎస్ఇ వెబ్‌సైట్‌ను సందర్శిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు 1,300 నుంచి 1,500 కోట్ల మేర లావాదేవీలు జరుగుతున్నాయన్నారు.

హల్దీరామ్స్‌పై టాటా గ్రూపు దృష్టి..!

- మెజారిటీ వాటా స్వాధీనానికి చర్చలు

న్యూఢిల్లీ : ప్రముఖ స్నాక్స్ తయారీ కంపెనీ హల్దీరామ్స్‌పై టాటా గ్రూపు కన్ను పడింది. ఆ సంస్థల్లోని మెజారిటీ వాటాలను కొనుగోలు చేయడానికి చర్చలు జరుపుతోన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. హల్దీరామ్స్‌లో 51 శాతం వాటాల స్వాధీనానికి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కంపెనీ ఆసక్తి చూపుతోంది. కాగా.. హల్దీరామ్ 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.80వేల కోట్లు) విలువగా పేర్కొన్నట్లు సమాచారం. హల్దీరామ్స్ చెప్తోన్న విలువ చాలా ఎక్కువగా ఉందని.. అంత ఉండకపోవచ్చని టాటా గ్రూపు పేర్కొందని తెలుస్తోంది. కాగా.. ఈ వార్తలను టాటా గ్రూపు ప్రతినిధి కొట్టిపారేశారు.

సహాయ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉండాలి

- గవర్నర్ డాక్టర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రక్షిత, సహాయ చర్యల్లో చురుగ్గా పాల్గొనాలని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ రెడ్‌క్రాస్ వాలంటీర్లకు పిలుపునిచ్చారు. బుధవారం ఆమె రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర, జిల్లాల బాధ్యులతో ఆమె వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరంలో ఉన్న వారి కోసం హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

చంద్రయాన్-3కి ముందే 'భారత్' ప్రయత్నాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశం పేరును 'ఇండియా'కు బదులుగా భారత్ అని పిలిచే చర్యలు చంద్రయాన్-3 విజయవంతమవడానికి ముందే ప్రారంభమయ్యాయి. ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా, గ్రీస్ దేశాల్లో పర్యటించేందుకు వెళ్లినపుడే 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని రాశారు. అయితే జీ20 దేశాధినేతలకు రాష్ట్రపతి భవన్ పంపించిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని కనిపించడంతో మాత్రమే ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ప్రధాని మోడీ గత నెల 22 నుంచి 25 వరకు దక్షిణాఫ్రికా, గ్రీస్ దేశాల్లో పర్యటించారు. జొహెన్నస్‌బర్గ్‌లో 15వ బ్రిక్స్ సమావేశాలకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ నోటిఫికేషన్‌లో 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని రాశారు. చంద్రయాన్-3 గత నెల 23న విజయవంతం అయింది. ఇదిలావుండగా, జీ20 నేతల సమావేశంలో పాల్గొనే భారతీయ అధికారులకు జారీ చేసే గుర్తింపు కార్డుల్లో 'ఇండియన్ అఫిషియల్'కు బదులుగా 'భారత్ అఫిషియల్' అని రాశారు. మోడీ ఈ నెల 6, 7 తేదీల్లో ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. ఆసియన్ ఇండియా సమ్మిట్, ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లలో ఆయన పాల్గొంటారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ నోటిఫికేషన్‌లో కూడా ఆయనను 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' గానే పేర్కొంది.

బొడ్రాయి పండుగలో దళితులకు అవమానం

- పట్టినాగులపల్లిలో అగ్రవర్ణాల దాడి
- పోలీస్ స్టేషన్‌లో దళితుల ఫిర్యాదు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-గండిపేట్

హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగుల పల్లిలో బొడ్రాయి పండుగ సందర్భంగా దళితులకు అవమానం జరిగింది. దళితులు బోనాలు తీసుకెళ్తున్న సందర్భంగా అగ్రవర్ణాల వారు కొందరు దాడి చేశారు. దళిత మహిళలు బోనాలు తీసుకెళ్లేందుకు వీల్లేదంటూ అవమానించారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. అగ్రకులస్తులు బోనాలు చేసిన తర్వాత మీరు చేసుకోవాలంటూ చెప్పడంతో ఉద్రిక్త వాతవారణం నెలకొంది. తమను కులం పేరుతో దూషించారని దళిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ కిందపడేశారని వాపోయారు. తమకు న్యాయం చేయాలంటూ దళితులందరూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

హోంగార్డులను క్రమబద్ధీకరించండి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హోంగార్డులను శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. వారి సేవలను గుర్తించడంతోపాటు సకాలంలో వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఈమేరకు సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. ఇతర పోలీసులతో సమానంగా వారు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

విధి నిర్వాహణలో మరణించిన కుటుంబాలకు కారుణ్య నియామక అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కానిస్టేబుళ్లు పొందుతున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవీ కూడా హోంగార్డులకు వర్తించడం లేదని తెలిపారు. దీంతో పదవీ విరమణ తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. వేతన సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రత్యేకంగా రూ. 10 లక్షలు ఇవ్వాలనీ, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఉపాధ్యాయ బదిలీలకు 81,069 దరఖాస్తులు

- కొత్తగా 6,968 మంది అప్లై
- అత్యధికంగా రంగారెడ్డి నుంచి 4,722 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు మంగళవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 81,069 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో కొత్తగా 6,968 మంది ఉపాధ్యాయులున్నారు. అయితే గతంలో దరఖాస్తు చేసిన వారిలో 70,762 మంది అప్లికేషన్లను సవరించారు. 3,339 మంది దరఖాస్తులను సవరించలేదు. అయితే అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 4,722 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత నల్లగొండ నుంచి 4,416 మంది, నిజామాబాద్ నుంచి 4,088 మంది, సంగారెడ్డి నుంచి 4,038 మంది ఉపాధ్యాయులు అప్లై చేసిన వారిలో ఉన్నారు. బదిలీల కోసం అత్యల్పంగా ములుగు జిల్లాలో 781 మంది దరఖాస్తు చేశారు. ఒకే పాఠశాలలో సెప్టెంబర్ ఒకటి నాటికి కనీసం రెండేండ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసేందుకు అర్హులుగా ఉన్న విషయం తెలిసిందే. ఒకే పాఠశాలలో గెజిటెడ్ హెచ్‌ఎంలు ఐదేండ్లపాటు మిగతా ఉపాధ్యాయులు ఎనిమిదేండ్లు పనిచేస్తే తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఉద్యోగ విరమణకు మూడేండ్లలోపు సర్వీసు ఉన్న వారికి బదిలీ నుంచి మినహాయింపు ఉంటుంది.

చేదెక్కుతున్న చక్కెర

ఆరేండ్ల గరిష్ట స్థాయికి చేరిక • వర్షాభావ పరిస్థితులే కారణం



న్యూఢిల్లీ : చక్కెర చేదెక్కుతోంది. దేశంలో చక్కెర ధర మంగళవారం నాడు ఆరు సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. రుతుపవనాలు బలహీనంగా ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. గత పక్షం రోజులలోనే చక్కెర ధరలు మూడు శాతం పెరిగాయి. 2017 అక్టోబర్ తర్వాత తొలిసారిగా మెట్రిక్ టన్ను పంచదార ధర రూ.37,760కి చేరింది. కాగా వచ్చే నెలలో పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా దేశంలో చాలినన్ని నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది.

చెరకు పంటను అత్యధికంగా సాగు చేసే మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాలలో వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడి తగ్గే అవకాశం ఉంది. దీంతో అక్టోబర్ 1న ప్రారంభమయ్యే కొత్త సీజన్‌లో చక్కెర ఎగుమతులపై కేంద్రం నిషేధం విధిస్తుందని అంటున్నారు. 'కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గిపోతుందని చక్కెర మిల్లుల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. దీంతో తక్కువ ధరకే పంటను విక్రయించేందుకు సిద్ధపడుతున్నాయి' అని బాంబే చక్కెర వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అశోక్ జైన్ చెప్పారు.

అలిగిన ఎంపీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇప్పుడిప్పుడే గాడిలో పడిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటొరెడ్డికి కీలక పదవుల్లో అధిష్టానం మొండి చెయ్యి చూపింది. దీంతో అలిగి ఏ సమావేశానికీ రావడం లేదు. స్క్రీనింగ్‌కి తన అభిప్రాయాన్ని చెప్పలేదు. తన దరఖాస్తును కూడా వ్యక్తిగత సహాయకునితో పంపించారు. ఏఐసీసీ నియమించిన కీలక పదవుల్లో ఆయనకు చోటు దక్కకపోవడంతో ఆవేదనకు గురయ్యారు. కొత్తగా పునర్ వ్యవస్థీకరించిన ఏఐసీసీలో, ఎన్నికల సమయంలో నియమించిన కీలకమైన కేంద్ర ఎన్నికల కమిటీ, రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీల్లో ఆయనకు చోటు దక్కలేదు. గత కొన్ని రోజులుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్‌ను కూడా ఆయన కలవలేదు. కోమటిరెడ్డితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కోమటిరెడ్డి ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాల పట్ల వారి వద్ద ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన్ను బుజ్జగించేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ రంగంలోకి దిగారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామంటూ ఆయన హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

జూనియర్ లెక్చరర్ల వేతనాలు వెంటనే చెల్లించండి : సీఎం కేసీఆర్‌కు రేవంత్ లేఖ

తెలంగాణలో కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ కాంట్రాక్టు ఉద్యోగులు, జూనియర్ లెక్చరర్లు కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. బుధవారం ఈమేరకు సీఎంకు రేవంత్ లేఖ రాశారు. ప్రత్యేక రాష్ట్రం రాగానే ఒక్క సంతకంతో అందరినీ రెగ్యులర్ చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 2014 టీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని చేర్చినట్టు తెలిపారు.

ఆశించినట్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందనీ, కానీ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను మాత్రం రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నా సకాలంలో జీతాలు లేక వందలాది మంది అవస్థలు పడుతున్నారు. నెలల తరబడి జీతాలు రాక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. ఈఎంఐలు సకాలంలో కట్టలేక, ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో బాధాకరం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసలు ఏ రోజు జీతం పడుతుందో కూడా తెలియని దుస్థితి వచ్చింది. ఇదేనా ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటే? అని ప్రశ్నించారు.ఇది ధనిక రాష్ట్రమని చెప్పుకోవడమే తప్ప కాంట్రాక్టు లెక్చరర్స్‌కు వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. వారికి సకాలంలో జీతాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలవడమే కాక, వారి తరపున ప్రత్యక్ష కార్యాచరణకు సైతం సిద్ధమవుతుంది' అని రేవంత్ హెచ్చరించారు.

నేడు పాదయాత్రలు చేయండి

పార్టీ శ్రేణులకు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతమై...ఏడాది గడిచిన సందర్భంగా గురువారం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పాదయాత్రలు చేయాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ లేఖలో సూచించిన విధంగా జిల్లా కేంద్రాలలో సాయంత్రం 5 గంటల నుంచి 6గంటల వరకు పాదయాత్రలు, తర్వాత భారత్ జోడో బహిరంగ సభలు నిర్వహించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విషయంలో ఏఐసీసీ సూచనలను కచ్చితంగా పాటిస్తూ పెద్దఎత్తున కార్యక్రమా లు నిర్వహించి, వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, పేపర్ క్లిప్స్ గాంధీభవన్ మెయిల్, వాట్సాప్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు.

17న తుక్కుగూడలో భారీ బహిరంగ సభ

హైదరాబాద్‌కు చేరుకున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ...బుధవారం సాయంత్రం పార్టీ నేతలతో కలిసి 17న నిర్వహించబోయే బహిరంగ సభ కోసం గచ్చిబౌలి స్టేడియాన్ని పరిశీలించారు. ఆ తర్వాత తుక్కుగూడలోని స్థలాన్ని సైతం పరిశీలించారు. అనంతరం పార్టీ సీనియర్లతో సమావేశమై తుక్కుగూడలో బహిరంగ సభను నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 16, 17 తేదీలలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశాలు, ఏర్పాట్లపై సీనియర్ నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఇతర నేతలు ఉన్నారు. ఇప్పటికే పరేడ్ గ్రౌండ్, ఎల్బీ స్టేడియంలో సభ నిర్వహణ కోసం అనుమతి కోరిన టీపీసీసీ నేతలు... జాతీయ నేతల సూచనల ఆధారంగా సభా వేదికను నిర్ణయించనున్నారు. అంతకు ముందు శంషా బాద్ విమానాశ్రయంలో కేసీ వేణుగోపాల్‌కు రేవంత్ రెడ్డి, ఠాక్రే, భట్టి విక్రమార్క, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

రాజ్యాంగంపై మోడీ సర్కార్ దాడి

- దళితుల సామాజిక భద్రత నిర్వీర్యం : సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనరసింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాలనరసింహ విమర్శించారు. దేశంలోని దళితుల ఆర్థిక స్థితిని, సామాజిక భద్రతను నిర్వీర్యం చేస్తూ విద్వేషాలను రెచ్చగొడుతున్నదని చెప్పారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో రాజ్ బహదూర్‌గౌర్ హాల్‌లో బుధవారం అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాజరత్నం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాలనరసింహ మాట్లాడుతూ నాగ్‌పూర్ కేంద్రంగా రిజర్వేషన్ విధానాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అందులోనే భాగంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తున్నారని చెప్పారు. దీంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు లేకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు.

దళిత, ఆదివాసీలను ఆర్థికంగా అణగదొక్కాలని ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కూడా రద్దు చేసిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో అణగారిన వర్గాల వాటా ఏటా తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్ల మోడీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై అసమానతలు, అణచివేతలు, వివక్ష, దాడులు, నేరాలు రెట్టింపయ్యాయని అన్నారు. బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారానే రాజ్యాంగాన్ని రక్షించుకుంటామనీ, దళితుల హక్కులు పరిరక్షించబడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మారుపాక మాట్లాడుతూ వచ్చేనెల 20న హైదరాబాద్‌లో 'దళితుల అభివృద్ధి-ప్రభుత్వాలు'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తామని అన్నారు. దళితుల సమస్యల పరిష్కారానికి ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కె యేసురత్నం, బి లక్ష్మీపతి, కె సహదేవ్, జె కుమారస్వామి, వై ఉషశ్రీ, కె రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాలో తెలంగాణ స్టూడెంట్స్‌కు నో ఎంట్రీ

- మంత్రి హరీశ్‌రావు జోక్యం చేసుకోవాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డెంటల్ సర్జన్ మాస్టర్ డిగ్రీ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటాలో తెలంగాణ విద్యార్థులకు డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఒక్క సీటు కూడా కేటాయించకుండా అన్యాయం చేసిందని ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ మంజూర్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుకు ఒక వినతిపత్రం సమర్పించారు. బీ కేటగిరీ భర్తీని నీట్ పీజీ (ఎండీఎస్ 2023) ర్యాంకుల ప్రకారం భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చిన సదరు యూనివర్సిటీ, మేనేజ్‌మెంట్ కోటా సీట్ల తుది మెరిట్ జాబితాలో ఉస్మానియా విద్యార్థులు మాత్రమే ఎస్1ఏ కేటగిరీకి అర్హులని తెలిపినట్టు గుర్తు చేశారు. అయితే ఆ కేటగిరీలో సీట్లు లేవని తిరిగి ప్రకటిస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణలో మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లను ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు కేటాయించినట్టు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ర్యాంకులు, ప్రతిభ ఆధారంగా కాకుండా తెలంగాణ విద్యార్థులను పక్కన పెడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

13న ప్రభుత్వ వైద్యుల మహాధర్నా

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా ఆస్పత్రి ఆవరణలో ఈ నెల 13న మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం సెంట్రల్ కోర్ కమిటీ బుధవారం సమావేశమైంది. ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణం, పీఆర్సీ ఎరియర్స్ పెండింగ్ విషయాలను కమిటీ ప్రతినిధులు చర్చించారు. అనంతరం ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వానికి నోటీసులిచ్చి నెల గడుస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల విడుదల చేసిన అవతవకలతో కూడుకున్న జీవో నెంబర్ 142ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ జీవోతో వైద్యులకు, వైద్య సిబ్బందికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయాలు రద్దు చేయడం, అందులో ఉన్న సిబ్బందిని ఇతర ప్రదేశాలకు పంపించడం ద్వారా అన్ని క్యాడర్లకు రాబోయే కాలంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. వైద్య విధాన పరిషత్‌లో పనిచేసే ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేంద్రానికి అపరిమిత అధికారాలు

- 'ఒకే దేశం...ఒకే ఎన్నిక'పై పినరయి
- రాజ్యసభ ప్రాముఖ్యత ప్రశ్నార్థకమవుతుందని వ్యాఖ్య
- ప్రజాస్వామ్య శక్తులన్నీ ప్రతిఘటించాలని పిలుపు



తిరువనంతపురం : ఒకే దేశం...ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేయా లన్న బీజేపీ ప్రభుత్వ ఆలో చనను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యతిరే కించారు. ఈ యోచన కేంద్రానికి అడ్డూ అదుపూ లేని అపరిమిత అధికారా లు కట్టబెడుతుందని విమ ర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ముందుకు వచ్చి గళం విప్పాలని ఆయన కోరారు. బీజేపీ ప్రభుత్వ ఆలోచన భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమి స్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజాస్వామ్య శక్తులన్నీ దీనిని గట్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దాలన్న సంఘ్ పరివార్ ప్రయత్నాలు దాని నీచమైన అజెండాను ప్రతిబింబిస్తున్నాయి. తన అధికారాన్ని పటిష్టం చేసుకునేం దుకు సంఘ్ పరివార్ మన రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలను ధ్వంసం చేయాలని చూస్తోంది. ఈ విషపూరిత ప్రయత్నాలను వ్యతిరేకించేందుకు మనమంతా సంఘటితం కావాలి. భారత రిపబ్లిక్‌కు పునాదిగా ఉన్న సూత్రాలను పరిరక్షించుకోవాలి' అని పినరయి 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆంక్షలకు తలవంచేందుకు నిరాకరించే రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచి, ఆయా రాష్ట్రాలలో దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అజెండాను సిద్ధం చేశారని విమర్శించారు. సంఘ్ పరివార్ చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలు రాజ్యసభ ప్రాముఖ్యతను ప్రశ్నార్థకం చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరు సమయాలలో జరుగుతాయని, దీనివల్ల పార్లమెంట్ ఎగువ సభలో వివిధ పార్టీల బలా బలాలలో తేడా వస్తుందని తెలిపారు. లోక్‌సభకు, రాష్ట్రాల శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే రాజ్యసభ రాజకీయ వైవిధ్యం కనుమరుగవు తుందని వివరించారు. ఈ సంవత్సరం చివరలో జరిగే ఐదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలో ఓటమి తప్పదన్న భయం తోనే బీజేపీ హడావిడిగా జమిలి ఎన్నికలను తెర పైకి తెచ్చిం దని పినరయి వ్యాఖ్యానించారు. ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో ఓటమి పొందితే రాబోయే లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం పడుతుందేమోనని బీజేపీ ఆందోళన చెందుతోందని చెప్పారు. సంఘ్ పరివార్ కోరుకుంటున్నట్లు దేశ ఎన్నికల వ్యవస్థను నాశనం చేయడానికి రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య క్రమం అంగీకరించబోవని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ వైవిధ్యాన్ని నాశనం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను దేశంలోని ప్రజాస్వామ్య శక్తులన్నీ ప్రతిఘటిం చాలని పినరయి విజయన్ పిలుపునిచ్చారు.

సకాలంలో జీతం అందక ఇబ్బందులతో.. ఆత్మహత్యకు యత్నించిన.. హెూంగార్డు మృతి



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

హైదరాబాద్‌లోని గోషామహల్‌లో మంగళవారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన హెూంగార్డు రవీందర్ బుధవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీకి చెందిన రవీందర్ చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్నేండ్లుగా హెూంగార్డ్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే ఈ నెల వేతనం సకాలంలో అందకపోవడంతో రవీందర్ మంగళవారం గోషామహల్‌లోని హెూంగార్డు కమాండెంట్ ఆఫీస్‌కు వెళ్లాడు. అక్కడ పై అధికారులను తన వేతనం గురించి అడగ్గా చెక్కులు పంపించామని.. ఒకటి లేదా రెండు రోజుల్లో వేతనం జమవుతుందని చెప్పినట్టు తెలిసింది. అయితే, వేతనం ఆలస్యమవడంతో బ్యాంకు ఈఎంఐ చెల్లింపు ఆలస్యమైందన్న మనస్తాపంతో ఆఫీస్ నుంచి బయటకు వచ్చిన రవీందర్.. పెట్రోల్ ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన అక్కడి సిబ్బంది వెంటనే మంటలు ఆర్పి అతన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రవీందర్ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింగ్ అడ్మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు నర్సింగ్ స్కూళ్లలో 2023 - 2024 విద్యా సంవత్సరానికిగానూ జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) ట్రైనింగ్ మూడేండ్ల కోర్సులో ప్రవేశానికి తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 16 వరకు అందుబాటులో ఉంటుందని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరింది. డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులను ప్రభుత్వ స్కూళ్లలో సెప్టెంబర్ 19లోగా, ప్రయివేటు స్కూళ్లలో అక్టోబర్ 10లోగా సమర్పించాలని పేర్కొంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అక్టోబర్ 4 నాటికి పూర్తవుతుందని 2023-2024 విద్యా సంవత్సరానికి తరగతులు అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. మరిన్ని వివరాల కోసం మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అధికారిక వెబ్‌సైట్ http://dme. telangana.gov.iఅని సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

అగ్రిగోల్డ్ కేసులో చార్జిషీటు దాఖలు చేసిన ఈడీ

- ముగ్గురు ప్రమోటర్ల పైన అభియోగాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర రాష్ట్రాలు కలిపి లక్షలాది మంది డిపాజిటర్ల నెత్తిన కుచ్చుటోపి తొడిగిన అగ్రిగోల్డ్ కేసులో ఈడీ అధికారులు నాంపల్లి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. అధిక మొత్తంలో వడ్డీలు చెల్లిస్తామంటూ అగ్రిగోల్డ్ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన డిపాజిటర్ల నుంచి వందల కోట్ల రూపాయలను సేకరించి మోసగించింది. దాదాపు 32 లక్షల మంది డిపాజిటర్ల నుంచి రూ.6 వేల కోట్లకు పైగా డిపాజిట్లను సేకరించిన ఈ సంస్థ ప్రమోటర్లు బోర్డు తిప్పేశారు. ఈ సంస్థపై వచ్చిన ఫిర్యాదుల మేరకు సీఐడీ అధికారులు కేసును నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. కాగా, అగ్రిగోల్డ్ ప్రమోటర్లు మనీలాండరింగ్‌కు కూడా పాల్పడ్డారనే అభియోగంపై ఈడీ అధికారులు సైతం రంగంలోకి దిగి దర్యాప్తు నిర్వహించారు. అంతేగాక, ఈ సంస్థకు సంబంధించిన కోట్ల రూపాయల ఆస్తులను కూడా జప్తు చేశారు. అనంతరం దర్యాప్తును పూర్తి చేసిన ఈడీ అధికారులు నాంపల్లి కోర్టులో ముగ్గురు ప్రమోటర్లు అవ్వారు వెంకట రమణ, అవ్వారు వరప్రసాద్, శేషగిరిరావులపై అభియోగాలను మోపుతూ చార్జిషీటును దాఖలు చేశారు.





'గులాబీ'లో గుబులు

అధికార బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి గళం తారాస్థాయికి చేరింది. టికెట్ల కేటాయింపు పూర్తయిన నాటి నుంచి అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇన్నాండ్లు టికెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఫలితంగా వారి అనుచరులు బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారు. మంచిర్యాలలో ఈ పరిస్థితి మరింత అధికమవుతోంది. తాజాగా హాజీపూర్ జడ్పీటీసీ శిల్ప, మాజీ జెడ్పీటీసీ ఆశాలత, దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశమైంది. వీరితోపాటు ఖానాపూర్ నియోజకవర్గంలోనూ గులాబీ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరడం అధికార పార్టీలో అసమ్మతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా ఏడింటిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే బీఆర్ఎస్ అధిష్టానం మళ్లీ టికెట్లు కేటాయించింది. ఖానాపూర్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లను మార్చి కొత్త వారికి టికెట్లు ఇచ్చింది. మార్చిన స్థానాలతోపాటు తాజాగా సిట్టింగ్‌లకు కేటాయించిన స్థానాల్లోనూ ఈసారి తమకు పార్టీ టికెట్లు వస్తాయని అనేక మంది ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు. మూడు స్థానాల్లో మినహా మిగతా చోట్ల కొత్త వారిని అధిష్టానం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఆయా స్థానాలు ఆశించిన పలువురు నేతలు అసంతృప్తిలో ఉన్నారు. మంచిర్యాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మరోసారి టికెట్ దక్కింది. ఈ స్థానం నుంచి మాజీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పుస్కూరి రామ్మోహన్‌రావు ఆశించారు. కానీ అధిష్టానం ఈయన పేరును పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఆయన అనుచరులు, ముఖ్య కార్యకర్తలు గులాబీ పార్టీని వీడి హస్తం పార్టీలో చేరిపోయారు. ఖానాపూర్ నియోజకవర్గంలోనూ పలువురు బీఆర్ఎస్ పార్టీనీ వీడారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు టికెట్ లభించకపోడంతో ఆమె అనుచరులు, నాయకులు కొందరు కాంగ్రెస్‌లో చేరారు. జన్నారం మాజీ ఎంపీపీ శంకరయ్య, అనుచరులు హస్తం పార్టీలో చేరిపోయారు. కడెం మండలంలోనూ పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముథోల్‌లోనూ సిట్టింగ్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి అసమ్మతి సెగ తగిలింది. ఆయనకు టికెట్ ఇవ్వకూడదని ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఇలా పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ టికెట్లు దక్కని వారు అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉండగా.. మరికొందరు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది.

టికెట్ల కేటాయింపుపై ఆశావహుల్లో అసంతృప్తి

- వేరే పార్టీలోకి అధికార పార్టీ నేతలు
- మంచిర్యాల టికెట్ బీసీలకివ్వాలని డిమాండ్
- స్వతంత్రంగా బీసీ అభ్యర్థిని బరిలో నిలిపేందుకు సమాయత్తం

మంచిర్యాలలో ఏకతాటిపై బీసీలు..!

మంచిర్యాల నియోజకవర్గంలో 20ఏండ్లకు పైబడి అగ్రవర్ణాలే ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ప్రధాన పార్టీలన్నీ వారికే టికెట్లు కేటాయించడంతో ఇందులో ఎవరు గెలిచినా అగ్రవర్ణాల వ్యక్తే ఎమ్మెల్యేగా ఉంటున్నారని బీసీలు భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బీసీల ఓట్లు గణనీయంగా ఉన్నప్పటికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించడం లేదు. గతంలో లక్సెట్టిపేట నియోజకవర్గం ఉన్న సమయంలో 1978లో జనతా పార్టీ నుంచి చుంచు లక్ష్మయ్య ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ బీసీల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నియోజకవర్గాల పునర్విభజనలో మంచిర్యాల నియోజకవర్గ కేంద్రంగా మారినా.. పరిస్థితిలో మార్పులు రావడం లేదని బీసీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మెజార్టీ సామాజిక తరగతులైన పెరిక, మున్నూరుకాపు, పద్మశాలి, ముదిరాజ్, యాదవులు, గౌడ్ తదితర బీసీ తరగతులందరూ ఏకమై మంచిర్యాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అధికార బీఆర్ఎస్ పార్టీ టికెట్ బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి సైతం బీసీలకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రానున్న ఎన్నికల్లో బీసీ వ్యక్తిని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిపి మద్దతు తెలుపుతామని ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

జంగయ్యకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పి. జంగయ్య హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. 2005వ బ్యాచ్‌కు చెందిన జంగయ్య ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ బ్రాంచ్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి.. ఇటీవల నూతనంగా ఏర్పాటైన నాగోలు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించింది. ఈ క్రమంలో జంగయ్యను బుధవారం నాగోల్ సీఐ సి. వెంకటేశ్వర్లు, ఎస్ఐ టి.శ్రీనివాసులు శాలువా తో సన్మానించారు. తర్వాత హెడ్ కానిస్టేబుల్ బ్యాడ్జిని అందజేశారు. అనంతరం జంగయ్యను తోటి సిబ్బంది అభినందించారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీలోని ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా. అధికారులు, ప్రజా ప్రతినిధులెవ్వరూ పట్టించుకోకపోవడంతో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో బుధవారం రోడ్డుకు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.

వినాయక చవితి ఉత్సవాలకు

గ్రేటర్ హైదరాబాద్‌లో అన్ని ఏర్పాట్లు చేస్తాం



• మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేటర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... వినాయక చవితి పండుగ ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సూచించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. హెచ్ఎండిఏ ద్వారా స్టాటిస్టిక్స్ మొబైల్ క్రేన్లు గత ఏడాది కంటే అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై బారీకేడ్, శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్స్, మొబైల్ ట్రీ కటింగ్, ప్రూనింగ్, ఆరోగ్య శిబిరాలు, బోట్స్, స్విమ్మర్ లు, నిరంతరంగా విద్యుత్తు సరఫరా, వీధి లైట్స్, పాట్ హోల్స్, రోడ్డు మరమ్మత్తులు, అగ్ని మాపక యంత్రాలు, త్రాగు నీటి సరఫరా తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వాసులు కన్నుల పండుగ జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్, హెచ్ఎండీఏ, ఆర్.అండ్.బీ, మెట్రో, జలమండలి, హెల్త్, అగ్నిమాపక శాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ ఇక్కట్లు..





నవతెలంగాణ - నాగోల్

నాగోల్, ఉప్పల్ ప్రధాన రహదారి నుండి ఓఆర్ఆర్ వైపు వెళ్లే రేడియల్ రోడ్డులో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య పెరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. నాగోల్ నుండి ఉప్పల్ వెళ్లే ప్రధాన రహదారి నాగోల్ ఫ్లైఓవర్ నుండి మహంకాళి దేవాలయం, బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తాల మీదుగా ఓఆర్ఆర్ వైపు అలాగే మన్సురాబాద్ వైపున ట్రఫిక్ సమస్య పెరిగిపోయిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోజు రోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో రోడ్లు ఇరుకు అయి ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దానికి తోడు రేడియల్ రోడ్డుకు ఇరువైపులా ఫంక్షన్ హాల్స్ ఉండడంతో..ఏదైనా ఫంక్షన్ జరిగిందంటే ఆరోజు ఆ రోడ్డు అంతా ట్రాఫిక్‌తో బిజీగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. నాగోల్ నుండి ఓఆర్ఆర్ గుండా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో బండ్లగూడ, ఆనంద్ నగర్ చౌరస్తాలు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలు ఇబ్బందులు పెరిగాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల సంఖ్య పెరుగుతుండడం..దీని నివారణకు ఇరుకు రోడ్లలో వన్ వే సౌకర్యాన్ని కల్పిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని పలువురు వాహనదారులు తమ అభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కాకముందే ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

' కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఐఆర్(భృతి) ఇవ్వాలి'

నవతెలంగాణ-తుర్కయంజాల్

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఐఆర్(భృతి) ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్-పే తదితర సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలను కేటగిరీల వారిగా చెల్లించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కమిషనర్ శ్రీకాంత్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర ధరలతో పోలిస్తే..మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న వేతనం ఏ మూలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ. 21వేలు ఇస్తున్నట్లుగా తెలంగాణలో కూడా రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నియమించబోయే రెండోవ పీఆర్సీ కమిషన్ సిఫారసులలో భాగమైన ఐఆర్(మధ్యంతర భృతి)ని పర్మినెంట్ ఉద్యోగులతోపాటు మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూంలతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వర్తింపజేయాలని కోరారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను మున్సిపల్ అధికారులు, పాలకవర్గాలు జోక్యం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ నిర్వహించి.. రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మేతరి దాసు, శీలం.నగేష్, యూనియన్ జిల్లా నాయకులు నవీన్ కుమార్, సీఐటీయూ నాయకులు నక్కల్ల యాదగిరి, ఎంజె.ప్రకాష్ కారత్, పి.జగన్, కార్మిక నాయకులు రవిచందర్, అర్జున్ శివ మహిపాల్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



దిల్‌సుఖ్ నగర్‌లో ఎల్ఐసీ 67వ వారోత్సవాలు



నవతెలంగాణ - ఎల్బీనగర్

భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ) 67వ వారోత్సవాలు దిల్ సుఖ్ నగర్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం సిటీ బ్రాంచ్ 22 దిల్ సుఖ్ నగర్ లో హైదరాబాద్ బీమా వారోత్సవాలలో భాగంగా విశిష్ట సేవలు అందించిన సీనియర్ ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ప్రెస్ పబ్లిసిటీ చైర్మన్ జన్నేపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలసీదారులకు మరిన్ని మంచి సేవలను అందిస్తామని అన్నారు. దేశంలోనే దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ కు మంచి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ బ్రాంచ్ ప్రారంభించి 28 ఏండ్లు పూర్తి అయిందన్నారు. అనంతరం జి.కోటయ్య, పి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్ రెడ్డి, బి.మాధవరెడ్డి, పి.రామ్మోహన్ రావు, బి.విజయభాస్కర్ రెడ్డి, పీహెచ్ వీ నాయుడులను బ్రాంచ్ మేనేజర్ బి.సత్యనారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు రాంబాబు, రామస్వామి, పద్మావతి, కె.సుబ్బారావు, ఏ.అనంత్ రెడ్డి, ఆల్ ఇండియా నాయకులు డివిజన్ నాయకులు బి.శ్రీరామ్, జి.కోటయ్య, స్టాఫ్ యూనియన్ నాయకులు శోభా, స్వర్ణలత, సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లపై విచారణ చేపట్టిన ఆర్డీవో



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలో దొంగ ఓట్లును నమోదు చేసినట్లు ప్రతి పక్షాలు చేసిన ఫిర్యాదుపై బుధవారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్‌పల్లి మున్సిపాలిటీ 10వ వార్డులోని వాదే సలాహు కాలనీలో ఒకే ఇంటి నెంబర్ 14-276 మీద వందల దొంగ ఓట్లు ఉన్నాయని ప్రతిపక్షాలు ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమునకు సంబంధించి 236 ఎకరాలు సర్వే నెంబర్ 156/1 బాలాపూర్ గ్రామ పరిధిలో ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. అసెస్మెంట్ లు సరిగా లేక స్థానిక ఓటర్లు ఆ ఇంటి నెంబర్ మీద ఓటరుగా నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్ నెంబర్.356, 377 378 ప్రకారం ఓటర్లందరూ అక్కడ స్థానిక నివాసులేనన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసఫ్ పటేల్, స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ శంషుద్దీన్‌లు ఆ ఏరియా మొత్తం చూపించి.. ప్రతి ఒక్క ఓటర్‌ను అధికారులకు చూపించడం జరిగిందన్నారు. అనంతరం రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసఫ్ పటేల్, కౌన్సిలర్ మహమ్మద్ శంషుద్దీన్‌లు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రతి పక్షాలు కళ్ళు తెరిచి..ప్రజా స్వామ్య బద్దంగా ప్రతిపక్ష పాత్ర పోషించాలి తప్ప.. అసత్య ఆరోపణలు చేయకూడదని హెచ్చరించారు.



హయత్ నగర్ మెగాసిటీ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



తట్టి అన్నారం కేశవరెడ్డి స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

సినిమా.. సృజనాత్మక వ్యాపారం



• భీమ్లా నాయక్ ఫేమ్ దర్శకుడు సాగర్ చంద్ర

నవతెలంగాణ - ధూల్ పేట్

సినిమా..సృజనాత్మక వ్యాపారమని, ఇవ్వాళ ప్రతిభ కలిగిన యువతకు సినిమా రంగంలో విస్తృతమైన అవకాశాలున్నాయని సుప్రసిద్ధ దర్శకులు భీమ్లా నాయక్ ఫేమ్ సాగర్ కె.చంద్ర అన్నారు. పాఠ్యప్రణాళికల్లో సినిమా సంబంధిత కోర్సులను కూడా చేర్చాలని కోరారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో సిటీ కాలేజీ సినిమా క్లబ్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సినిమా పట్ల పిచ్చిగా వ్యామోహం పెంచుకోకుండా ఉన్నత విద్య పూర్తయిన తర్వాత అభిరుచికి తగిన రంగాన్ని ఎన్నుకొని నిరంతర సాధనతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని సూచించారు. తాను కూడా అమెరికా వెళ్ళి ఉన్నత విద్య పూర్తిచేసి.. కొంతకాలం ఉద్యోగం చేసిన తరువాతనే తన ఇష్టం మేరకు సినిమా రంగంలోకి వచ్చానని అన్నారు. సినిమా రంగంలో రాణించాలంటే కాలాన్ని మర్చిపోయి కష్టపడి పనిచేయాలని, క్రమశిక్షణగా ఉండాలని, అప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. సాహిత్య అధ్యయనంతో పాటు సమాజం పట్ల, ప్రగాఢమైన అవగాహన ఉన్నప్పుడే సమకాలీన అంశాలకు సంబంధించిన వస్తువును ఎంచుకుని మంచి సినిమా తీయగలమని అన్నారు. తెలంగాణ స్థానీయత నేపథ్యంలో, విస్తృత సామాజిక శ్రేణుల నుండి పాత్రలను ఎంచుకుని, అవి సామాజిక బాధ్యతతో ఎలా ప్రవర్తించాయో చెప్పాలనే సంకల్పంతోనే భీమ్లా నాయక్ సినిమా తీశానని అన్నారు. సిటీ కళాశాలలో ఎన్నో విశిష్టమైన కోర్సులతోపాటు, వినూత్నమైన రీతిలో సినిమా రంగంలోని అవకాశాలను గురించి ప్రత్యేకించి సర్టిఫికేట్ కోర్సు చేయించడం ఎంతో అభినందనీయమని, పాఠ్యప్రణాళికల్లో కూడా సినిమా కళకు సంబంధించిన అధునాతన కోర్సులను ప్రవేశపెడితే విద్యార్థులకు ఉపాధితోపాటు గుర్తింపు కూడా వస్తుందని అన్నారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ప్రిన్సిపాల్ బాల భాస్కర్‌ను, సినిమా క్లబ్ బాధ్యులను కొనియాడారు. అనంతరం సాగర్ చంద్ర, అతిథులు సినిమా క్లబ్ లోగోను ఆవిష్కరించారు. తర్వాత సినిమా నిర్మాణం, రచన, దర్శకత్వం, నటన తదితర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చాలా ఓపికగా సమాధానాలిచ్చారు.

విద్యార్థిగా సిటీ కాలేజీకి రావాలని ఉంది.. బలగం సత్యం

ఈ సభలో బలగం సత్యం మాట్లాడుతూ.. విద్యార్థుల అభిరుచులను గుర్తించి, వారి ప్రతిభా ప్రదర్శనకు అనువైన వేదికలను సిటీ కళాశాల అందిస్తున్నదన్నారు. ఈ సంరంభం చూస్తుంటే.. మళ్ళీ విద్యార్థిగా సిటీ కాలేజీకి రావాలనిపిస్తుందని అన్నారు. ఎందరో సినిమా నటులను, రచయితలను, దర్శకులను సిటీ కాలేజీ సినిమా పరిశ్రమకు అందించినదని, ఈ పరంపరను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాలలో గత విద్యా సంవత్సరంలో ప్రారంభమైన కంటెంట్, క్రియేటివ్ రైటింగ్ కోర్సు విద్యార్థులకు అవసరమైనప్పుడు తరగతులు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కళాశాల అధ్యాపకురాలు, నాటక రంగ రచయిత మెర్సీ మార్గరెట్ మాట్లాడుతూ కళాశాలలో నాటక రంగం పట్ల, సినిమా రచనపట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ క్లబ్ ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తామని అన్నారు. సినిమా క్లబ్ కన్వీనర్ డాక్టర్.చిత్తరంజన్ మాట్లాడుతూ..కళాశాల విద్యార్థుల్లో వివిధ రంగాల పట్ల ఆసక్తి, ప్రావీణ్యం కలిగిన వాళ్ళు ఉన్నారని, వాళ్ళకి ఒక వేదికగా ఈ సినిమా క్లబ్ ను రూపొందించినట్లు తెలిపారు. అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.జె.నీరజ, డాక్టర్.ఎస్.ఝాన్సీ, డాక్టర్.ఆది రమేష్, డాక్టర్.యాదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌లో

'రోబో-డావిన్సీ రోబో మెషిన్' ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌కు చెందిన మల్టీస్పెషాలిటీ హెల్త్‌కేర్ చైన్ మెడికవర్ హాస్పిటల్స్ బుధవారం నగరంలోని మొట్టమొదటి రోబోటిక్ ఇనిస్టిట్యూట్‌లో అధునాతన రోబో- డావిన్సీ రోబో మెషీన్‌ను ప్రారంభించింది. శస్త్ర చికిత్సా విధానాలను సమూలంగా మార్చేందుకు ఉద్దేశించిన ఈ అధునాతన యంత్రాన్ని శ్రీ చిన జీయర్ స్వామీజీ ప్రారంభించారు. అతి చిన్న కోతతో సర్జరీని విజయవంతంగా చేసే అవకాశం ఈ రోబో సహాయంతో సర్జన్లకు కలుగుతుంది. రోగులకు సైతం అద్భుతమైన ప్రయోజనాలను ఇది తీసుకువస్తుంది. డావిన్సీ రోబో సహాయంతో అతి సూక్ష్మ విభాగాలు, ఖాళీల్లో కూడా శస్త్రచికిత్సలను ఖచ్చితంగా నిర్వహించవచ్చు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్ స్వామీజీ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్‌ను అభినందించారు. మెడికవర్ హాస్పిటల్స్ తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటూ, నాణ్యమైన ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు, వేగంగా విస్తరిస్తున్న తీరును కొనియాడారు. మెడికవర్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కష్ణ మాట్లాడుతూ "తక్కువ కోతతో క్లిష్టమైన శస్త్రచికిత్సల చికిత్సను సమర్థవంతంగా చేయడంలో మెడికవర్ హాస్పిటల్స్ సాధిస్తున్న పురోగతిలో ఇది మరో మైలురాయి. ఈ తాజా జోడింపు శస్త్రచికిత్స ప్రక్రియల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుంది. కటి భాగంతో పాటు థొరాసిక్ క్యావిటీ వంటి చిన్న ప్రదేశాలకు, చిన్న కోతలతో చేరుకోవచ్చు. దీని వల్ల రోగి మరింత వేగంగా కోలుకోవచ్చు. సమీప భవిష్యత్తుత్ మేం మరింత అధునాతన సాంకేతిక జోడింపులతో మా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ప్రణాళిక చేస్తున్నాం" అని అన్నారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ క్యాన్సర్ చికిత్సలో సరికొత్త యంత్రం తీసుకువచ్చే మార్పులను వివరించారు. "అవసరమైన వారికి, మరీ ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు అత్యుత్తమ, అధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి డావిన్సీ రోబో మెషిన్ సహాయపడుతుంది. కృత్రిమ మేధస్సు, వణుకు లేని కదలిక, యంత్రం సామర్థ్యం కారణంగా సర్జన్లు ప్రయోజనం పొందుతారు. అంతేకాకుండా, రోగులు వేగంగా కోలుకోవడంతో పాటు అతి తక్కువ నొప్పి, తక్కువ రక్త నష్టం, తక్కువ ఇన్ఫెక్షన్ ప్రమాదం, తక్కువ సమయం హాస్పిటల్‌లో ఉండటం వంటి ప్రయోజనాలను పొందుతారు" అని అన్నారు. డైరెక్టర్-చీఫ్ ప్రైమరీ అండ్‌రివిజన్ హిప్ అండ్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కష్ణ కిరణ్ మాట్లాడుతూ సూక్ష్మమైన, క్లిష్టమైన సర్జరీస్ రోబోటిక్స్ ద్వారా నాలుగేండ్లుగా ఆర్థోపెడిక్స్ డిపార్ట్మెంట్‌లో 2వేలకు పైగా విజయవంతమైన సర్జరీస్ నిర్వహించినట్టు తెలిపారు. ఇప్పుడు ప్రతేకంగా అన్ని విభాగాల్లో అన్ని సాధారణ, గైనకాలజీ, హిస్టెరెక్టమీ పెల్విక్ లింఫ్ నోడ్ డిసెక్షన్లు, పైలోప్లాస్టీ, ఆగ్మెంటేషన్ ప్రక్రియ వంటి యూరాలజీ విధానాలు, కిడ్నీ క్యాన్సర్‌లు పాక్షిక, రాడికల్ నెఫ్రెక్టమీ, మల, పెద్దపేగు క్యాన్సర్‌లు, ఇంటర్‌స్పింక్టెరిక్ రిసెక్షన్, శాశ్వత కోలోస్టోమీ, ఊపిరితిత్తుల వంటి వాటిని తక్కువ కోతతో ఎక్కడ ఓపెన్ సర్జరీస్‌లో చేయలేని వాటిని ఈ అధునాతన రోబో ద్వారా నిర్వహించవచ్చు అన్నారు. అన్ని విభాగాల్లో అధునాతన రోబోటిక్స్ కలిగి, వాటి కోసం ప్రత్యేక ఇనిస్టిట్యూట్ కలిగిన ఏకైక హాస్పిటల్ మెడికవర్ హాస్పిటల్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికష్ణ, డాక్టర్ కష్ణ కిరణ్-డైరెక్టర్-చీఫ్ ప్రైమరీ అండ్ రివిజన్ హిప్ అండ్ మోకాలి మార్పిడి, మహేష్ దెగ్లూర్కర్-చీఫ్ బిజినెస్ ఆఫీసర్, డాక్టర్ రవిచందర్-సర్జికల్ ఆంకాలోజిస్ట్, డాక్టర్ లలిత-యూరో గైనకాలజిస్ట్, సీనియర్ యూరోలాజిస్ట్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రవికుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



'రాబోయే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి'



నవతెలంగాణ-వనస్థలిపురం

రాబోయే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురం లేబర్ అడ్డా దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపైన అనేక భారాలు మోపుతూ..రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. మతోన్మాద ఉచ్చులో ప్రజలను, యువకులను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. నిత్యావసర ధరలు పెంచి..పేదల నడ్డి విరుస్తుందన్నారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల మీద అధిక భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ నిరసనలో నాయకులు లక్ష్మణ్, మున్నా, ఎస్ యాదగిరి, ఐ. అంజయ్య, సిహెచ్. రాములు, కే. మల్లేష్, సామేలు, వి. రాములు, సిహెచ్. ఎల్లయ్య, వి. నరసింహ, శ్రీను, ఎల్. లక్ష్మణ్, రాధమ్మ, భాగ్యమ్మ, నసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

హస్తినాపురం :



కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అన్నారు. ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురం చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా పాలిస్తూ.. మతోన్మాద రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి మూల కారణం మోడీ సర్కారే అని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు లక్ష్మణ్, రామస్వామి, ఎల్లయ్య, లక్ష్మి, ప్రమీల, యమున, యాదగిరి, అంజయ్య, రాములు, మల్లేష్, సామేల్, రాములు, నరసింహ, శ్రీను, లక్ష్మణ్, రాధమ్మ, భాగ్యమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

సంతోష్ నగర్ :

కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై మలక్ పేట్ అక్బర్ బాగ్ రైస్ మిల్ హమాలీ అడ్డా వద్ద సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) యాకుత్ పురా, మలక్ పేట్ కార్యదర్శి ఎం.బాలు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్ల కాలంలో నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి మధ్య తరగతి, పేదలపై పెను భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) స్థానిక నాయకులు పెద్ద బాలప్ప, నరసింహ, చినపాలప్ప గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బండారికే మద్దతు.. చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం చర్లపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు. గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కలిసికట్టుగా పని చేస్తామన్నారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.13 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో కుమ్మరి శ్రీనివాస్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లారెడ్డి తరపున సర్పంచ్ గురక కుమార్‌యాదవ్ మృతుడి కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. సర్పంచ్ సొంతంగా రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు.

స్థానికులకే 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ నియోజకవర్గంలో స్థానికులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దాదాపు 80వేల దరఖాస్తులు వస్తే 30శాతం అర్హులుగా ప్రకటించి, వారికి ఇండ్లు ఇవ్వకుండా జీహెచ్ఎంసీ పరిధిలోని నియోజకవర్గాలకు చెందిన వారికి ఇక్కడ ఇండ్లు కేటాయిస్తే స్థానికులు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో మంత్రి మల్లారెడ్డి స్థానికులను మోసం చేశారన్నారు. మంత్రి కమెడియన్, బ్రోకర్, జోకర్‌గా ఆటలు ఆడుతూ స్థానిక ప్రజలకు ఏమీ చేయడం లేదన్నారు. మేడ్చల్ నియోజకర్గంలో ఒక్క స్కూల్‌ను కూడా మోడల్‌గా తీర్చిదిద్దలేదన్నారు. 6 లక్షల ఓటర్లు, 15 లక్షల జనాభా ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మంత్రి మల్లారెడ్డి వల్లనే ఈ ప్రాంతం వెనుకబడిపోతుందన్నారు. ఐదేండ్లు కార్మికశాఖ మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. మంత్రి మల్లారెడ్డి రాజకీయంగా ఫెయిల్ అయ్యారని, అందుకే సొంత డబ్బులతో రోడ్లు వేయిస్తున్నారని, దమ్ముంటే ఈ లెక్కలను ఐటీలో చూపించాలని సవాల్ విసిరారు. రోడ్లు నిర్మించడం సరే.. సొంత డబ్బుతో జెడ్పీహెచ్ఎస్ స్కూల్స్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. అవసరమైతే స్కూల్స్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలన్నారు. తన మెడికల్ కాలేజీలకు నష్టం జరుగుతుందనే ప్రభుత్వ మెడికల్ కాలేజీని తీసుకు రావడం లేదన్నారు. మంత్రి మల్లారెడ్డి విద్య, వైద్యంను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. చెవును కబ్జా చేసి కాలేజీని నిర్మిస్తే అది ప్రస్తుత వర్షాలకు మునగడంతో మల్లారెడ్డి బండారం బయటపడిందన్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా చేసిన వారే ఓటమిపాలయ్యారు. నువ్వెంత అన్నారు. మల్లారెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందితే సొంత పార్టీకి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మెన్లు, వార్డుమెంబర్లు, కార్పొరేటర్లు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. పదవి పోతే మల్లారెడ్డిని ఎవరూ పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మల్లారెడ్డి లాగ అవినీతికి పాల్పడితే తనకు కూడా వందల ఎకరాల భూములు ఉండేవన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పారని, 15 రోజుల్లో ఇవ్వకపోతే అర్హులైన జర్నలిస్టులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. బీఆర్ఎస్ జిల్లా ఆఫీసులకు స్థలం కేటాయించినట్టుగానే జిల్లా ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించి కలెక్టరేట్ పక్కన్నే నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరితా వెంకటేశ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్, నాగారం మున్సిపాల్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాల్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, ఘట్‌కేసర్ మున్సిపాల్టీ సీనియర్ నాయకులు అంజనేయులు యాదవ్, పోచారం మున్సిపాల్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వినతి



నవతెలంగాణ-బోడుప్పల్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి సెంబ్లీలో తీర్మానం చేసి అఖిల పక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నేతలు బుధవారం బోయిన్‌పల్లిలోని మంత్రి చామకూర మల్లారెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కే.రాంచందర్, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్‌లు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి కేసీఆర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లి బీజేపీ సర్కారుపై వత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎస్సీ వర్గీకరణపై మాట్లాడాలని కోరారు. 29ఏండ్లుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నా ఏ ప్రభుత్వమూ పరిష్కరించడం లేదన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివ మాదిగ, ఉపాధ్యక్షులు జగదీశ్, కూకట్‌పల్లి ఇన్‌చార్జి ముత్యపగా శ్రీనివాస్, మేడ్చల్ మండల అధ్యక్షులు పరుశురాం ,యాదగిరి,రమేష్‌బాబు, నరేందర్, ఆనంద్, రమేష్ ఉన్నారు.

యువతి వివాహానికి బీఎల్ఆర్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌కు చెందిన నర్సింహా స్వరూపల కుమార్తె స్వాతి వివాహానికి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ సభ్యుడు లితున్‌కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డి అనునిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మణెమ్మ, వంగ మనోహర్, అజిత్‌బాబు, సతీశ్ నాయుడు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై డిప్యూటీ కమిషనర్‌తో సమావేశం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిపనులు, కాలనీలోని సమస్యలపై కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డితో బుధవారం సమావేశమైయ్యారు. ఆయాల కాలనీల్లో ఉన్న సమస్యలపై కాలనీల అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన వినతి పత్రాలను డీసీకి అందజేశారు.పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే పనులు చేపడతామని డీసీ హామీ ఇచ్చారు. ఆమె వెంట పీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తమ కాలనీల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. కాలనీల్లో కొన్ని వీధులకు నూతన రోడ్లు, స్ట్రీట్ లైట్స్, తాగునీరు, డ్రయినేజీ పైప్ లైన్లు వేయాలని కోరారు. కాప్రా డిప్యూటీ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలను త్వరగా పూర్తి చేసేలా కృషిచేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాలికల చదువుకు 'అభయ' ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

అభయ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో చక్రిపురం నాగార్జున నగర్ కాలనీలోని కార్యాలయంలో 10 మంది బాలికల ఉన్నత చదువు కోసం ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం అభయ అధ్యక్షురాలు దేహం ఉష 25మంది వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతం ఆమె మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి సాయపడిన దాతలు అపర్ణ, ఇందిరా, అరుణ, విజయలక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో చేయబోయే సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించాలని కోరారు. ఎవరైనా.. ఏదైనా డొనేషన్ చేస్తే వారికి రిసిప్ట్ ఇస్తామని అభయ వైస్ ప్రెసిడెంట్ పద్మ మహాలక్ష్మి తెలిపారు. సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్‌కు స్కూల్ ఫీజు చెల్లించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. మూడేండ్లుగా తమకు సాయం చేస్తున్న డోనర్ లక్ష్మారెడ్డికి అభయ సెక్రెటరీ సుచిత్రారెడ్డి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. నవంబర్‌లో ఈ-కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాంకు మినిమం క్వాలిఫికేషన్ డిగ్రీ ఉన్న మహిళలు పేరును నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హిందూ మెంబర్స్ సావిత్రి, ఉమా, భాను, పద్మ, లత, షకీల, అనిత తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పేదల పక్షపాతి : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం బొమ్మరాసిపేట్, శామీర్‌పేట్ గ్రామాల్లో ఇండ్లులేని నిరు పేదలకు ఇంటి స్థలాల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొమ్మరాసి పేట్, శామీర్‌పేట్ గ్రామాలకు సొంత ఇండ్లు లేని మొత్తం 143 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశాని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు, తహశీల్దార్ సత్యనారా యణ, సర్పంచులు బాలమణి, గీతామహేందర్, ఎంపీటీసీలు సాయిబాబా, ఇందిరా, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుదర్శన్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంతం కృష్ణారెడ్డి, అఫ్జల్‌ఖాన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బాక్స్ డ్రయినేజీ పనులను పరిశీలించిన చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం పురపాలక సంఘంలోని 5వ వార్డులోని లోటస్ కాలనీలో హెచ్ఎండీఏ నిధుల ద్వారా చేపడుతున్న బాక్స్ డ్రయినేజీ పనులను చైర్‌పర్సన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. పనులలో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నం రాజు, శ్రీనివాస్ స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల పంపిణీలో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

- 5శాతం కేటాయిస్తామని విడుదల చేసిన సర్క్యులర్‌ను ఎందుకు అమలు చేయడం లేదు
- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంకట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులను విస్మరించిందని, 2017లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమోను ఎందుకు అమలు చేయడం లేదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ ప్రశ్నించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. ఇందుకు అనుగుణంగానే 2017లో రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో వికలాంగులకు 5శాతం శాతం కేటాయించాలని నిర్ణయించినట్టు తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం వికలాంగులకు ప్రభుత్వ పథకాల్లో 5 శాతం ఇవ్వాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికే 75వేల ఇండ్ల నిర్మాణం పూర్తి అయి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిలో 5శాతం 3,750 ఇండ్లు వికలాంగులకు కేటాయించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు పటాన్‌చెరు, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూంలలో ఒక్క వికలాంగుడికి కూడా ఇళ్లు కేటాయించలేదన్నారు. ఇండ్ల అద్దెలు చెల్లించలేక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి వికలాంగుల బాధ కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సకలాంగుల కోసం పని చేస్తుంది తప్ప వికలాంగుల కోసం కాదని మరోసారి రుజువైందన్నారు. వికలాంగులకు 5శాతం ఇండ్లు కేటాయించకుంటే కట్టిన ఇండ్లను ఆక్రమించుకుంటామని హెచ్చరించారు.

డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్‌లోని సన్ సిడ్ ఆస్పత్రిలో బుధవారం డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజలు డయాలసిస్ సెంటర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆస్పత్రి యాజమాన్యం ఎండీ. అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సింహ గర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పల్

ఈనెల 10న సరూర్ నగర్‌లో నిర్వహించే బీసీ సింహగర్జన గోడ పత్రికను బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆవిష్కరించారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ఉన్నారు. బీసీలు సింహ గర్జనను విజయవంతం చేయాలని భాస్కర్ గౌడ్ కోరారు.

మిథున్‌రెడ్డి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య
- కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న విష్ణుప్రియనగర్‌లో మున్సిపల్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వరద నీటిని దారి మళ్లించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు నాలా పైకప్పు తెరిచి ఉంచడంతో నాలుగేండ్ల బాలుడు తేజస్ మిథున్‌రెడ్డి మృతి చెందారని, అందుకు కారుకులను గుర్తించి వారిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విష్ణుప్రియనగర్‌లోని తుర్క చెరువుకు అనుసంధానంగా ఉన్న నాలా పైకప్పును ఈనెల 5వ తేదీన వరద ఉధృత్తిని మళ్లించేందుకు తెరిచి ఉంచడం వల్లే పైకప్పు దాటేందుకు తేజస్ మిథున్‌రెడ్డి వెళ్లగా అక్కడ నాలా తెరిచి ఉండటంతో అందులో పడి మృతి చెందాడని బాలుని తల్లిదండ్రులు తెలిపారని పేర్కొన్నారు. నాలా తెరిచిన వారిని గుర్తించి వారిపై, అపార్టుమెంట్‌పై కేసు నమోదు చేయాల్సిందిగా బాచుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)కు ఆదేశించారు. ఈ సందర్భంగా మృతుడి తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు తన సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులు : సర్పంచ్ రవి



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, వారు సమాజానికి మార్గనిర్దేశకులని మూడు చింతలపల్లి సర్పంచ్ రవి అన్నారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాంచంద్రం, సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన హెచ్ఎం రాంచంద్రం, హిందీ పండిట్ భాగ్యం, ఉపాధ్యాయులను, అంగన్వాడీ టీచర్లను సర్పంచ్ సన్మానించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ కత్తిస్వామి, వార్డు సభ్యులు రాజేంద్ర ప్రసాద్‌గౌడ్, మదార్, వేదావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని దరఖాస్తులు



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్ బుధవారం నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1995లో సొసైటీ డైరెక్టర్‌గా, 2006లో ఎల్లంపేట్ సర్పంచ్‌గా, 2013లో ఎంపీటీసీగా గెలిచా నని తెలిపారు. 2021 నుంచి బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం యాదవ్, జాకాట ప్రేమ్‌దాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, మండల కార్యదర్శి మహేష్, బూత్ అధ్యక్షులు నాగేష్, హరిప్రసాద్ గౌడ్, నాయకులు ఈశ్వర్, నగేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉప్పల్ అభ్యర్థిగా ప్రభాకర్‌ను ప్రకటించాలి

నవతెలంగాణ-ఉప్పల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వీ.ఎస్.ఎస్ ప్రభాకర్‌కు కేటాయించాలని ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం దేవేందర్‌రెడ్డి, రేవెల్లి రాజు, గొర్రె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ.. ఎన్.వీ.ఎస్.ఎస్ ప్రభాకర్‌కు టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో రావుల బాలకృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, యాదగిరి, రాజు, కార్తీక్, ప్రకాష్ గౌడ్, లక్ష్మీనారాయణ ముదిరాజ్, రాజేందర్ గౌడ్, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్, నవీన్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.





రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి రామంతపూర్ డివిజన్‌కు చెందిన వెంకట్‌రెడ్డి బుధవారం హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
నవతెలంగాణ-కాప్రా

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | సెప్టెంబరు 07,2023 | www.navatelangana.com

నిత్యం ప్రజలకు అందుబాటులో : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని దర్గా గడ్డ, చంద్రగిరి నగర్, ఓమర్ ఫారూఖ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కమిటీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్తీ అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా నిలవాలని, బస్తీలలో నెలకొన్న ఎటువంటి సమస్యలున్నతన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ను, అధ్యక్షులు షాదుల్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షబ్బీర్, సెక్రెటరీ షేక్ అబీబ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ తాహీర్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

'ఎంఎల్ఆర్ఐటీ'లో జాతీయ స్థాయి కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో



దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), ప్రముఖ టెక్నాలజీ ప్రొవైడర్ బ్రెయిన్-ఓ-విజన్‌తో కలిసి కలిసి వారం రోజులపాటు ఆన్‌లైన్ మాధ్యమంలో జాతీయ స్థాయి కార్యక్రమం నిర్వహించింది. ఏడబ్ల్యూఎస్ (అమెజాన్ వెబ్ సర్వీసెస్) క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఇది. దీనివల్ల పరిశోధన, విద్యలో విప్లవాత్మక మార్పులకు అవకాశం కల్పిస్తుంది. విద్యార్థులు, పరిశోధకులకు అత్యాధునిక క్లౌడ్ కంప్యూటింగ్ వనరులకు అందిస్తుంది. ఆన్‌లైన్‌లో గత నెల 21వ తేదీన జరిగిన లాంచ్ ఈవెంట్, ఆవిష్కరణ, పరిశోధనా నైపుణ్యం, సాంకేతిక పురోగతిని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన దశగా గుర్తించబడింది. విద్యాసంస్థలు, ప్రభుత్వం, పరిశ్రమల ఒత్సాహికులు పాల్గొన్నారు. ఏఐసీటీఈ చీఫ్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుధా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సహకారంతో ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా మొత్తం 30వేల మంది అధ్యాపకులు నమోదు చేసుకున్నారని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, అటానమస్ సంస్థల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని రిజిస్ట్రేషన్లలో, ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అత్యున్నత ఫ్యాకల్టీ రిజిస్ట్రేషన్‌గా నిలిచింది. బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ ద్వారా ప్రశంసా పత్రంతో అవార్డు పొందింది. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ సెక్రెటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎస్ఈ శాఖలు విశేషమైన విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులకు కూడా ప్రయోజనం చేకూర్చే సాంకేతికతపై తాజా పోకడలపై శిక్షణను అందించడానికి తాము ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తమ కాలేజీకి గొప్ప గుర్తింపు లభించిందని, చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇది తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. హైటెక్ సిటీలో బ్రెయిన్-ఓ-విజన్ ద్వారా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, హెచ్ఓడీ-సీఎస్ఈ డాక్టర్ ఎ.బలరామ్‌తో కలిసి అవార్డులు అందుకున్నారు. ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డా.పి.చిన్నసామి-అసో. ప్రొఫెసర్ (సీఎస్ఈ), డాక్టర్ అజ్మీరా కిరణ్-అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీఎస్ఈ) డా.ఎన్. శిరీష-అసో.ప్రొఫెసర్ (సీఎస్ఈ), ఐ.సప్తమి ఈ లక్ష్యాన్ని సాధించడంలో ప్రొఫెసర్ (సీఎస్ఈ) కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు.



India Book of Records

CERTIFICATE

MAXIMUM PARTICIPANTS IN AN ONLINE CLOUD INFRASTRUCTURE FACULTY DEVELOPMENT PROGRAM

This certificate is awarded to MLRIT for being the co-organiser of the record attempt 'maximum participants in an online cloud infrastructure faculty development program', set by Brainovision Solutions India Pvt. Ltd. of Hyderabad, Telangana. The program, which took place from August 21 to August 25, 2023, was broadcasted live on Youtube and Zoom platforms. A total of 28000 registered participants from 400+ colleges across India attended the faculty development program on cloud infrastructure (Amazon Web Services) as confirmed on August 26, 2023.

గురువులను గౌరవించడం మన సంప్రదాయం



- **కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రతి విద్యార్థిని, విద్యార్థులను సమాజంలో గౌరవంగా ఎదిగే విధంగా వారిని తీర్చిదిద్దే గురువులను గౌరవించడం మన సంప్రదాయమని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయ కుమారి అధ్యక్షతన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ జాదవ్(జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు) గా ఎంపికైనారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి.దేవ సహాయం, జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి ఆంజనేయులుతో కలిసి ప్రశంసాపత్రంతో పాటు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు ప్రశంసించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా) ఇంతటి అరుదైన పురస్కారం లభించడం పూర్వజన్మ సుకృతం అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ఆయేషా, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి దోహద పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



- **కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని డ్వాక్రా మహిళల సమైఖ్య (గ్రూపులు, ఆర్. పీ (రిసోర్స్ పర్సన్) లతో కలిసి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రి నగర్ కాలనీలోని తన నివాసంలో, డ్వాక్రా మహిళల సమైఖ్య గ్రూపులు , ఆర్. పీ (రిసోర్స్ పర్సన్) లతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సాధికారతకు, వారి అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతున్నారని, అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నో విధాల సహాయ సహకారాలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఓ.సుజాత, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మహిళ అధ్యక్షురాలు జానకి పాల్గొన్నారు.

ప్రీమియం కమర్షియల్ ప్రాపర్టీ, టైడల్ పార్క్‌లో ఒక ఫ్లోర్‌ను కొనుగోలు చేసిన అసెట్‌మాంక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెట్‌మాంక్, ప్రముఖ ఆల్టర్నేటివ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ చెన్నైలోని ప్రతిష్టాత్మక గ్రేడ్ ఏ కమర్షియల్ ప్రాపర్టీ అయిన టైడెల్ పార్క్‌లో ఫ్యామిలీ ఆఫీస్ కోసం రూ.89 కోట్ల విలువైన మార్క్యూ డీల్‌ను ముగించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఈ ఒప్పందంపై మిస్టర్ పద్వీరెడ్డి, వ్యవస్థాపకుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అసెట్‌మాంక్ మాట్లాడుతూ "టైడల్ పార్క్ జోడింపు మా దీర్ఘకాలిక వ్యూహంలో ఒక భాగం. ఇది అనుభవజ్ఞులైన పెట్టుబడిదారుల కోసం ప్రత్యేకమైన, అధిక సంభావ్య పెట్టుబడి అవకాశాలను గుర్తించాలనే లక్ష్యంతో ఉంది. వివిధ భౌగోళికాలు, సెక్టార్లలో విస్తరించి ఉన్న మా ప్రస్తుత రిటైల్ పెట్టుబడిదారుల స్థావరాన్ని ఇది పూర్తి చేస్తుంది" అని తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు..

- **కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్



వరద ముంపు ప్రాంతాల్లో నివాసితులు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు బస్తీలలో వరద ముంపు ప్రాంతాల్లో కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ ఆదేశాల మేరకు నవజీవన్ నగర్, కళ్యాణి నగర్, చెరబండ రాజునగర్, సాయి నగర్ వంటి వరద నీరు ప్రభావిత కాలనీలలో వ్యాధులు ప్రబలకుండా దోమలు వ్యాపిచెందకుండా జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, జలుబు, జ్వరం వంటి అనారోగ్య లక్షణాలు ఉన్నట్లైతే వెంటనే బస్తీ దవఖానాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతలు పాటిస్తూ ఇంటిలో సేకరించిన తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో రిక్షాలలో వేయాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాగోల్‌లోని సాయినగర్‌లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రెసిడెంట్ పి.జైపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అంజనాశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక వేషాలు వేసి ఎంతో అలరించారు. నృత్యాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లైన్ నెంబర్ 40 లో బుధవారం కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ మధ్యలో కరెంట్ పోల్ వుండడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. స్థానికులు ఇచ్చిన పిర్యాదుకి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఎలక్ట్రిసిటీ ఏడీఈ యాదగిరితో మాట్లాడి ఆ పోల్‌ను షిఫ్ట్ చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని నిరసన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

యూనివర్సిటిలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని జేఎన్టీయూహెచ్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారానికి మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో కూడా వివిధ అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న 224 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్లో దాదాపు చాలా మంది (బడ్జెటెడ్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్) నిరసన తెలుపుతూ కాలేజీలో ర్యాలీ నిర్వహించి పరిపాలన భవనం బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అనంతరం టీ-ఆక్టా (తెలంగాణ అల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్) జేఎన్టీయూహెచ్ కన్వీనర్ బి.రాజేష్ ఖన్నా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను (బడ్జెటెడ్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్) వెంటనే ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జేఎన్టీయూహెచ్ వీసీ , రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యా శాఖ మంత్రి ఇతర ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ పట్ల సుముఖంగానే ఉన్నపటికీ కేవలం ఉన్నత విద్యా మండలి ఆఫీసులో ఉన్న అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా, రెగ్యులరైజ్ చేయొద్దు వీళ్లను అనే కొన్ని తప్పుడు నివేదికల వల్ల చేద్దాం చూద్దాం ఇంకా ప్రాసెస్ లో ఉందని చర్చలు జరుగుతున్నాయన్నారు. ధోరణి మార్చుకోవాలని లేదంటే, త్వరలోనే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్, నరేందర్ రెడ్డి, నరేష్ యాదవ్, నరేష్, శరత్, రాజేష్, రవి, బాలరాజు, అశోక్, దేవేందర్, రంజిత్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.
నవతెలంగాణ-దుండిగల్



మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేది గురువులే



- **ఆవోపా జిల్లా అధ్యక్షులు కట్టా రవి కుమార్ గుప్త**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేది గురువులేనని సమాజంలో విద్యార్థులకు అత్యున్నతమైన స్థానాన్ని కల్పించేందుకు నిస్వార్థంగా కృషి చేసే వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టా రవికుమార్ గుప్తా అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి, పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హైస్కూల్‌లో నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయనతోపాటు పలువురు వైశ్య సంఘ ప్రతినిధులు హాజరయ్యారు. పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా, ప్రిన్సిపల్ యాద రేణుకలను శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేసి ఆర్యవైశ్య సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు చక్కని సంస్కారం, విలువలతో కూడిన జీవనశైలిని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించి వారిని సన్మార్గంలో నడిపే గొప్ప వారు గురువులని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ నరేంద్ర గుప్త మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో పాఠశాల నెలకొల్పి ఎంతో మంది పేద, మధ్యతరగతి, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి వందనపు శిల్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి గురు ప్రసాద్, కార్యదర్శులు అజిత్, ప్రవీణ్, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ యాద కార్తీక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేటి విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

- **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

నవతెలంగాణ-బాలానగర్



ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ విలువలతో కూడిన విద్యాబోధన చేసినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన భవనాన్ని కార్పొరేటర్ పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య స్థాయిలోనే విద్యార్థులలో ప్రతిభకు వేదిక కావాలని, తద్వారా వారు సమగ్రంగా అభివృద్ధి చెందడంలో లక్ష్యంగా శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందంజలో ఉందన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు యువత సన్నద్ధులై ఉండాలని కార్పొరేటర్ కోరారు. విద్యార్థులలో ఐకమత్యం, శాంతి సామరస్యాలను, సౌభ్రాతృత్వ భావనను చిన్నతనం నుంచే పెంపొందించాలని తెలిపారు. ఈ విషయంలో పాఠశాలలు పోషించే బాధ్యత అత్యంత కీలకమని ఆయన సూచించారు. కుల, మత, ప్రాంత, జాతి, లింగ వివక్షలేని సుహృద్భావ పూరిత వాతావరణాన్ని విద్యార్థులకు కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రాజు సంగాని, డైరెక్టర్ హరిపాల్, అనిల్ ధమేకర్, ప్రిన్సిపాల్ విజయ బలవీర్, హఫీజ్, మోబిన, ఎలీషా, సురేష్, మనోజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే బాలుడి మృతికి కారణం



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/దుండిగల్

అభం శుభం తెలియని చిన్నారి బాలుడు ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రగతినగర్‌లో వర్షం వల్ల బాలుడు మృతి చెందిన ప్రాంతాన్ని, అలాగే గాజులరామరంలో వర్షాల వల్ల మునిగిపోయిన వొక్షిత్ ఎనక్లేవ్ ప్రాంతాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు కురిసిన వానకే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు బస్తీలు, కాలనీలు జలదిగ్బంధంలో ఉన్నాయని, ప్రగతినగర్‌లో బాలుడు మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. వర్షాకాలం వస్తే నాలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటి పరిస్థితి ఏంటని సమీక్షించకుండా పనులు పూర్తి కాకముందే బిల్లులు కాంట్రాక్టర్లకు చెల్లించడం ఘోరమైన తప్పిదమని వెంటనే సదరు అధికారుల పై చర్యలు తీసుకొని మున్సిపల్ కమీషనర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. బాలుడు కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ కుటుంబానికి అండగా ఉండి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్,కుత్బుల్లాపూర్ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, కోశాధికారి సదానంద్, కార్యవర్గ సభ్యులు హరనాథ్ రావ్, వంగాల శ్రీనివాస్, ఇమామ్, ప్రభాకర్ ,స్థానికులు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ 2023'

నవతెలంగాణ-సిటీబ్యూరో



బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) హైదరాబాద్ రీజియన్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9, 10వ తేదీల్లో 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ 2023'ను నగరంలోని హైటెక్స్‌లో నిర్వహించనున్నట్టు బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. బంజారాహిల్స్‌లోని టీ హబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజనా షా మాట్లాడుతూ ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బిజినెస్ నెట్‌వర్కింగ్ అని, బిజినెస్ రిఫరల్ ఆర్గనైజేషన్ అన్నారు. 79 దేశాల్లో 3.13 లక్షల మంది సభ్యులు బీఎన్ఐలో ఉన్నట్టు తెలిపారు. బీఎన్ఐ హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఈవెంట్ నిర్వహిస్తోందన్నారు. ఇది నాలుగో ఎడిషన్ అని తెలిపారు. విజ్ఞానం, నెట్‌వర్కింగ్ తాలూకా అద్వితీయ సంగమమని తెలిపారు. భారతదేశం, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తలను సుసంపన్నం చేయడం, కనెక్ట్ చేయడం దీని లక్ష్యం అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో ఎంఎస్ఎంఈ విభాగానికి చెందిన వారు విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తారన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టి.సతీష్ కుమార్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించడానికి, జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడానికి ఇదొక అవకాశం అన్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు దేశవ్యాప్తంగా 3 వేల మంది బీఎన్ఐ సభ్యులతో సహా 10 వేల మంది సందర్శకులు వస్తారని అంచనా అన్నారు. 200 స్టాల్స్ గల ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న సభ్యులు 25 స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. కామధేను ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ హిమవంత్ వల్లభనేని మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన జరగనున్న సెమినార్‌లో హరి కష్ణ ఎక్స్‌పోర్ట్స్ ఛైర్మన్ సావ్జీ ధోలాకియా, బీఎన్ఐ జాతీయ డైరెక్టర్ హేము సువర్ణ, ఐడియల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ ఆయుష్ బన్సాల్, అన్ని ప్రాంతాల నుంచి రానున్న బీఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వారి అనుభవాలను పంచుకోనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌లో అనేక కార్యక్రమాలు,ఉత్పత్తుల ఆవిష్కరణలు ఉంటాయన్నారు. అత్యుత్తమ బీఎన్ఐ సభ్యలను గుర్తించడంతో పాటు అవార్డులతో సత్కరించనున్నట్టు తెలిపారు. సాయంత్రం దిల్నవాజ్ బ్యాండ్ ప్రత్యక్ష ప్రదర్శన కలదన్నారు. ఫ్యాషన్ షోలు ఉన్నాయన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, 55 మంది లబ్దిదారులకు కళ్యాణ్ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ఇప్పటికీ దాదాపు 16 వేల మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందించామని, ఈ పథకం ద్వారా నిరుపేద ఆడబిడ్డ పెళ్లి సమయంలో ఆడబిడ్డ తల్లిదండ్రులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబడుతున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఒకపక్క సంక్షేమంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి అనేక అంతర్జాతీయ పెట్టుబడులతో హైదరాబాద్ మహానగరాన్ని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లిన మంత్రి కేటీఆర్ అని పేర్కొన్నారు. నేడు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మార్గదర్శిగా మారారని భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యున్నత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు.

నాలుగు రోజుల తర్వాత లక్ష్మీ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎట్టకేలకు లక్ష్మీ మృతదేహం లభ్యమైంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత ఆదివారం లక్ష్మీ ఆచూకీ తెలియకుండా పోవడంతో గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో బాధిత కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మూసారాంబాగ్ బ్రిడ్జి దగ్గర బుధవారం ఉదయం మృతదేహం ఉన్నట్టు గుర్తించిన స్థానికులు అంబర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మూసీ ఒడ్డున కుళ్లిన స్థితిలోవున్న మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహానికి కవాడీగూడ డీఎస్‌నగర్‌కు చెందిన వెంకటేశ్ భార్య లక్ష్మిదిగా గుర్తించారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు. భర్త గతంలోనే మృతి చెందాడు. కుమార్తెలకు వివాహాలు చేసిన లక్ష్మీ ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. లక్ష్మీ మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతరం అయ్యారు. పోస్టుమార్టం అనంతరం లక్ష్మీ మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బైక్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

- బంజారాహిల్స్‌లో ఘటన

నవతెలంగాణ - బంజారాహిల్స్

రోడ్డు దాటుతున్న ఓ బాటసారిని బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మతి చెందిన సంఘటన బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గుర్తు తెలియని వ్యక్తి మియాపూర్ ప్రాంతం నుంచి బస్సులో వచ్చి బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12లో దిగాడు. అనంతరం రోడ్డు దాటడానికి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో అతన్ని ఓ ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వయస్సు 40 నుంచి 45 వరకు ఉండవచ్చని తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తెల్లరంగు పూల చొక్కా ఉన్న వ్యక్తి వివరాలు తెలిస్తే దయచేసి బంజారాహిల్స్ పోలీసులకు ఫోన్ నెంబర్ 91 87126 60456కు తెలియ జేయగలరన్నారు.

ఏకాగ్రత క్రమశిక్షణ సమయపాలనా ముఖ్యం

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సివిల్ సర్వీస్ మెయిన్స్ అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సివిల్ సర్వీస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ, సమయపాలనా చాలా ముఖ్యమని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని సాధిస్తామనే నమ్మకం మీ మీద మీకు ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని టీఎస్ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న సివిల్ సర్వీస్ మెయిన్స్ పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖాముఖిగా ముచ్చటించారు. అభ్యర్థులకు అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెండు, మూడు సార్లు పరీక్ష రాసినా ర్యాంక్ రాలేదని నిరాశ చెందకుండా తప్పులను సవరించుకొని సన్నద్ధం కావాలన్నారు. పరీక్ష రాసే ప్రతిసారి మిమ్మల్ని మీరు మెరుగు పరుచుకోవాలన్నారు. మీరు చేసే తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. సాధన చాలా ముఖ్యమైనదని, సాధనతోనే సాధించగలమన్నారు. కష్టపడుతూ ఇష్టంగా చదవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పోటీ పడుతూ పరీక్ష రాయాలని, ఈసారి తప్పకుండా విజయం సాధిస్తామనే ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కలెక్టర్ తన అనుభవాలను తెలియజేస్తూ అభ్యర్థులను ఎంతగానో ప్రోత్సహించారు.

1980లో ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రారంభమైందని, అన్ని సౌకర్యాలతో కూడిన శిక్షణ సంస్థ. ఈ సంస్థలో ఎంతో మంది చదివి రాష్ట్ర , కేంద్ర సర్వీసులకు ఐఏఎస్, ఐపీఎస్ ఇతర సర్వీసులకు ఎంపికయ్యారని తెలిపారు. 23 మంది మెయిన్స్‌కు ఎస్సీ స్టడీ సర్కిల్ నుంచి ప్రిపేర్ అవ్వడం చాలా హర్షణీయమన్నారు. పరీక్ష రాయడంలో అభ్యర్థులకు ఉన్న సందేహాలను కలెక్టర్ నివృత్తి చేసి, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం అభ్యర్థులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ మిమ్మల్ని కలవడం చాలా సంతోషమన్నారు. టీఎస్ఎస్సీ స్టడీ సర్కిల్ వారు శాలువా, మొమెంటోతో కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ లక్ష్మి లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని పశు సంవర్థక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి తలసాని మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 15 నియోజ కవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజక వర్గం నుంచి మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలతో స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు చర్చించి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అందించిన గృహలక్ష్మి దరఖాస్తుదారులకు ఓటర్ ఐడీ, రేషన్ కార్డు, కరెంట్ బిల్లులను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాటాడుతూ 15 నియోజకవర్గాల నుంచి స్పెషల్ ఆఫీసర్లు, మండల తహసీల్దార్లు ప్రతి నియోజకవర్గం నుంచి 3వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ప్రతి నియోజకవర్గంలో టీంలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 45 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయావల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, మొహమ్మద్ మొజాం ఖాన్, జాఫర్ హుస్సేన్ మిరాజ్, కౌసర్ మొయినుద్దీన్, ముంతాజ్ ఖాన్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, జీహెచ్ఎంసీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాలా అభివద్ధి చేస్తే ముంపు ఏలా..?

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు బైరు మల్లయ్య అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన బైరు మల్లయ్య మూడవ వర్ధంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంతా ప సభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై బైరు మల్లయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గీత కార్మికులతో పాటు సమస్త శ్రమజీవుల హక్కుల కోసం మల్లయ్య పోరాడాడని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న గొప్ప నాయకుడని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం నేడు కుల మతాలకతీతంగా శ్రామిక రాజ్యం స్థాపన కోసం పనిచేయాలని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ. ఆనాడు దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ఉన్న వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి గీత కార్మికులకు సొసైటీలు ఏర్పాటు చేయ డంలో మల్లయ్య పాత్ర కీలకంగా ఉంద న్నారు. మహిపూజ్ విధా నం, నౌకర్ నామ రద్దు కోసం పోరాడి విజయం సాధించారన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా లక్షలాది మంది గీత కార్మికులను సమీకరించి హక్కులకై పోరాడాడని వారి స్ఫూర్తితో నేడు సంఘం పనిచేస్తుందని అన్నారు.వత్తిలో ప్రమాదాలు పెరిగిపోయాయని రెండు రోజులకు ఒకరు చనిపో తున్నారని వీరిని కాపాడాల్సిన బాధ్య త ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రమాద నివారణకు చర్యలు తీసు కుని సేఫ్టీ మోకులు ఇవ్వాలని, మునుగోడు ఉప ఎన్నికల సంద ర్భంగా గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలు అమ లు చేయాలని అన్నారు. గీత కార్మికులకు బైకులు ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ఆరోజు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కషిచేసిన ధర్మ బిక్షం, ఎస్‌ఆర్ దాట్ల, దేశిని చిన్న మల్లయ్య, తొట్ల మాల్సూర్‌తో పాటు బైరు మల్లయ్య కషి ఎనలేనిది అన్నారు. వారి స్ఫూర్తితో పని చేద్దామని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంస్కతిక కేంద్రం రాష్ట్ర నాయకులు జీ రాములు, రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి రాజు నరేష్, పి. ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, సీనియర్ నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు అబ్బగాని బిక్షం,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు పి రమేష్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి ధర్మానాయక్, ఆర్ శ్రీరామ్ నాయక్, రాజయ్య, అనంతుల నాగయ్య పాల్గొన్నారు.

లక్ష్మీ కుటుంబానికి రూ. 10 లక్షలు అందించాలి

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్



నవతెలంగాణ - ముషీరాబాద్

హుస్సేన్ సాగర్ నాలాలో పడి మరణించిన లక్ష్మి కుటుంబానికి రూ. 10 లక్షలు ఆర్థిక సహకారం అందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, కార్య దర్శి వర్గ సభ్యులు ఎం దశరథ్ డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో కవాడిగూడ డివిజన్‌లోని దామోదర సంజీవయ్య నగర్ బస్తీలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య నగర్ కు చెందిన లక్ష్మీ హుస్సేన్ సాగర్ నాలాలో ప్రమాదవశాత్తు పడిపోయి మూడు రోజుల తర్వాత శవమై దొరికిందన్నారు. ఈ ఘటన కేవలం హుస్సేన్ సాగర్ నాలా ప్రహరీ గోడ నిర్మిం చకపోవడం వల్లనే జరిగిందని తెలిపారు. అనేక సంవ త్సరాల నుంచి హుస్సేన్ సాగర్ నాలా ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులకు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా సంవత్సరాల నుంచి ప్రహరీ గోడ పూర్తి చేయలేదన్నారు.. మనుషుల ప్రాణం పోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. నాలాల, ప్రహరీలు, మ్యాన్ హెూల్స్ కారణంగ ఇప్పటికే ముషీరాబాద్ లో అనేక ప్రమాదాలు జరిగాయని.. అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగే ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం నాలా, ప్రహరీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు కే నాగలక్ష్మి ఏ పద్మ, పార్టీ ముషీరాబాద్ జోన్ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ఇ బాబు, పీ విమల, నాయకులు ఏ శ్రీరాములు, కష్ణ, స్వామి, బి.వి చారి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దయార జెమిస్తాన్‌పూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. దయార మార్కెట్ చౌరస్తా వద్ద గల అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయార జెమిస్తాన్‌పూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందచేయాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువజన సంఘాలు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఈ శిబిరంలో ఈసిజీ, దంత, కంటి, జనరల్ వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహ, దయార జెమిస్తాన్‌పూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పరకాల రజినికాంత్ గౌడ్, సభ్యులు బూడిద కర్ణ ప్రకాష్ గౌడ్, పరకాల మనోజ్ గౌడ్, బోస్ బోస్ జనార్ధన్, మల్లేష్ గౌడ్, మారగోని దయానంద గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆగి రెడ్డి, గౌరీ శంకర్ గౌడ్,జనార్ధన్, అశ్విన్, పాండు, ముషీరా బాద్ కేర్ ఆస్పత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, కరికె కిరణ్, శ్రీధర్ చారి, కొండా శ్రీధర్ రెడ్డి, బొట్టు శ్రీను, మల్లికార్జున్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, వెంకటేశ్వర్, భాస్కర్ పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్ పేట

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్ లోని బుర్జు గల్లీలో రూ. 22 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు పనులకు కార్పొ రేటర్ బీ .పద్మా వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో అంబర్ పేట నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అన్ని కాలనీల్లో, బస్తీల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు కనివేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు అబిడ్స్ ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ఆలయ కన్వీనర్ వరద కృష్ణ దాస్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఈనెల 7న అబిడ్స్ లోని ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని టెంపుల్ కన్వీనర్ వరద కృష్ణ దాస్ తెలిపారు. బుధవారం ఇస్కాన్ టెంపుల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 47 ఏండ్లుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. ఇస్కాన్ టెంపుల్‌కు ఎంత చరిత్ర ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది వరకు భక్తులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని టెంపుల్ వద్దనే స్టాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత సైన్స్‌తో పాటు భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పీఆర్‌ఓ జేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



మర్యాల లక్ష్మణ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం నాదర్ గుల్‌లోని వద్ధాశ్రమంలో అనాధలకు భోజనం వితరణ(అన్నదానం) చేసిన మర్యాల చంద్రకళ, నవనీత, సుమలత, జై కుమార్ తదితరులు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

భవన నిర్మాణ కార్మికులకు బైకులు, ఇండ్లు ఇవ్వాలి

- సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు డీఎల్ మోహన్, సి. మల్లేష్



నవతెలంగాణ-మెహదిపట్నం

గ్రేటర్‌లోని అన్ని భవన నిర్మాణ కార్మిక అడ్డాలలోని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ బైకులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు డీఎల్ మోహన్, సి. మల్లేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లిలోని విజయనగర్ కాలనీ లేబర్ అడ్డా మీద జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ మరో మూడు నెలల్లో ఎన్నికల రానున్నందున ఆలోపే భవన నిర్మాణ కార్మికులకు కార్మిక మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం లక్ష మోటర్ బైక్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా వర్షాల వలన పనులు లేక అడ్డాల మీద అర్ధాకలితో ఉంటున్న కార్మికులకు పట్టణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలని, కార్మికులకు సన్న బియ్యం పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ఓట్ల కోసమే తప్ప అసంఘటితరంగా కార్మికుల కడుపు నింపేవిగా లేవని, పూర్తిగా దళారుల భోజ్యంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న బీసీ డబ్ల్యూ స్కీంను రద్దు చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రకు వ్యతిరేకంగా లేబర్ కమిషనర్ ముందు ధర్నా చేయనున్నామన్నారు. కార్మికులందరికీ లేబర్ కార్డులు, రేషన్ కార్డులు ఇవ్వాలని, వేలిముద్రలు బయోమెట్రిక్‌ను రద్దు చేయాలని, అడ్డ మీద షెడ్లు, టాయిలెట్లు కట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డా నాయకులు వెంకటయ్య, రాములు, యాదయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ - ముషీరాబాద్

విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంలేదని, ఫీజుల బకాయిల రూ. 5 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకష్ణ అధ్యక్షతన ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎంపీ ఆర్ కష్ణయ్య హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాలేజీ కోర్సులు చదివే బీసీ/ఈబిసి/ఎస్సీ/ఎస్టీ విద్యార్థుల రూ. 5 వేల కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. దాంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని.. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేద కులాలు చదువుకుంటే సంపన్న వర్గాల దోపిడీ పాలన అంతమవుతుందని.. చదువు ద్వారా పేద కులాలలో చైతన్యం పెరిగి రాజ్యాధికరం దిశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లించపోతే కాలేజీలలో లెక్చరర్స్ జీతాలు ఎలా చెల్లించాలని, కాలేజీలు ఏలా నడుపాలని కాలేజీ యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూ డా సొంత భవనాలు లేవని.. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రయివేటు సంస్థలకు, వ్యక్తులకు అధి .కారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు అన్నారు. దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చి బౌలి, కోకాపేట్ లో ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్స్‌ను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కడుతున్నారు కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్‌లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్ర వేత్తలు కావల సిన విద్యార్థులను అద్దె భవనలలో ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని ఉంచుతున్నారన్నారు. ఇదేం న్యాయం అని ప్రశ్నించారు. బి.సి కాలేజీ హాస్టళ్ళకు, బి.సి గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ మహాధర్నాలో నీల వెంకటేష్, బర్క్ కృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజ్ కుమార్, రాజేందర్, మల్లేశ్ యాదవ్, శివ ముదిరాజ్, బలరామ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు

డివిజన్ పరిధిలో కార్పోరేటర్ పర్యటన

నవతెలంగాణ-ఓయూ

కార్పొరేటర్ సామల హేమ శ్రీనివాస్ నగర్,చిలకలగూడ,సమోసా పార్క్, మహ్మద్ గూడ ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ప్రతి బస్తి తిరుగుతూ రోడ్లను పరిశీలించారు. నూతన రోడ్లు మంజూరు అయ్యాయి అని త్వరలోనే డిప్యూటీ స్పీకర్ పద్మారావు పనులు ప్రారంభిస్తారని తెలిపారు.



వినాయక చవితి పండుగ దృష్టిలో పెట్టుకొని చెట్టు కొమ్మలు అడ్డు రాకుండా వాటిని తొలగించాలని సంబంధిత అధికారులను అదేశించారు. అలాగే స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దష్టికి తీసుకురావాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు మస్తాన్, కలీ పాల్గొన్నారు.

ఆస్ట్రేలియన్ డిజిటల్ హెల్త్ ట్రేడ్ మిషన్ హైదరాబాద్ సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

ఆస్ట్రేలియా, ఇండియా బిజినెస్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆస్ట్రేలియన్ డిజిటల్ హెల్త్ ట్రేడ్ మిషన్‌కు చెందిన 11 మంది సభ్యులు బుధవారం హైదరాబాద్‌ను సందర్శించారు. దీన్ని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం, ఆస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ నిర్వహిస్తుంది. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియన్ గవర్నమెంట్, ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ అబ్దుల్ ఎక్రామ్ మాట్లాడుతూ ఆస్ట్రేలియన్ డిజిటల్ హెల్త్ ట్రేడ్ మిషన్‌లో డిజిటల్ హెల్త్, మెడ్‌టెక్ కంపెనీల నుంచి సీనియర్ ప్రతినిధులు ఉన్నారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడికల్ డివైజ్‌లు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్‌లు అనే మూడు కీలక ఆరోగ్య సేవలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడానికి ఈ నెల 1 నుంచి 6వ తేదీ మధ్య ముంబై, చెన్నై, హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రభుత్వ ప్రయివేటు హెల్త్‌కేర్ హాస్పిటల్స్, ఫార్మాస్యూటికల్ తయారీదారులు, టెలిహెల్త్, రిమోట్ హెల్త్ సర్వీస్ ప్రొవైడర్లతో ప్రతినిధి బందం సమావేశమైందన్నారు. ఆస్ట్రేలియా డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో ఆదర్శ భాగస్వామి అన్నారు. డిజిటల్ హెల్త్ అనేది ఈహెల్త్ అని పేర్కొన్నారు. హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (హెచ్‌ఐఎస్), టెలిమెడిసిన్, హెల్త్ ఇన్ఫర్మేటిక్స్, వైద్య పరికరాలుగా సాఫ్ట్‌వేర్, ఆరోగ్య సేవలను అందించడానికి, నిర్వహించడానికి సమాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీ సేవలు అన్నారు. ఆస్ట్రేలియా స్థిరమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పెంపొందించడానికి కషి చేస్తోందన్నారు. పెరిగిన ఖర్చు, డిమాండ్, ఒత్తిళ్లు, వ్యక్తిగత సంరక్షణ కోసం వద్ధాప్య జనాభాతో సహా సవాళ్లకు ప్రతిస్పందించడానికి డిజిటల్ ఆరోగ్య పరిష్కారాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆస్ట్రేలియా, భారతదేశం పౌర కేంద్రీకత వికేంద్రీకత ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తెచ్చేందుకు ఒకే దృష్టితో ఉన్నాయన్నారు. ప్రత్యేకమైన ఆరోగ్య గుర్తింపు, యూనివర్సల్ హెల్త్‌కేర్ కవరేజీ అనేవి కచ్చితంగా ఆరోగ్య సంరక్షణను సమర్ధవంతంగా, సరసమైనవిగా చేస్తాయన్నారు.

గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో రాచకొండ పరిధిలో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తెలిపారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై నెరేడ్‌మెట్ సీపీ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలతోపాటు అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న గణేష్ నవరాత్రో త్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు, కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను పూర్తిచేయాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



వర్సిటీలో ఉన్న సౌకర్యాలతో విద్యలో రాణించాలి

నవతెలంగాణ-ఓయూ

ఇఫ్లూ యూనివర్సిటీలో ఉన్న అధునాతన టెక్నాలజీతో కూడిన సౌకర్యాలు వినియోగించుకుంటూ విద్యార్థులు ముందుకు సాగాలని, జీవితంలో ఉన్నత స్థాయి లో ఉండాలని ఇఫ్లూ వీసీ ప్రో.ఈ. సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం యూనివర్సిటీలో నూతన విద్యార్థుల ఒరియంటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తాము అందిస్తున్న సౌకర్యాలు వసతుల గురించి వివరిం చారు. అధ్యాపకులు విద్యార్థులు వీసీ ప్రో.సురేష్ కుమార్‌ను టీచర్స్ డే సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇఫ్లూ అధ్యాపకులు విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జంట జలాశయాల నుంచి నీరు దిగువకు విడుదల చేయడంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు అప్రమత్తం







కృష్ణాష్టమి రోజు ఇంట్లోని చిన్న పిల్లలకు కృష్ణుడి వేషాలు వేయడం... ఉట్టి కొట్టి వేడుకలు చేసుకోవడం సర్వసాధారణం.. అయితే ఈ రోజు కృష్ణాష్టమిని పురస్కరించుకుని పిల్లలకు కృష్ణుని వేషాలంకరణతో పాటు, ఇష్టమైన వెన్న, పాలతో స్వీట్లు చేసుకుంటే ఈ వేడుక ఇంకా ఆనందమయంగా ఉంటుంది కదూ.. అందుకే వెన్న, పాలతో చేసే కొన్ని స్వీట్స్ ఈ వారం...

వెన్నతో కమ్మగా...

మలై కుల్ఫీ

కావాల్సిన పదార్థాలు : పాలు - అరలీటరు, కండెన్స్‌డ్ మిల్క్- అరకప్పు, పాలపొడి- కప్పు, కుంకుమ పువ్వు- చెంచా, యాలకులపొడి - చెంచా, పంచదార- రుచికి తగినంత, పిస్తా పలుకులు- పావుకప్పు, జీడిపప్పు- అలంకరణకు (నేతిలో వేయించాలి).

తయారు చేసే విధానం : మందపాటి అడుగున్న గిన్నె తీసుకుని పొయ్యి మీద పెట్టాలి. ఇందులో పాలు, కండెన్స్‌డ్ మిల్క్, పాలపొడి తీసుకొని మరిగించాలి. ఈ పాలు బాగా మరుగు తుండగా కుంకుమ పువ్వు, యాలకుల పొడి, తగినంత పంచదార చేర్చి బాగా కలియ తిప్పాలి. ఇప్పుడు సన్నటి మంట మీద మరిగి స్తూనే పిస్తా వలు కులు వేసి దించే యాలి. చిక్కటి పాల మిశ్రమాన్ని గుంట లోతుగా ఉన్న పాత్ర లోకి తీసుకొని ఓవెన్లో ఇరవై నిమి షాలు బేక్ చేయాలి. ఇలా తయారైన మలై కుల్ఫీని జీడిపప్పుతో అలంకరిస్తే సరిపోతుంది.



వెన్న అప్పాలు



కావాల్సిన పదార్థాలు : వరిపిండి - రెండు కప్పులు, మొక్కజొన్నపిండి - కప్పు, వెన్న - కప్పు, బెల్లం - అరకేజీ కన్నా తక్కువ, యాలకులపొడి - అరచెంచా, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : ఓ పాత్రలో బెల్లం, కాసిని నీళ్ల తీసుకుని కరిగించి మరిగించాలి. పాకం వచ్చాక వరిపిండి, వెన్న, మొక్కజొన్న పిండి వేసి బాగా కలిపి యాలకుల పొడి చేర్చాలి. మంట తగ్గించి మధ్యమధ్య కలుపుతూ ఉంటే కాసేపటికి మిశ్రమం దగ్గరగా అవుతుంది. అప్పుడు దింపేసి.. కొద్దిగా వేడిగా ఉన్నప్పుడే అప్పాల్లా వత్తుకుని కాగుతున్న నూనెలో వేయించుకోవాలి. తీపి అప్పాలు సిద్ధం.

చిరోజి



కావాల్సిన పదార్థాలు : మైదాపిండి - పావుకేజీ, పంచదార - పావుకేజీ, డాల్డా - వంద గ్రాములు, యాలకులు - రెండు, వరిపిండి - రెండు చెంచాలు, పాలు, పెరుగు - అరగ్లాసు చొప్పున, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం : పంచదార, యాలకులు కలిపి మిక్సీలో పొడి చేసుకోవాలి. మైదాపిండిలో పాలు, పెరుగు చేర్చి చపాతీ పిండిలా కలిపి గంట నాననివ్వాలి. ఆ తరువాత కొద్దిగా పిండి తీసుకుని చపాతీలా వత్తి కొద్దిగా వరిపిండి, కరిగించిన డాల్డా చల్లాలి. దాన్ని పొడుగ్గా రోల్ చుట్టి చాకుతో చక్రాల్లా కోయాలి. మళ్లీ దాన్ని చిన్నసైజు పూరీలా వత్తుకుని కాగుతోన్న నూనెలో వేయించాలి. ఇలా మిగిలిన వాటినీ చేసుకోవాలి. వీటిపై పంచదారపొడి చల్లితే సరిపోతుంది.

వెన్న బర్ఫీలు

కావాల్సిన పదార్థాలు : వెన్న - పావుకేజీ, పాలపొడి - రెండు వందల గ్రాములు - మైదా పిండి - వంద గ్రాములు, యాలకులపొడి- అరచెంచా, నెయ్యి - వంద గ్రాములు, పంచదార - అరకేజీ, కొబ్బరి పొడి - మూడునాలుగు చెంచాలు.

తయారు చేసే విధానం : ఓ పాత్రలో వెన్న, మైదా, పాలపొడి, నెయ్యి తీసుకుని ముద్దలా చేసుకోవాలి. మరో పాత్రలో పంచదార కరిగించి సరిపడా నీళ్ల చేర్చి పాకం రానివ్వాలి. పాకం కొద్దిగా ముదురు అవుతుండగా ముందుగా కలిపి పెట్టుకున్న మైదా మిశ్రమం, యాలకులపొడి, కొబ్బరి పొడి చేర్చి కలుపుకోవాలి. రెండుమూడు నిమిషాలయ్యాక నెయ్యి రాసిన పళ్లెంలోకి ఈ మిశ్రమాన్ని తీసుకోవాలి. పైన డ్రైఫ్రూట్స్ అలంకరించి చల్లారాక ఫ్రిజ్‌లో ఉంచాలి. రెండుమూడు గంటలయ్యాక పలుచని ముక్కల్లా కోసుకుంటే సరిపోతుంది.



అత్తాకోడళ్లు అంటే ఎక్కువ శాతం బద్ధశత్రువులన్నట్లు మెలుగుతుంటారు. ఉమ్మడి కుటుంబాలలో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఆ ప్రభావమేనేమో ఈ రోజుల్లో ఎక్కువ శాతం చిన్న కుటుంబాలుగా ఎవరి బాధ్యతల్లో వారు మునిగిపోయి ఉన్నారు. అయితే అందరూ ఏదొక సందర్భంలో ఒకే దగ్గర గడపాల్సి వస్తుంది. అలాంటప్పుడు కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అర్థం చేసుకుని, అనునయంతో మెలిగితే సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కానీ ఎవరికి వారు నాకెందుకు అనే ధోరణి పెరిగిపోతోంది. అలా కాకుండా కలిసి ఉన్న సమయంలో సమస్యలు రాకుండా ఉండాలంటే, సంబంధాలు, ప్రవర్తన ఎలా వుండాలో తెలుసుకుందాం...

పరిమితులతో... కలివిడిగా...

అత్త అనగానే చాలామంది కోడళ్లు అయిష్టతను ప్రదర్శిస్తుంటారు. పెండ్లయి ఆమె ఇంట్లో అడుగుపెట్టిన నాటి నుండి కోడలి పట్ల అత్తలూ అలాగే ఉంటారు. మనసుండాలే కానీ అత్త పట్ల కోడలు, కోడలి పట్ల అత్త ఆప్యాయతలు చూపించడం పెద్ద కష్టమైన విషయమేమీకాదు. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవిస్తూ, ఒకరి పట్ల మరొకరు స్నేహంగా మసలుకుంటే అత్తాకోడళ్ల బంధం కూడా ఎన్నో మధురానుభూతులను పంచుతుంది.

పరిమితులు ఎరిగి ప్రవర్తించాలి

కుటుంబంలో అత్త పాత్ర చాలా ముఖ్యమైంది. అయితే అత్త మీద వచ్చినన్ని విమర్శలు మరే సంబంధంలోనూ కనబడవు. కొడుకు, కోడలు, తల్లి... ఈ ముగ్గురి మధ్య సాగే బంధంలో ప్రతి ఒక్కరూ తమ పరిమితులు ఎరిగి ప్రవర్తించాలి. కోడలి వల్ల కొడుకు తనకు ఎక్కడ కాకుండా పోతాడోననే భయం, సందేహాల వంటివి తల్లిని చుట్టుముడతాయి. దాంతో కోడలి మీద ఆధిపత్య ధోరణి చూపిస్తుందామె. కోడలి పరిస్థితి కూడా అంతే. భర్తను తన నుంచి అత్త దూరం చేస్తుందేమోనని ఆమె పట్ల వ్యతిరేక భావాన్ని కోడలు పెంచుకుంటుంది.

పరస్పర అవగాహన అవసరం

ఇలాంటి సమస్యల మధ్య అత్తాకోడళ్ల బంధం సవ్యంగా సాగాలంటే వారి మధ్య పరస్పర అవగాహన ఎంతో అవసరం. అత్తాకోడళ్లు ఇద్దరూ ఒకరినొకరు అర్థం



చేసుకోవడంలో ఆచితూచి వ్యవహరించాలి. ఇద్దరూ వాళ్ల మనసులోని మాటల్ని ఒకరితో ఒకరు స్వేచ్ఛగా పంచుకోవాలి. కుటుంబం మొత్తం కలిసి గడిపేటప్పుడు అత్తను కూడా కోడలు ప్రేమపూర్వకంగా ఆహ్వానించాలి. ఒకరి ఇష్టాలను ఒకరు తెలుసు కోవాలి. ఒకరి కోసం ఒకరు ప్రత్యేకంగా ఏమైనా చేయాలి. అప్పుడే ఆ ఇద్దరి మధ్య పటిష్టమైన స్నేహబంధం పెంపొందుతుంది. అప్పుడు అత్తకు కోడలంటే కోపం ఉండదు. కోడలూ అభద్రతా భావానికి లోనుకాదు.

పోటీతత్వం వద్దు

కోడలిపట్ల కోపాన్ని, అసూయను పెంచుకోవడం వల్ల అత్తకు ఒరిగేదేమీ లేదు. అలాగే తన అతిప్రేమతో కొడుకును, కోడలిని కూడా తల్లి ఇబ్బంది పెట్టకూడదు. చాలా సందర్భాలలో అత్తాకోడళ్ల మధ్య ఉన్న పోటీతత్వం వల్ల కాపురాలు ఛిన్నాభిన్నమౌతున్నాయి. కొడుకు విషయంలో తల్లి ఓవర్ ప్రొటెక్టివ్‌గా వ్యవహరిస్తుంటుంది. తను లేకపోతే తన కొడుకు ఏమీ చేసుకోలేడు, తినలేడు, ఉండలేడు అనుకుంటుంది. పెండ్లయిన తర్వాత కొడుకు మనసులో తన స్థానం ఎక్కడ పోతుందోననే భయం కూడా తల్లిని చుట్టుముడుతుంది. కానీ ఇలాంటి సందర్భాల్లోనే తల్లులు విజ్ఞతతో, వివేకంతో మసలుకోవాలి. కొడుకును పెంచి పెద్ద చేయడం, విద్యాబుద్ధులు చెప్పించడం, మంచి, చెడుల విచక్షణ నేర్పించడం, కుటుంబాన్ని నడిపించేలా తీర్చిదిద్దడం వరకే తన బాధ్యతని గ్రహించాలి. అంతే కాదు ఏదో ఒకరోజు వేరే స్త్రీని పెండ్లి చేసుకుని తనదైన కుటుంబ జీవితాన్ని కొడకు ఏర్పరచుకుంటాడని, అతడి కుటుంబ వ్యవహారాల్లో తను తలదూర్చకూడదని ఆమె గ్రహించాలి. అలాగే కోడలు కూడా తన భర్తను పెంచి పెద్దచేసిన తల్లికి ఇచ్చే ప్రాధాన్యతలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలి. అత్తకు తగిన గౌరవం కచ్చితంగా ఇచ్చి తీరాలి. ఆ గౌరవాన్ని అత్త తన పెద్దరికంతో, అనుభవంతో నిలబెట్టుకోవాలి. అప్పుడు ఎలాంటి సమస్యలూ వుండదు.

ప్రతి పనినీ విమర్శించకూడదు

కొడుకు, కోడలు జీవితాల్లో అత్త కలగజేసుకోకూడదు. ఇలా చేసుకోవడం వల్ల చాలా సందర్భాలలో భార్యాభర్తల మధ్య కీచులాటలు మొదలవుతాయి. అలాగే కోడలు చేసే ప్రతి పనిని అత్త విమర్శించడం వల్ల కూడా అత్తాకోడళ్ల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరతాయి. అయినదానికి కానిదానికీ విమర్శించే గుణం వల్ల అత్తంటే కోడలికి పడని పరిస్థితి తలెత్తుతుంది. అందుకే అత్త, కోడలు, కొడుకు ఈ ముగ్గురూ తమ తప్పొప్పులను ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగితేనే వారి మధ్య బంధం బలపడుతుంది. ఆదిపత్యం చూపించాలనుకుంటే మాత్రం శత్రువులుగా మిగిలిపోతారు.

అధిగమించడమెలా?



మోనోపాజ్... జీవితంలో ప్రతి మహిళా ఎదుర్కొనే ఓ దశ. సహజంగా 50 నుంచి 55 యేండ్లలోపు ఈ దశ ప్రారంభమవుతుంది. అప్పటి నుంచి ప్రతినెలా క్రమం తప్పకుండా వచ్చే రుతుక్రమం నుంచి తప్పించుకునే అవకాశం లభిస్తుంది. అయితే ఈ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు నియమాల గురించి చాలామందికి అవగాహన ఉండదు. అలాంటి వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలంటే..

మోనోపాజ్ దశ రావడానికి ప్రధాన కారణం హార్మోన్లే. రుతుక్రమం ప్రారంభం అయినప్పటి నుంచి విడుదలయ్యే అండాలు హార్మోన్లు విడుదల క్రమంగా తగ్గిపోవడం ఈ దశ లక్షణం. ఈ దశకు ముందు రుతుక్రమం అస్తవ్యస్తమవుతుంది. కొందరికి నాలుగైదు నెలల వరకు రుతుక్రమం రాకపోవచ్చు. మరికొందరికి యేడాది వరకు రాకపోవచ్చు. అది వారి వారి శరీరతత్వం మీద ఆధారపడి ఉంటుంది.

ఈ దశ ప్రారంభం కావడానికి యేడాది రెండేండ్ల ముందు నుంచే లక్షణాలు ఒక్కొక్కటిగా బయట పడుతుంటాయి. అవన్నీ తాత్కాలిక సమస్యలుగానే గుర్తించాలి. వాటిని అధిగమిం చడానికి మందుల కన్నా ఆహారంలోనూ, జీవన విధానంలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లకు పీరియడ్స్‌ను నియంత్రించే శక్తి ఉంటుందట. అందుకే అవి ఎక్కువగా ఉండే ఆహారం మోనోపాజ్‌పై ప్రభావం చూపుతుందట. అందుకే టమాటా, నల్లద్రాక్ష, గ్రీన్‌టీ, నిమ్మ, ఆపిల్, ఉల్లిగడ్డ, క్యారెట్ లాంటివి కచ్చితంగా ఆహారంలో వుండేలా చూసుకోవాలి.

ఆస్తుల్లో బీజేపీ...అప్పుల్లో కాంగ్రెస్

(మొదటిపేజి తరువాయి)

21.17% పెరిగింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఆస్తుల విలువ 2020-21లో రూ.691.11 కోట్లు కాగా గత ఏడాది 16.58% పెరిగింది. ఇక పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆస్తుల విలువ భారీగా పెరిగింది. ఆ పార్టీకి 2020-21లో రూ.182 కోట్ల విలువైన ఆస్తులు ఉండగా 2021-22లో ఒకేసారి 151.70% పెరిగి రూ.458.10 కోట్లకు చేరింది.

ఇతర జాతీయ పార్టీల ఆస్తుల విలువ పెరుగుతుంటే బీఎస్పీ ఆస్తుల విలువ మాత్రం తగ్గుతోంది. 2020-21లో ఆ పార్టీ ఆస్తుల విలువ రూ.732.79 కోట్లు కాగా గత ఏడాది రూ.690.71 కోట్లకు తగ్గిపోయింది. ఎనిమిది జాతీయ పార్టీల ఆస్తుల విలువ కలిపి 2020-21లో రూ.7,297.618 కోట్లు ఉండగా గత సంవత్సరం రూ.8,829.158 కోట్లకు పెరిగింది.

అప్పుల విషయానికి వస్తే కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉంది. 2021-22లో ఆ పార్టీ తన అప్పులను రూ.41.95 కోట్లుగా చూపింది. అదే కాలంలో బీజేపీ అప్పులు కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే. ఎనిమిది జాతీయ పార్టీలకూ కలిపి గత సంవత్సరంలో రూ.62.67 కోట్ల అప్పులు ఉన్నాయి.

సంస్కరణల సంఘం సూచనలు

ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీల నుండి తీసుకున్న రుణాల వివరాలను ప్రకటించాలంటూ భారత చార్టర్డ్ అకౌంటెంట్ల సంస్థ జాతీయ పార్టీలకు మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ అవి పట్టించుకోలేదని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం తెలిపింది. 1951వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ 78-ఏను ప్రవేశపెట్టాలని, ఖాతాలు సరిగా నిర్వహించని రాజకీయ పార్టీలకు జరిమానాలు విధించాలని 170వ లా కమిషన్ నివేదిక సిఫారసు చేసిందని గుర్తు చేసింది. ఈ సిఫారసులను అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని సూచించింది. కాగ్ ప్యానల్‌లోని అర్హత కలిగిన, ప్రాక్టీస్ చేస్తున్న ఛార్టర్డ్ అకౌంటెంట్లతో రాజకీయ పార్టీల ఖాతాలను ఆడిట్ చేయించాలని సిఫార్సు చేసింది. ప్రస్తుతం రాజకీయ పార్టీలు తమంత తామే ఛార్టర్డ్ అకౌంటెంట్లను నియమించుకుంటూ ఖాతాలు ఆడిట్ చేయించుకుంటున్నాయని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం తెలిపింది.

కనీస వేతనాల సవరణ ఎప్పుడు?

(మొదటిపేజి తరువాయి)

అభిరుచులు కూడా మారుతుంటాయి. వాటికి తగినట్లుగానే ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల కనీస వేతనాన్ని నిర్ణయించేటప్పుడు ఈ విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది. 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం మన దేశంలో కార్మికులు పొందుతున్న వేతనంలో (అసలైన వేతనం) కొనుగోలు శక్తి ప్రతికూల వృద్ధి నమోదు చేసింది. కనీస వేతనాలు పెరుగుతున్నప్పటికీ ఇలా జరగడం గమనార్హం. 2022 ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో వ్యవసాయ రంగంలో పురుషుల కనీస వేతన రేటు 5.1%, మహిళల కనీస వేతన రేటు 7.5% పెరిగింది. వ్యవసాయేతర కార్యకలాపాలలో ఈ రేటు 4.7%, 3.7% చొప్పున పెరిగింది. అయితే ద్రవ్యోల్బణం పెరగడంతో వాస్తవంగా గ్రామీణ వేతనాలు తగ్గాయని ఆర్థిక సర్వే తెలిపింది.

జమిలిపై ఏం చేద్దాం..!

(మొదటిపేజి తరువాయి)

అర్జున్ రామ్ మేఘ్వాల్ కలిశారు. బుధవారం రామ్‌నాథ్ కోవింద్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ప్రభుత్వం ప్యానెల్‌ను నోటిఫై చేసిన కొద్ది రోజుల ఈ భేటీ జరిగింది. దాదాపు గంటపాటు జరిగిన ఈ సమావేశాన్ని నేతలు మర్యాదపూర్వక భేటీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉన్నతస్థాయి కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసి వేదికను ఖరారుపై చర్చించారు. భవిష్యత్తులో సమావేశాలు కూడా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించవచ్చని తెలిపారు. ప్యానెల్‌కు సహాయం చేసే, సెక్రెటేరియల్ సహాయం అందించే అధికారులను నామినేట్ చేసే ప్రక్రియలో న్యాయమంత్రిత్వ శాఖ ఉన్నట్టు తెలిసింది.లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే అంశంపై పరిశీలించి సిఫారసులు చేయడానికి ప్రభుత్వం రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీకి నోటిఫై చేసిన విషయం విదితమే.

తెలంగాణ ఎన్నారైలకు క్షమాభిక్ష ..!

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

దుబాయ్‌లోని అవీర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఎన్నారైల విడుదల కోసం మంత్రి కేటీఆర్ మరోసారి ప్రయత్నిస్తున్నారు. దుబాయ్ పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లాకు చెందిన ఐదుగురు ఖైదీల విడుదల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పెట్టుబడుల కోసం దుబాయ్‌లో పర్యటిస్తున్న కేటీఆర్ ఖైదీల విడుదల అంశాన్ని అక్కడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల కుటుంబ సభ్యులు, బంధువులు, ఈ కేసును వాదిస్తున్న అరబ్ లాయర్, దుబాయ్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయ అధికారులు, దుబాయ్ ప్రభుత్వ అధికారులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరాత్రి రవి, శివరాత్రి మల్లేష్, గొల్లెం నాంపల్లి, దుండగుల లక్ష్మణ్, శివరాత్రి హనుమంతులు ఒక కేసులో భాగంగా దుబాయ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు 15ఏండ్లకు పైగా శిక్ష పూర్తి చేసుకున్నారు. ఇప్పటికే ఈ నేరంలో ప్రాణం కోల్పోయిన నేపాల్‌కు చెందిన బాధిత కుటుంబం దగ్గరికి గతంలో వెళ్లిన మంత్రి కేటీఆర్.. దియ్య సొమ్ము(బ్లడ్ మనీ) అందించారు. ఆ తర్వాత ఆ కుటుంబం క్షమాభిక్ష పత్రాన్ని దుబాయ్ ప్రభుత్వానికి సమర్పించారు. అయితే ఇతర కారణాలు, నేరం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్షమాభిక్షను ఇప్పటిదాకా ఇవ్వలేదు. ఆరు నెలల కింద మరోసారి మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా దుబాయ్ లాయర్‌కు అవసరమైన ఫీజులు చెల్లించి, తన కార్యాలయ అధికారులను దుబాయ్ పంపించి మరీ ఈ వ్యవహారం తాలూకు పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే బాధిత కుటుంబానికి రూ.15లక్షల నష్టపరిహాన్ని షరియా చట్టం ప్రకారం దియ్య(బ్లడ్ మనీ) రూపంలో అందించినట్టు తెలిపారు. 2013లో నేపాల్ విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకొని క్షమాభిక్షకు అవసరమైన అన్ని రకాల పత్రాలను దుబాయ్ ప్రభుత్వానికి భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం ద్వారా అందించామని తెలిపారు. అయినా, నిందితులకు ఉపశమనం లభించలేదని మంత్రి కేటీఆర్ బుధవారం భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయ అధికారులకు, దుబాయ్ ప్రభుత్వాధికారులకు తెలియజేశారు. సుదీర్ఘ కాలం శిక్ష అనుభవించి మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలుగా నివేదిక కూడా కలిగి ఉన్న తెలంగాణ ఎన్నారైలకు వెంటనే క్షమాభిక్ష ప్రసాదించాలని కోరారు.

అంతకుముందు జరిగిన బిజినెస్ సమావేశాల సందర్భంగా రాజ కుటుంబానికి అత్యంత దగ్గర ఉన్న పలువురు వ్యాపారవేత్తలతో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి, మానవతా దృక్పథంతో తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం సహకరించాలని కోరారు. మంత్రి కేటీఆర్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, దుబాయ్ ప్రభుత్వంతో ఈ విషయాన్ని స్థానిక చట్టాల మేర చర్చించేందుకు పనిచేస్తామని మంత్రికి వారు హామీ ఇచ్చారు.

ఆచితూచి మాట్లాడండి

(మొదటిపేజి తరువాయి)

ప్రధాని మోడీ మాట్లాడుతూ "భారత్" అంశాన్ని ప్రస్తావించారు. భారత్ అంశంపై అతిగా స్పందించొద్దని కేంద్ర మంత్రులకు సూచించారు. ఇండియా వర్సెస్ భారత్ వివాదంపై వ్యాఖ్యలు చేయవద్దని చెప్పారు. కేవలం సంబంధిత వ్యక్తులు మాత్రమే దీనిపై మాట్లాడాలని స్పష్టం చేశారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలకు దీటుగా సమాధానం చెప్పాలని మంత్రులను ఆదేశించారు. చరిత్ర లోతుల్లోకి వెళ్లవద్దని,ఈ అంశంలో ప్రస్తుత, సమకాలిక పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు.

జీ20 సదస్సుకు వచ్చే విదేశీ అతిథులకు రెండు రోజుల పాటు ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలని సహచర కేంద్రమంత్రులకు సూచించారు. మంత్రులంతా తమ అధికారిక వాహనాలను పక్కన పెట్టాలని తెలిపారు. ఎక్కువ మంది వీఐపీ వాహనాల్లో తిరిగితే ప్రోటోకాల్ సమస్యలు రావొచ్చని ఆయన అన్నారు.

అందుకే కేంద్రమంత్రులు భారత్ మండపం, ఇతర వేదికల వద్దకు చేరుకోవడానికి షటిల్ సర్వీసులను వినియోగించాలని కోరారు. జీ20 ఇండియా మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విదేశీ ప్రముఖులతో సంభాషించే సమయంలో అందులోని అనువాదం ఉపయోగపడుతుందని అన్నారు.

16న పాలమూరు-రంగారెడ్డి వెట్ రన్

(మొదటిపేజి తరువాయి)

కృష్ణా జలాలను ఎత్తిపోయనున్నారు. ప్రపంచంలోనే మరెక్కడా లేని అత్యంత భారీ పంపులతో నిర్మితమైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి దక్షిణ తెలంగాణ ప్రజల తాగునీరు, సాగునీరు అవసరాలను తీర్చనున్నామని సీఎం తెలిపారు. ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ దార్శనికతతో అనేక అడ్డంకుల నుంచి మోక్షం లభించడం చారిత్రక సందర్భమని స్పష్టం చేశారు. దశాబ్దాల కల సాకారమవుతున్న నేపథ్యంలో దక్షిణ తెలంగాణ ప్రజలకు ఇది గొప్ప పండుగ రోజని సీఎం వ్యాఖ్యానించారు. అందుకోసం ప్రారంభమైన తెల్లారి ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లోని పల్లెల్లో ఊరేగింపులతో ఈ విజయాన్ని పెద్ద ఎత్తున సంబురాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రారంబానికి గ్రామాల నుంచి సర్పంచులు సహా తరలివచ్చే ప్రజలు కలషాలు తెచ్చుకుని వాటితో తీసుకెళ్లిన కృష్ణా జలాలతో ఆయా గ్రామాల్లో దైవాల పాదాలను



అభిషేకించి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బుధవారం డా బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టుల పనులను సమీక్షించారు. ప్రాజెక్టు పరిధిలో కాల్వల తవ్వకంతోపాటు దానికి సంబంధించి భూ సేకరణ సహా అనుబంధ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రైరన్ ట్రయల్స్‌ను పూర్తి చేసుకుని వెట్‌రన్‌ను సిద్ధంగా ఉన్నట్టు సమావేశంలో పాల్గొన్న ఇంజినీరింగ్ అధికారులు సీఎంకు వివరించారు. ఇంజినీర్ల సూచనల మేరకు ఈ నెల 16న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల వెట్‌రన్ ప్రారంభం కానున్నది. కృష్ణా నదికి అనుసంధానించి, (శ్రీశైలం ఫోర్ ఫ్లో వద్ద) నార్లాపూర్ వద్ద నిర్మించిన ఇన్‌టేక్ వద్దకు చేరుకుని అక్కడ స్విచ్ ఆన్ చేసి పంపులను ప్రారంభిస్తారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తెలంగాణను సస్యశ్యామలం చేసే పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి పల్లెనుంచీ సర్పంచులు గ్రామస్థులు ఈ బహిరంగ సభకు హాజరుకావాలని చెప్పారు.

మీ అజెండా ఏంటి..?

(మొదటిపేజి తరువాయి)

ఎస్పీ, జేఎంఎం వంటి పార్టీలు పాల్గొన్నాయి. ఎలాంటి అజెండానూ ప్రకటించకుండానే మోడీ ప్రభుత్వం సమావేశాలను నిర్వహిస్తున్నదని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని భేటీ అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఈనెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి.ఈ ప్రత్యేక సమావేశాల్లో మోడీ సర్కారు కొన్ని వివాదాస్పద బిల్లులను తీసుకొచ్చే అవకాశమున్నదని రాజకీయ వర్గాల్లో ఇప్పటికే చర్చ నడుస్తున్నది. ఇందులో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్', ఉమ్మడి పౌర స్మృతి(యూసీసీ) అమలు వంటివి ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. అయితే, ఇంత జరుగుతున్నా.. మోడీ ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలో అజెండా ఏంటో చెప్పకపోవటం గమనార్హం.

కొత్త భవనంలో పార్లమెంట్ సమావేశాలు..!

(మొదటిపేజి తరువాయి)

ఈ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అవుతాయని, వినాయక చవితిని పురస్కరించుకొని సెప్టెంబర్ 19 నుంచి ఈ సమావేశాలు కొత్త భవనంలోకి మార్చనున్నారని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. అయితే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు కూడా కొత్త భవనంలోనే జరుగుతాయని తొలిత చెప్పినప్పటికీ, ఆ తరువాత పాత భవనంలోనే జరిపారు.

బీజేపీది అపరిపక్వత

(మొదటిపేజి తరువాయి)

లౌకిక శక్తులు ఇండియా పేరుతో ఏకమయ్యాయి. అది వారికి ఇబ్బందిగా ఉంది. అందుకే వాళ్లు భారత్ అంటున్నారు. ప్రతిపక్షాలు ఇండియా అని అంటుంటే బీజేపీ వణికిపోతోంది" అని సీతారాం ఏచూరి అన్నారు. ఇండియా పేరును మార్చడం రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

మూడోవారంలో మొదటి జాబితా

అందించనుంది. సెప్టెంబర్ మూడోవారంలో కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల చేయనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ రెండోవారంలో రెండో జాబితా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది.

అసైన్డ్ ల్యాండ్ చట్ట సవరణపై హైకోర్టులో పిల్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టంలో సవరణలు తీసుకొచ్చి వాటిని కొన్న వారికి యాజమాన్య హక్కు కల్పించే ప్రయత్నం చేస్తోందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిని ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ ఆరాదే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. అసైన్డ్ భూములు కొన్న వారికి మేలు జరిగేలా చట్ట సవరణ చేయడాన్ని అడ్డుకోవాలనీ, ప్రభుత్వ చర్య అమలును నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నేత ఆనంద్ వేసిన పిల్‌లో ప్రతివాదులకు నోటీసులిచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి ఇతరులను ఆదేశించింది. విచారణను ఈ నెల చివరి వారానికి వాయిదా వేసింది. ప్రతివాదుల జాబితా నుంచి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌లను చేర్చడానికి హైకోర్టు నిరాకరించింది.

మెడికల్ లోకల్ సీట్లపై ముగిసిన వాదన

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పెట్టిన మెడికల్ కాలేజీలో స్థానిక కోటా సీట్లు తెలంగాణ వారికే చెందేలా ప్రభుత్వం ఇచ్చిన జీవో 72ను సవాలు చేస్తూ దాఖలైన రిట్లపై బుధవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ వెల్లడించింది. ఏపీ విద్యార్థులు వేసిన రిట్‌ను కొట్టేయాలని ప్రభుత్వం, కాళోజీ యూనివర్సిటీలు వాదించాయి. తెలంగాణ ఏర్పాటయ్యేనాటికి ఉన్న కాలేజీ సీట్లల్లో 85 శాతం ఏపీ, తెలంగాణ విద్యార్థులు స్థానికులుగా పరిగణిస్తున్నట్లు చెప్పాయి.

నవచిత్రం


నేహా శెట్టి, కిరణ్ అబ్బవరం

విందు భోజనం లాంటి సినిమా

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రూల్స్ రంజన్'. నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన 'నాలో నేనే లేను', 'సమ్మోహనుడా', 'ఎందుకురా బాబు' పాటలు ఒక దానికి మించి ఒకటి అన్నట్లుగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని, సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను ఈనెల 8న ఉదయం 11:22 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఒక కొత్త పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. హీరో కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు, ఇమేజ్‌కు భిన్నంగా ఈ చిత్రం సరికొత్తగా ఉండటంతో పాటు, పూర్తి స్థాయి వినోద భరితంగా ఉంటుందని నిర్మాతలు తెలిపారు.
భావోద్వేగాలు, ప్రేమ, హాస్యం, అద్భుతమైన సంగీతం కలగలిసిన ఈ విందుభోజనం లాంటి చిత్రం కుటుంబ ప్రేక్షకులను, యువతను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని చిత్రబృందం నమ్మకం వ్యక్తం చేసింది. ఈనెల 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వైట్ మనీని బ్లాక్ మనీగా మారిస్తే..?



నివేదా పేతురాజ్, రిత్విక్ ముఖర్జీ, అవినాష్ తివారీ తదితరులు నటించిన క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'కాలా'. హాట్‌స్టార్ స్పెషల్స్ లాంగ్ ఫారమ్ స్టోరీ టెల్లింగ్‌లోకి టి-సిరీస్ తమ మొదటి వెంచర్ 'కాలా'తో ఎంట్రీ ఇచ్చింది. బిజోయ్ నంబియార్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఈనెల15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం కానుంది.
ఇప్పటికే విడుదలైన ట్రైలర్ అందర్నీ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు బిజోయ్ నంబియార్ మాట్లాడుతూ, 'నల్లధనాన్ని తెల్లగా మార్చుకునే వ్యక్తుల గురించి మనమందరం విన్నాము - కానీ ఎవరైనా తెల్లధనాన్ని నల్లగా మార్చే పరిస్థితిని మీరు ఎప్పుడైనా ఊహించారా? ప్రతీకారం, అధికారం డబ్బును జయించే ప్రపంచంలో అబద్ధాలు, మోసాల వల ద్వారా జీవితం అనే ఆటలో గెలవడానికి ఏకైక మార్గం. డిస్నీం హాట్‌స్టార్‌లో రాబోయే ఈ ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ ది వరల్డ్ ఆఫ్ కాలాలో 'కాలా'తో మీరు ఇంతకు ముందెన్నడూ చూడని నేరాలను చూడబోతున్నారు' అని తెలిపారు.
భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్‌తో కలిసి బిజోయ్ నంబియార్ దీన్ని నిర్మించిన దీనికి బిజోయ్ నంబియార్, ఫ్రాన్సిస్ థామస్, ప్రియస్ గుప్తా, మిథిలా హెగ్డే, శుభ్ర స్వరూప్ రచయితలు.

మెగాస్టార్ ప్రశంసించారు


మహేష్ బాబు

'రారా కృష్ణయ్య' తర్వాత దర్శకుడు పి.మహేష్ బాబు తెరకెక్కించిన సినిమా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. నవీన్ పోలిశెట్టి, అనుష్క జంటగా నటించిన ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మించింది. నేడు (గురువారం) ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు పి.మహేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ, 'జీవితంలో పెళ్లి చేసుకోకూడదు అనే ఆలోచన ఉన్న ఒక అమ్మాయి పెళ్లి కాకుండా తల్లి అవడంలో సంతోషాన్ని కోరుకుంటుంది. అందుకోసం ఒక అబ్బాయి హెల్ప్ తీసుకుంటుంది. ఇలా మొదలైన ప్రయాణం ఎక్కడ ముగిసింది?, అనేది ఈ సినిమా. ట్రైలర్‌లోనే మేము ఈ పాయింట్ చెప్పి ఆడియెన్స్‌ను ప్రిపేర్ చేశాం. ట్రైలర్‌ను ఎలా ఎంజాయ్ చేశారో రేపు మూవీని కూడా అలాగే ఎంజాయ్ చేస్తారనే నమ్మకం నాకు ఉంది. నవీన్ పోలిశెట్టి, అనుష్క సిద్ధు, అన్విత క్యారెక్టర్స్‌లో నేచురల్‌గా నటించారు. చిరంజీవి మా సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో టెన్షన్‌గా ఉన్న మాకు ఆయన ప్రశంస పెద్ద సక్సెస్ కొట్టిన ఫీలింగ్ ఇచ్చింది' అని తెలిపారు.

క్రిమినల్‌గా తనీష్


తనీష్

చైల్డ్ ఆర్టిస్ట్‌గా, తర్వాత హీరోగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు తనీష్. 'నచ్చావులే' సినిమాతో హీరోగా అందర్నీ ఆకట్టుకున్న ఆయన పలు చిత్రాల్లోని భిన్న పాత్రలతో మెప్పించారు. ఆ తర్వాత ప్రతినాయకుడిగానూ నటించించారు.
అయితే కొద్దిరోజులుగా నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ మధ్యలో బిగ్ బాస్ సీజన్2లో టాప్ 5 కంటెస్టెంట్‌గా మెరిసిన తనీష్ ఇప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. నేడు(గురువారం) తనీష్ బర్త్‌డే. ఈ సందర్భంగా ఆయన కిశోర్‌వర్మ దర్శకత్వంలో నటిస్తున్న 'క్రిమినల్' మూవీ ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో తనీష్ కొత్తగా కనిపించడంతోపాటు ఒక్క పోస్టర్‌లోనే రెండు వేరియేషన్స్‌తో డిఫరెంట్‌గానూ ఉన్నారు. క్రియేటివ్ ఫ్రెండ్స్ ప్రొడక్షన్ బ్యానర్ పై రూపొందుతున్న ఈ చిత్ర విశేషాలను త్వరలోనే తెలియచేస్తామని చిత్ర బృందం పేర్కొంది.

నయా స్పై థ్రిల్లర్



99 సినిమాస్ బ్యానర్‌పై బిష్ణు అధికారి, అదితి శర్మ, ఆంచల్ శర్మ హీరో, హీరోయిన్లుగా బిష్ణు దర్శకత్వంలో దీపక్ అధికారి నిర్మిస్తున్న స్పై థ్రిల్లర్ 'హిట్ మ్యాన్'. ఈ సినిమా నవంబర్‌లో రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను నిర్మాత ఎ.ఎం.రత్నం విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు తెలియ జేశారు.
ఈ సందర్భంగా హీరో, డైరెక్టర్ బిష్ణు అధికారి మాట్లాడుతూ, ' ఇదొక స్పై థ్రిల్లర్. దీనికి స్క్రిప్ట్ నేనే రాసి, డైరెక్ట్ చేయటంతో పాటు హీరోగానూ నటించాను. మన దేశంతోపాటు పారిస్, దుబాయ్, ఆమ్స్టర్డ్యామ్, నేపాల్, శ్రీలంక.. ఇలా 6 వేర్వేరు దేశాల్లో చిత్రీకరించాం. ఈ సినిమాను మూడు భాగాలుగా చిత్రీకరిస్తున్నాం. చాప్టర్ 1 నవంబర్‌లో రిలీజ్ కానుంది. 'రాంబో' సినిమా తర్వాత విల్లు, బాణాలతో కూడిన యాక్షన్ మూవీ మరోటి రాలేదు. ఈ సినిమాలో అలాంటి యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాం. చాప్టర్1కి సంబంధించిన షూటింగ్ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. 'ఐరన్ మ్యాన్' సినిమాలో జార్విస్ టెక్నాలజీ ఉన్నట్లు ఈ సినిమాలో ఓ కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నాం. హిందీలోనూ రిలీజ్ చేయటానికి చర్చలు జరుపుతున్నాం. త్వరలోనే ట్రైలర్ విడుదల చేసి, రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం' అని అన్నారు.
'బిష్ణు మాకు మంచి స్నేహితుడు. రెండేళ్ల ముందు మా ప్రయాణం మొదలైంది. ఇప్పుడు అవుట్ పుట్ చూశాక చాలా హ్యాపీగా ఉంది' అని కో ప్రొడ్యూసర్ సిప్రా మిశ్రా చెప్పారు.

ఆటలు స్పోర్ట్స్


ఫ్.. నిరాశే : సాత్విక్, చిరాగ్ జోడీ

పోరాటం ముగిసింది

- సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి
- చైనా ఓపెన్ సూపర్ సిరీస్

చాంగ్జౌ (చైనా) : చైనా ఓపెన్ సూపర్ సిరీస్‌లో టీమ్ ఇండియా పోరాటం ముగిసింది. ప్రపంచ నం.2 జోడీ, మెన్స్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు నిరాశపరిచారు. బిడబ్ల్యూఎఫ్ 1000 టోర్నీలో టైటిల్ ఫేవరేట్స్‌గా బరిలో నిలిచిన సాత్విక్, చిరాగ్.. మెన్స్ డబుల్స్ తొలి రౌండ్లోనే చతికిల పడ్డారు. వరల్డ్ నం.13 ఇండోనేషియా జోడీ చేతిలో మూడు గేముల మ్యాచ్‌లో అనూహ్య పరాజయం చవిచూశారు. 68 నిమిషాల మ్యాచ్‌లో 17-21, 21-11, 17-21తో భారత స్టార్స్ వెనుకంజ వేశారు. తొలి గేమ్‌లో విరామ సమయానికి 9-11తో వెనకబడిన సాత్విక్, చిరాగ్‌లు.. 12-12తో స్కోరు సమం చేశారు. కానీ ఆ తర్వాత ఇండోనేషియా జోడీ వరుస పాయింట్లు సాధించింది. అదే జోరులో 21-17తో తొలి గేమ్ ప్రత్యర్థి సొంతమైంది. కీలక రెండో గేమ్‌లో భారత స్టార్స్ పంజా విసిరారు. ఇండోనేషియా షట్లర్లను చిత్తు చేశారు. 11-2తో విరామ సమయానికి భారీ ఆధిక్యం సాధించిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ దుమ్మురేపారు. 21-11తో రెండో గేమ్‌ను అలవోకగా నెగ్గారు. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మనోళ్లకు మళ్లీ నిరాశే ఎదురైంది. ఆరంభం నుంచీ ఆధిక్యం నిలుపుకున్న ఇండోనేషియా షట్లర్లు మహ్మద్ ఫిక్రి, మౌలానా బగాస్‌లు ఒత్తిడిలో మెరుగైన ప్రదర్శన చేశారు. వరల్డ్ నం.2 జోడీపై విజయంతో ప్రీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలుగు తేజం సిక్కి రెడ్డి, రోహన్ కపూర్‌లు పరాజయం పాలయ్యారు. తొలి రౌండ్లో 15-21, 16-21తో మలేషియా జోడీ చెన్, వీల చేతిలో ఓడారు. దీంతో ఈ ఏడాది చైనా ఓపెన్‌లో టీమ్ ఇండియా టైటిల్ వేటకు తొలి రౌండ్లోనే తెరపడింది. హెచ్.ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్‌లు సైతం మెన్స్ సింగిల్స్‌లో తొలి రౌండ్లోనే ఓటమి చవిచూడగా.. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు ఆఖరు నిమిషంలో పోటీ నుంచి తప్పుకుంది.



సెమీస్‌లో జకోవిచ్

- క్వార్టర్స్‌లో టేలర్‌పై గెలుపు
- యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

న్యూయార్క్ : సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ఓపెన్ శకంలో గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అత్యధిక సార్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్న ఆటగాడిగా స్విస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ రికార్డును బద్దలు కొట్టాడు. 16 ఏండ్ల క్రితం 2007లో యు.ఎస్ ఓపెన్ వేదికగా కెరీర్ తొలి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న జకోవిచ్.. తాజాగా మెన్స్ సింగిల్స్‌లో టేలర్‌పై విజయంతో ఏకంగా 47వ సారి గ్రాండ్‌స్లామ్ టోర్నీ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. రోజర్ ఫెదరర్ (46) రికార్డును బద్దలు కొట్టాడు. లోకల్ స్టార్ టేలర్ ఫ్రిట్జ్‌పై 6-1, 6-4, 6-4తో వరుస సెట్లలో విజయం సాధించిన నొవాక్ జకోవిచ్.. న్యూయార్క్‌లో మరో గ్రాండ్ విక్టరీ దిశగా దూసుకెళ్తున్నాడు.

ఎదురులేని జకోవిచ్

మూడు సెట్లలోనే ముగిసిన మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జకోవిచ్ ఏకపక్ష విజయం నమోదు చేశాడు. ఏడు ఏస్‌లు సంధించిన జకోవిచ్.. ఐదు డబుల్ ఫాల్ట్స్ చేసినా అద్భుత విజయం అందుకున్నాడు. టేలర్ సర్వ్‌ను ఆరు సార్లు బ్రేక్ చేసిన జకోవిచ్.. ప్రత్యర్థిని చిత్తు చేశాడు. జకోవిచ్ సర్వ్‌ను టేలర్ రెండు సార్లు బ్రేక్ చేసినా.. సెర్బియా స్టార్‌కు పెద్దగా పోటీ ఇవ్వలేకపోయాడు. పాయింట్ల పరంగా 102-81తో జకోవిచ్ పైచేయి సాధించాడు. టేలర్ 9 గేములు గెలుపొందగా.. జకోవిచ్ 18 గేములు గెల్చుకున్నాడు. స్వీయ సర్వ్‌లో టేలర్ 7 గేములు నెగ్గగా.. జకోవిచ్ ఏకంగా 12 గేములు సాధించాడు. పురుషుల సింగిల్స్ మరో క్వార్టర్‌ఫైనల్లో బెన్ షెల్టన్ విజయం సాధించాడు. ఆల్ అమెరికన్ల పోరులో బెన్ షెల్టన్ 6-2, 3-6, 7-6(9-7), 6-2తో నాలుగు సెట్ల మ్యాచ్‌లో సహచర ఆటగాడు ఫ్రాన్సెస్ టియాఫోపై విజయం సాధించాడు.
మహిళల సింగిల్స్‌లో పదో సీడ్ కరోలినా ముచోవా వరుస సెట్లలో గెలుపొంది సెమీఫైనల్లోకి చేరుకుంది. చెక్ రిపబ్లిక్ స్టార్ ముచోవా 6-0, 6-3తో సోరాన సిరస్టీయ (రోమానియా)ను చిత్తు చేసింది. ఆరు ఏస్‌లు కొట్టిన ముచోవా.. ఆరు బ్రేక్ పాయింట్లతో తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. పాయింట్ల పరంగా ముచోవ 73 సాధించగా.. సోరాన 49 పాయింట్లతో సరిపెట్టుకుంది.


టైటిల్ దిశగా.. రోహన్ బోపన్న జోడీ

మెరిసిన బోపన్న జోడీ

భారత వెటరన్ ఆటగాడు రోహన్ బోపన్న మెన్స్ డబుల్స్‌లో సత్తా చాటుతున్నాడు. ఆస్ట్రేలియా భాగస్వామి మాథ్యూ ఎడెన్‌తో కలిసి యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో పోటీపడుతున్న రోహన్ బోపన్న.. పురుషుల డబుల్స్‌లో సెమీఫైనల్లో ప్రవేశించాడు. క్వార్టర్‌ఫైనల్లో 7-6(12-10), 6-1తో 15వ సీడ్, అమెరికా జోడీ లామ్మోన్స్, జాక్సన్‌లపై మెరుపు విజయమ నమోదు చేశారు. నేడు సెమీఫైనల్లో ఫ్రాన్స్ జోడీ నికోలస్, హెర్బర్ట్‌లతో రోహన్ బోపన్న జోడీ తలపడనుంది.


సెమీస్ నం.47 : నొవాక్ జకోవిచ్

భలే మంచి ఆతిథ్యం!

పీసీబీపై బీసీసీఐ బాస్ ప్రశంసలు

న్యూఢిల్లీ : 'పాకిస్థాన్ మమ్మల్ని చాలా బాగా చూసుకుంది. మాకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రతలు తీసుకుంది. పంజాబ్ ప్రావిన్స్ గవర్నర్ హౌస్‌లో పీసీబీ గొప్ప ఆతిథ్యం ఇచ్చింది' అంటూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ), ఆ దేశ ఆతిథ్యంపై బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ప్రశంసలు కురిపించారు. ఆసియా కప్ ఆతిథ్య దేశంగా పీసీబీ ఆహ్వానం మేరకు రోజర్ బిన్నీ, రాజీవ్ శుక్లాలు రెండు రోజుల పర్యటన నిమిత్తం పాకిస్థాన్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. క్రికెట్ ప్రధాన అజెండా సాగిన పర్యటనలో పీసీబీ ప్రతినిధులతో బిన్నీ, శుక్లాలు విలువైన చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. 17 ఏండ్ల విరామం అనంతరం భారత క్రికెట్ ప్రతినిధులు పాక్ గడ్డపై అడుగు పెట్టగా.. పీసీబీ ఘనంగా ఆహ్వానించి, ఆతిథ్యం అందించి.. వీడ్కోలు పలికింది. అటారి-వాఘా సరిహద్దు నుంచి బుధవారం భారత్‌కు చేరు కున్న రోజర్ బిన్నీ, రాజీవ్ శుక్లాలు పాక్ పర్యటనపై సంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇరు దేశాల నడుమ క్రికెట్ సంబంధాలు ప్రభుత్వ పరిధిలోని అంశం. ప్రభుత్వమే ఓ నిర్ణయం తీసుకోవాలి. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌లో భారత్ అన్ని దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉంది. శ్రీలంక, పాక్‌లో పర్యటనలో అందులో భాగమే' అని రోజర్ బిన్నీ తెలిపారు. '2004లో పాక్‌లో పర్యటిం చిన ఫ్రెండ్ షిప్ సిరీస్‌లోనూ నేను ఉన్నాను. క్రికెట్ ఎప్పుడూ మైత్రి బంధా నికి వారధిగా నిలుస్తుంది. ఆ సమయంలో స్థానిక వ్యాపారులు భారత ప్రతినిధుల వద్ద డబ్బులు తీసుకునేందుకు నిరాకరించారు. అంత గొప్ప వాతావరణం కల్పించే శక్తి క్రికెట్‌కు ఉంది' అని రాజీవ్ శుక్లా అన్నారు. రెండు దేశాల నడుమ ఉద్రిక్తలు తగ్గించేందుకు ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు దౌత్య వారధిగా నిలుస్తాయనే అభిప్రాయం బిన్నీ, శుక్లా వ్యక్తం చేశారు.


లాహోర్‌లోని గవర్నర్ హౌస్ విందులో రోజర్ బిన్నీ, రాజీవ్ శుక్లా

భారత్‌కు కాంస్యం

- సెమీస్‌లో చైనీస్ తైపీ చేతిలో ఓటమి
- టేబుల్ టెన్నిస్ ఆసియా చాంపియన్‌షిప్స్

పియాంగ్‌చాంగ్ (దక్షిణ కొరియా) : ప్రతిష్టాత్మక టేబుల్ టెన్నిస్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్ కాంస్య పతకం సాధించింది. రెండేండ్ల క్రితం దోహాలో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మూడో స్థానంలో నిలిచి పతకం సాధించిన పురుషుల జట్టు.. తాజాగా పియాంగ్‌చాంగ్‌లో అదే ప్రదర్శన పునరావృతం చేసింది. బుధవారం జరిగిన సెమీఫైనల్లో చైనీస్ తైపీ చేతిలో 0-3తో పరాజయం పాలైన టీమ్ ఇండియా పురుషుల జట్టు.. కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మూడో సీడ్ భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో రెండో సీడ్ చైనీస్ తైపీకి తలొగ్గింది. వెటరన్ ప్యాడ్లర్ అచంట శరత్ కమల్ 6-11, 6-11, 9-11తో, జ్ఞానశేఖరన్ సతియన్ 5-11, 6-11, 10-12తో, హర్మీత్ దేశాయ్ 6-11, 7-11, 9-11తో వరుస మ్యాచుల్లో ఓటమి పాలయ్యారు. శరత్ కమల్, జి. సతియన్ చేతులెత్తేయగా.. యువ ఆటగాడు హర్మీత్ దేశాయ్ ప్రతిఘటించే ప్రయత్నం చేశాడు. మహిళల జట్టు విభాగంలో క్లాసిఫికేషన్ మ్యాచుల్లో మనిక బత్ర బృందం నిరాశపరిచింది. థాయ్‌లాండ్ చేతిలో 0-3తో పరాజయం పాలై ఆరో స్థానంతో సరిపెట్టుకుంది.


భారత మెన్స్ టేబుల్ టెన్నిస్ జట్టు (ఫైల్)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.